సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 4 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 342

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం ద్వాదశి మ.1.56 వరకు, ధనిష్ఠ ఉ.7.02 వరకు, వర్జ్యం మ.2.10 నుంచి 3.44 వరకు రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.54 నుంచి 7.28 వరకు

## యువత నైపుణ్యాభివృద్ధి
# చారిత్రాత్మకం

- పరిశ్రమ ఆధారిత కోర్సులు మరియు వృత్తి విద్యకు ప్రోత్సాహం
- దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐల అప్‌గ్రేడ్ కోసం పీఎం-సేతు
- బీహార్ వేదికగా జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయం
- నేడు రూ.62,000 కోట్ల కేంద్రీకృత కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని



బీహార్‌లో పునరుద్ధరించబడిన ముఖ్యమంత్రి నిశ్చయ స్వయం సహాయత భట్ట యోజనను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు, దీని ద్వారా నెలవారీ రూ. రెండేళ్లకు 1,000 నుంచి 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లు పరిశ్రమ ఆధారిత కోర్సులు మరియు వృత్తి విద్యను ప్రోత్సహించడానికి బీహార్‌లో జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు బీహార్‌లోని నాలుగు విశ్వవిద్యాలయాలలో కొత్త విద్యా మరియు పరిశోధన సౌకర్యాలకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు మరియు బిహ్తాలో నిట్ పాట్నా కొత్త క్యాంపస్‌ను అంకితం చేయనున్నారు

వివరాలు-6లో

## సీఎం రేవంత్ రెడ్డికి
# స్వాగతం పలికిన గ్రామస్థులు

- సాయంత్రం దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ
- ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి





2లో

దసరా పండుగను పురస్కరించుకుని స్వగ్రామం కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ కు గజ మాల వేసి దారి పొడవున పూల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి పల్లిలో గ్రామస్తులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దసరా వేడుకను జరుపుకున్నారు.ఆ గ్రామస్తులను పేర్లతో పిలుస్తూ ఆప్యాయంగా పలుకరిం చారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పలు పూజలు నిర్వహించారు. మహిళలు ఆట పాటలను ఆసక్తిగా వీక్షించిన సీఎం రేవంత్ రెడ్డిని పలువురు అభినందించారు. దసరా వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజలో పాల్గొన్నారు.

### లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- సెన్సెక్స్ 223 పాయింట్లు, నిఫ్టీ 58 పాయింట్ల మేర వృద్ధి
- ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకింగ్ షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్లు
- మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం లాభాల్లోనే ముగింపు

### ముంచుకొస్తున్న 'శక్తి'



6లో

**అరేబియా తీరంలో తుపాను ముప్పు**

'సైక్లోన్ శక్తి' ముంచుకొస్తోంది. ఈ ఏడాదిలో అరేబియా సముద్రంలో తొలి తుపాను ఏర్పడిందని తాజాగా భారత వాతావరణశాఖ వెల్లడించింది. అరేబియా సముద్రంలో ఈశాన్యంవైపు ద్వారకకు 240 కి.మీ, పోర్‌బందర్‌కు 270 కి.మీ దూరంలో ఈ అల్పపీడనం ఏర్పడింది.

### విదేశీ గడ్డపై భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తారా?

- కొలంబియాలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్

6లో

### పాక్ కుట్రలకు టార్గెట్.. రాణ్ ఆఫ్ కచ్

సంచలనం సృష్టించిన రక్షన మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు



6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## భారత్‌లో ప్రజాస్వామ్యంపై దాడి

- మోడీ సర్కార్‌తో పొంచి ఉన్నపెను ముప్పు
- కొలంబియాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు



6లో

ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి ప్రస్తుతం భారత్‌కు పొంచి ఉన్న ముప్పు అని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ఈఐఏ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్‌లోని మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. "ఇండియాలో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి.



3లో

### నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఘనంగా
# అలయ్ - బలయ్ వేడుకలు

- దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్
- హాజరైన తెలంగాణ గవర్నర్, వెంకయ్య, కోమటిరెడ్డి, నాగార్జున, సుజనా చౌదరి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ
- అందరం కలిసి ఉండాలనేదే అలయ్ బలయ్ ఉద్దేశమన్న వెంకయ్యనాయుడు

### సోదరభావాన్ని పెంపొందించే వేడుక
# అలయ్ బలయ్
### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సందేశం



సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్ అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ) అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

### అంతే ఇంతే!




ఆపరేషన్ కగార్ ఆపేద్దామా సార్!

## తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి
# అనుకూలం

- విలువలతో కూడిన తెలంగాణ అవకాశాల గని
- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానం
- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిషన్ రెడ్డిల సమక్షంలో 'జీటో కనెక్ట్ 2025' ప్రారంభం



2లో

'విలువలతో కూడిన వృద్ధి'కి కేరాఫ్‌గా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జీటో) హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్, హెచ్ఐసీసీలలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న 'జీటో కనెక్ట్ 2025'ను కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

## 'సుదర్శన చక్ర'
# రెడీ అవుతోంది

- గగనతల రక్షణ వ్యవస్థతో, దేశం ఇక శత్రు దుర్భేద్యం
- వాయుసేన అధిపతి ఏపీ సింగ్



ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐఏఎఫ్ సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంభన కోసం 'సుదర్శన చక్ర' ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కవచంతో కీలకమైన వ్యవస్థలకు రక్షణ కల్పిస్తామని, దేశాన్ని శత్రు దుర్భేధ్యంగా తయారుచేస్తామని పేర్కొన్నారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయన్నారు.

వివరాలు-6లో

## 9న తరగతుల బహిష్కరణ
# కలెక్టరేట్లు ముట్టడి

- ఫీజుల బకాయిలు చెల్లించక పోతే యుద్ధం తప్పదు
- కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి ఉంటాయి చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండవా ? : ఎంపి. ఆర్. కృష్ణయ్య



7లో

పేజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీలు బహిష్కరించి కలెక్టరేట్లు ముట్టడించాలని ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వివిధ కాలేజీల కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోతే యుద్ధం తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.



"డెత్ భయం ఉన్నా సరే
సరైన విధంగా పని
చేయగలగడం ధైర్యమే."
- అర్జన్ సింగ్



"మనసును పండించడం
మానవ జీవిత లక్ష్యం
కావాలి."
- డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్



"భవిష్యత్తు దానికి ఇవాళే
సన్నద్ధమయ్యేవారికి
చెందినది."
- జవహర్లాల్ నెహ్రూ

### స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు

● సాయంత్రం దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ

● ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దసరా పండుగను పురస్కరించుకుని స్వగ్రామం కొండారెడ్డిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ కు గజ మాల వేసి దారి పొడవున పూల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి పల్లిలో గ్రామస్తులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దసరా వేడుకను జరుపుకున్నారు. ఆ గ్రామస్తులను పేర్లతో పిలుస్తూ ఆప్యాయంగా పలుకరిం చారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పలు పూజలు నిర్వహించారు. మహిళలు ఆట పాటలను ఆసక్తిగా వీక్షించిన సీఎం రేవంత్ రెడ్డిని పలువురు అభినందించారు. దసరా వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజలో పాల్గొన్నారు. కాగా విజయదశమి పర్వదినం సందర్భంగా.. జూబ్లీహిల్స్ నివాసంలో ఆయుధ పూజ కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడి నుండి శుక్రవారం ఉదయం కొడంగల్ నివాసంలో దసరా గ్రీటింగ్స్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైనారు. దసరా సందర్భంగా మొన్న రాత్రి కొండారెడ్డిపల్లి నుంచి కొడంగల్ చేరుకున్న సీఎం తో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిసి ముఖ్యమంత్రికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలా ప్రతీ ఒక్కరిని కలుస్తూ ఆప్యాయంగా పలకరించారు.



# విలువలతో కూడిన తెలంగాణ

● పారిశ్రామికాభివృద్ధికి అనుకూలం, అవకాశాల గని ● పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానం

● పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ● కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిషన్ రెడ్డిల సమక్షంలో 'జీటో కనెక్ట్ 2025' ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 'విలువలతో కూడిన వృద్ధి'కి కేరాఫ్ గా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జీటో) హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్, హెచ్ఐసీసీలలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న 'జీటో కనెక్ట్ 2025'ను కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్నంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధి నైతికమైనదా, సమ్మిళితమైనదా, సుస్థిరమైనదా..? అని అధ్యయనం చేసిన తర్వాతే అడుగు ముందుకేస్తున్నారన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భవిష్యత్తునే తెలంగాణ నిర్మిస్తోందన్నారు. తెలంగాణ అవకాశాల ఖని అని, పరిశ్రమల ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యంత అనుకూల పరిస్థితులున్నాయని వివరించారు. ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టే ముందు ఒక్కసారి తెలంగాణలో పర్యటించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు. జైన సమాజం 'సేవా' స్ఫూర్తిని, తెలంగాణ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్ తో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతమవుతుందన్నారు.
నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కాదని, లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయడమని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సూచించారు. అనంతరం భారత రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ "ది పవర్ ఆఫ్ వన్" అనే థీమ్తో జరుగుతున్న ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని రావాలని కోరారు. జాతి నిర్మాణంలో జైన్ సమాజం యొక్క అమూల్యమైన సహకారాన్ని ప్రశంసించారు. వ్యవస్థాపకత మరియు దాతృత్వంలో వారి శాశ్వత పాత్రను ప్రశంసించారు. 600 కి పైగా స్టాళ్లు, ఆరు గ్రాండ్ అరీనాలు , 2 లక్షలకు పైగా సందర్శకుల అంచనాతో, 'జీటో కనెక్ట్ 2025' స్థాయి వైభవాన్ని పునర్నిర్వచిస్తోందన్నారు. ఈ ప్రదర్శనలో బిల్డ్ మార్ట్, బిజినెస్ బే, ప్రాపర్టీ పెవిలియన్, బ్రైడల్ స్టోరీ, లైఫ్స్టైల్ లేన్ ఏఐ %d% స్టార్టప్ అరీనా ఏర్పాటు చేయడం బావుందన్నారు. ఇది వ్యాపారం, ఆవిష్కరణ, ఫ్యాషన్, జీవనశైలి భవిష్యత్తు సాంకేతికతలకు వన్-స్టాప్ హబ్గా మారుతోందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. మూడు రోజుల వేడుకలో బాబా రామ్దేవ్ , కమలేష్ పటేల్ (దాదాజీ) వంటి ఆధ్యాత్మిక దిగ్గజాల నుండి సినిమా లెజెండ్ బోమన్ ఇరానీ, క్రికెట్ స్టార్ సూర్య కుమార్ యాదవ్, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ , మోతీలాల్ ఓస్వాల్, నీలేష్ షా, విజయ్ కేడియా శ్రీధర్ వెంబు (జోహో వ్యవస్థాపకుడు) వంటి 50 మందికి పైగా ఆర్థిక దిగ్గజాలు , ప్రముఖ వక్తలు ఒకచోట చేరడం తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.
కాగా మొదటి రోజు శంకర్ మహదేవన్ తన కుమారులతో, 2వ రోజు సంగీత విద్వాంసుడు ప్రీతమ్, 3వ రోజు కుమార్ విశ్వాస్ మనోజ్ ముంతాషిర్ లతో కవిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 'జీటో హైదరాబాద్ చైర్మన్ రోహిత్ కొఠారి మాట్లాడుతూ 'జీటో కనెక్ట్ 2025 కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాదు ఇది వ్యాపారాలు పెరిగేందుకు, వారి ఆలోచనలు వృద్ధి చెందేందుకు సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జీటో హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బీఎల్ భండారీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీ ఇంజనీరింగ్ సైనిక్ స్కూల్స్ అలుమ్నీ టోర్నమెంట్ 2025



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రతిష్ఠాత్మకమైన ఆర్డీ ఇంజనీరింగ్ ఇంటర్ సైనిక్ స్కూల్స్ అలుమ్నీ గోల్ఫ్ టోర్నమెంట్ 2025 అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 4 వరకు హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక బోల్డర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్‌లో ప్రారంభం కానుంది. స్టాల్వర్ట్స్ గోల్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా సైనిక్ స్కూల్స్ నుండి వచ్చిన అలుమ్నీ (పూర్వవిద్యార్థులు) మూడు రోజుల పాటు గోల్ఫ్ పోటీలు, స్నేహభావం, సంబరాలలో పాల్గొంటారు. ఈ టోర్నమెంట్‌లో మూడు విభాగాల్లో వ్యక్తిగత పోటీలు జరగనున్నాయి. ఆదనంగా ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్-సైనిక్ స్కూల్ ఛాంపియన్‌షిప్ కూడా ప్రధానం చేయబడుతుంది. ప్రతి స్కూల్ నుండి ఐదు ఉత్తమ స్టేబిల్‌ఫోర్డ్ స్కోర్ల సమిష్టి ఆధారంగా ఛాంపియన్‌షిప్ విజేతను నిర్ణయించడం ద్వారా ఉత్కంఠభరితమైన పోటీలు జరగనున్నాయి. ఈ చారిత్రక కార్యక్రమానికి ఆర్డీ ఇంజనీరింగ్ లిమిటెడ్ ప్రధాన స్పాన్సర్‌గా అలాగే డీఆర్‌ఏ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్, ఓంశ్రీ బిల్డర్స్, టీమ్1, గోల్ఫ్ ఏషియన్, ఊడేపోర్‌క్యాసిల్, పెర్నోడ్ రికార్డ్ వంటి అనుబంధ స్పాన్సర్లు సహకారం అందిస్తున్నారు. ప్రతి విభాగంలో గెలుపొందిన వారికి థాయ్‌లాండ్ లేదా కాంబోడియాలో మూడు రాత్రుల లగ్జరీ గోల్ఫ్ గెటవే బహుమతిగా ఇవ్వబడుతుంది. అదే విధంగా ఓవరాల్ గ్రాస్ విజేతకు ఊడేపోర్ క్యాసిల్‌లో కుటుంబంతో కలిసి నాలుగు రాత్రుల పూర్తిగా స్పాన్సర్ చేయబడిన విశ్రాంతి బహుమతిగా లభిస్తుంది. ఈ టోర్నమెంట్ అక్టోబర్ 4న బోల్డర్‌హిల్స్‌లోని 19వ హోల్ వద్ద గాలా డిన్నర్, అవార్డ్స్ వేడుకతో ముగియనుంది. ఇది చిరస్మరణీయ క్రీడా, నెట్ వర్కింగ్ అనుభవంగా నిలుస్తుంది. ఈ సందర్భంపై మాట్లాడుతూ బ్రిగేడియర్ డి.వి. సింగ్ (రిటైర్డ్) డైరెక్టర్, స్టాల్వర్ట్స్ గోల్ఫ్ ఇలా అన్నారు. మా లక్ష్యం గోల్ఫ్, ఇలాంటి ఇతర కార్యక్రమాల ద్వారా సైనిక్ స్కూల్ అలుమ్నీకి ఒక బలమైన, ఉత్సాహమైన నెట్ వర్క్‌ను క్రీడలకు అతీతంగా, ఈ వేదికను సమాజానికి మేలు చేసే శక్తిగా అభివద్ధి చెందుతుందని, ఈ విశిష్ట గుంపు యొక్క నాయకత్వం, ప్రభావం దీన్ని ముందుకు నడిపిస్తుందని మేము విశ్వసిస్తున్నాము అన్నారు.

### యంగ్ ఇండియా పోలీస్ స్కూల్లో
## 1-6 తరగతుల కోసం అడ్మిషన్లు ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్: విద్యార్థుల భవిష్యత్తును సమగ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, చదువుతో పాటు క్రీడలు, ఉన్నత విలువలతో పాటు నైపుణ్యత, వ్యక్తిత్వ వికాసంతో పాటు అత్యుత్తమ బోధన అందించే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లో గ్రేడ్ 1 నుండి 6 వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. 50% సీట్లు పోలీసు సిబ్బంది పిల్లలకు, మిగిలిన 50% సీట్లు సాధారణ పౌరుల పిల్లలకు కేటాయించారు. ఈ స్కూల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా అకడమిక్, స్పోర్ట్స్, కో-కరిక్యులర్ కార్యక్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నాయి. క్రమశిక్షణ, విలువలపై దృష్టి పెట్టడంతో పాటు, పిల్లలలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం వైఐపీ స్కూల్ డాట్ ఇన్ వెబ్సైట్ను లేదా 9059196161 నెంబర్ను సంప్రదించవచ్చునని అధికారులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దత్తన్న .. అలయ్...బలయ్

## హాజరైన ముఖ్య నేతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దత్తన్న అలయ్ బలయ్ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర నుండి పలువురు హాజరయ్యారు. వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు.

**ఇలాంటి కార్యక్రమాలు ఐక్యతకు ఉపయోగడతాయి: జస్టిస్ ఎన్వీ రమణ**

ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు.

**20 ఏళ్లుగా దత్తాత్రేయ దీన్ని నిర్వహిస్తున్నారు : నాగార్జున**

ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు.



ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు.

## స్వదేశీ ఉద్యమానికి మోడీ శ్రీకారం

● ఆర్థిక వ్యవస్థ పెరుగేందుకు మన ఉత్పత్తులనే కొనుగోలు చేద్దాం

● ప్రజలకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ పిలుపు



విజయవాడ : నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశంలో స్వదేశీ ఉద్యమానికి శ్రీకారం చుట్టారని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ వ్యాఖ్యానించారు. ఈరోజు స్వదేశీ అనేది ఒక ఆర్థికపరమైన ఆలోచనే కాదని.. ఆత్మగౌరవానికి, దేశానికి సంబంధించిన విషయం కూడా అని ఉద్ఘాటించారు. నరేంద్రమోదీ ప్రధాని అయ్యాకే దేశంలో స్వదేశీ ఉద్యమంపై ప్రజల్లో అవగాహన వచ్చిందని చెప్పుకొచ్చారు. విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఖాదీ సంతను శ్రీనివాసవర్మ ఇవాళ(శుక్రవారం) సందర్శించారు. ఖాదీ సంతలో ఏర్పాటు చేసిన స్టాల్సును పరిశీలించి.. ఆయా ఉత్పత్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు కేంద్రమంత్రి. ఖాదీ సంత ముగింపు సభకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మధుకర్, అడ్డూరి శ్రీరామ్, రమేష్ నాయుడు, కిలారు దిలీప్, పోతుల సునీత, ఇతర నేతలు , నాయకులు హాజరయ్యారు. ఆహుతులు, ఉత్పత్తిదారులు, సందర్శకులతో స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేస్తామంటూ బీజేపీ నేత బిట్ర వెంకట శివన్నారాయణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ. ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది...భారతదేశం శక్తివంతమైన దేశంగా తీసుకువెళ్లేందుకు మనమంతా కలిసి పని చేయాలని సూచించారు. ప్రధాని మోదీ చేపట్టిన ఆత్మనిర్భర్ కార్యక్రమాన్ని అందరూ గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. గత పాలకులు స్థానిక ఉత్పత్తులని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేశారని తెలిపారు. విదేశీ వస్తువులు, విదేశీ పెట్టుబడులు పెద్ద ఎత్తున అనుమతించడంతో.. భారతదేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని చెప్పుకొచ్చారు. యువతకు ప్రధాని మోదీ చేయూత 'మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ప్రోత్సాహకాలు, ఆత్మ నిర్భర్ ప్రోత్సాహం ద్వారా యువతకు ప్రధాని మోదీ చేయూతను ఇచ్చారు. నేడు రక్షణ రంగాన్ని కూడా బలోపేతం చేసి, ప్రపంచ దేశాలకు మన దేశ గొప్పతనం చాటి చెప్పారు. స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇచ్చి టాయిలెట్స్ గురించి మోదీ మాట్లాడితే కొంతమంది హేళన చేశారు. నేడు మోదీ చేపట్టిన సంస్కరణలతో వచ్చిన మార్పులను అనేక మంది ప్రశంసిస్తున్నారు.
ఖాదీ ఉత్పత్తుల వాడకం పెరగడం ద్వారా.. మన ప్రాంత చేనేత కార్మికులకు ఆదాయం పెరిగింది. మన దేశ పర్యాటకులను చంపేస్తున్నారు.. ఆంక్షలు పెడుతున్నారు.. అలాంటి దేశాల ఆదాయాలకు మనం సాయం అందించకూడదు' అని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్న చేతి వృత్తుల వారినే మనం ప్రోత్సహించాలి. తేనెటీగల పెంపకానికి రూ.500 కోట్లు ప్రధాని మోదీ ఇవ్వడం వల్లే.. ఆ రంగంలో మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
కుల వృత్తులను ప్రోత్సహించడానికి విశ్వకర్మ యోజన పథకాన్ని తెచ్చి రూ.13వేల కోట్లను మోదీ కేటాయించారు. దేశంలో మోదీ నాయకత్వంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం స్వదేశీ ప్రభుత్వం అని అందరూ గమనించాలి. మన ఆత్మగౌరవాన్ని ప్రేరేపించేలా, ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని క్రియాశీలకంగా మార్చే మోదీ సంకల్పానికి మనమంతా బాధ్యతగా సహకరించాలి. మోదీ సారథ్యంలోనే ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపే కాదు.. ఆర్థికంగా నెంబర్ వన్ స్థానానికి చేరుకుటుంది' అని కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ పేర్కొన్నారు.



# స్వచ్ఛతా హీ సేవ - 2025లో భాగంగా ప్రతిజ్ఞతో ' స్వచ్ఛోత్సవం'

## నిర్వహించిన ద.మ. రైల్వే

**కాచిగూడ రైల్వే స్టేషన్లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించి శ్రమదానం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, 2025 వరకు 'స్వచ్ఛతా హీ సేవ' ప్రచారాన్ని చేపట్టింది. 'స్వచ్ఛతా హీ సేవ' అనే ఇతివృత్తంతో సెప్టెంబర్ 17, 2025న ప్రారంభమైన స్వచ్ఛతా హీ సేవ ప్రచారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈరోజు అనగా అక్టోబర్ 2, 2025న ముగిసింది. ఈ సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈరోజు కాచిగూడ రైల్వే స్టేషన్లో అధికారులచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు మరియు శ్రమదాన కార్యకలాపాలకు నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్‌బీ హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సంతోష్ కుమార్ వర్మ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్లో జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, అధికారులు మరియు సిబ్బందితో కలిసి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన అధికారులతో కలిసి కాచిగూడ రైల్వే స్టేషన్లోని స్టేషన్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. జనరల్ మేనేజర్ స్టేషన్లో సఫాయి మిత్రలను సత్కరించారు మరియు వ్యాస రచన మరియు డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. ప్రజలలో అవగాహన కల్పించడానికి స్టేషన్లో రైల్వే ఉద్యోగులు పరిశుభ్రత అనే అంశంపై వీధి నాటక ప్రదర్శనను ప్రదర్శించారు. స్వచ్ఛత అనే అంశంపై సాంస్కృతిక కార్యక్రమం కూడా జరిగింది. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, ఈ రోజు మనం స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి 11వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ఒక రోజు కార్యకలాపం కాదని, ఏడాది పొడవునా ప్రతిరోజూ పాటించాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. రైళ్లు, స్టేషన్లు మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి విధి అని ఆయన పేర్కొన్నారు. అధికారులు మరియు సిబ్బంది స్వచ్ఛత ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని మరియు వారి కుటుంబ సభ్యులు మరియు పొరుగువారిని స్వచ్ఛ భారత్ మిషన్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని జనరల్ మేనేజర్ సూచించారు. కాచిగూడ స్టేషన్లో స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో హైదరాబాద్ డివిజన్ చేసిన కృషిని ఆయన అభినందించారు. దక్షిణ మధ్య రైల్వే అక్టోబర్ 2 నుండి 15 అక్టోబర్ వరకు జరుపుకోబోతున్న'స్వచ్ఛత పఖ్వాడా' ప్రచారాన్ని కూడా చేపడుతోంది. దక్షిణ మధ్య రైల్వే స్వచ్ఛత పఖ్వాడా ప్రచారంలో భాగంగా స్టేషన్లు, రైళ్లు, ట్రాక్కు, కాలనీలు, కార్యాలయ ప్రాంగణాలు, మొదలైన వాటిని పరిశుభ్రంగా ఉంచడంపై ఆదేశాల ప్రకారం ప్రజా అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక డ్రైవ్లు మరియు శుభ్రత డ్రైవ్ చొరవలను నిర్వహిస్తుంది. స్టేషన్లు, కార్యాలయాలు, వర్క్షాప్లు, నిర్వహణ డిపోలు, ఆసుపత్రులు / ఆరోగ్య యూనిట్లు, కాలనీలు మరియు రైళ్లలో వంటి వివిధ రైల్వే సంస్థలలో పరిశుభ్రతపై స్పష్టమైన ప్రభావాన్ని చూపే దిశగా అన్ని వాటాదారులతో కూడిన నిజమైన స్ఫూర్తితో కార్యకలాపాలు చేపట్టబడతాయి. స్వచ్ఛతా హి సేవా ప్రచారం 'స్వచ్ఛతా రైల్ స్వచ్ఛ భారత్' మిషన్ యొక్క ప్రాముఖ్యతపై ప్రజలు, రైలు వినియోగదారులు మరియు రైల్వే సోదరులలో అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. మంచి పరిశుభ్రత అలవాట్లను పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన అవగాహన ప్రచారాలు కూడా నిర్వహించబడతాయి. భారతీయ రైల్వే వ్యాప్తంగా "స్పెషల్ క్యాంపెయిన్ 5.0" సమయంలో స్వచ్ఛతను సంస్థాగతీకరించడానికి మరియు పెండింగ్లో ఉన్న సూచనలను పరిష్కరించడానికి అక్టోబర్ 2 నుండి 31, 2025 వరకు అనేక కార్యక్రమాలు చేపట్టబడతాయి.

# అడ్వొకేట్ రక్షణ చట్టం చాలా ముఖ్యమైంది

## కేంద్ర మంత్రి అర్జున్ రామ్‌మేఘ్వాల్



హైదరాబాద్: ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన చేస్తున్నారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్మేఘ్వాల్ అన్నారు. అడ్వొకేట్ రక్షణ చట్టం చాలా ముఖ్యమైందని, దేశంలో లాయర్లు, డాక్టర్లకు చాలా డిమాండ్ ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో జరిగిన.. పార్టీ రాష్ట్ర లీగల్సెల్ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. %o%ఈ సందర్భంగా అర్జున్ రామ్మేఘ్వాల్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల వద్ద ఇన్సూరెన్స్ తీసుకున్నా.. పరిహారం సరిగా ఇవ్వడంలేదని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అలాంటి కేసులు కూడా సుప్రీంకోర్టులో ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సూచించారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా న్యాయస్థానాల్లో మనం ఎలా వాదిస్తామనేది కీలకం అన్నారు.
రానున్న మూడేళ్లు చాల కీలకమైందని, అందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు.
కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలి అంటే అందరం కలిసి కట్టుగా పని చేయాలన్నారు. అర్జున్ రామ్మేఘ్వాల్ ఐఏఎస్గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగారన్నారు. ఎంపీ లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



"ఆశావాదం అనేది సాధనకు దారితీసే విశ్వాసం. ఆశ మరియు విశ్వాసం లేకుండా ఏమీ చేయలేము."
- హెలెన్ కెల్లర్



"మీ మార్గంలో వచ్చే మార్పులను ఎదిరించకుండా ప్రయత్నించండి. బదులుగా, జీవితం మీ ద్వారా జీవించనివ్వండి."
- రూమీ



"మీరు రోజూ పరిగెత్తండి లేదా రోజూ మిమ్మల్ని పరిగెత్తిస్తుంది."
- జిమ్ రోన్

### దత్తన్నను సన్మానించిన

# జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నేత బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహించిన అలయ్ - బలయ్ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తన్న కుమార్తె విజయలక్ష్మి, దత్తాత్రేయ ను కల్వకుంట్ల కవిత ఘనంగా సత్కరించారు. గత 20 ఏళ్లుగా దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు, మతాలకు, కులాలకు అతీతంగా ఆయన ఈ కార్యక్రమం చేపట్టారు. పది మందితో ఆనందం పంచుకోవటమే పండుగంటే. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఆనందాన్నిపంచుకునే వేదికే అలయ్, బలయ్ కార్యక్రమం. దత్తాత్రేయ కూతురు విజయలక్ష్మి కూడా వారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ఈ కార్యక్రమం చేయటం ఆనందంగా ఉంది. విజయలక్ష్మి గారికి అభినందనలు. భవిష్యత్ లోనూ ఈ కార్యక్రమాన్ని సక్సెస్ ఫుల్ గా వారు నడిపించాలి. దత్తాత్రేయ గారంటే బీజేపీ నాయకులు గానో, గవర్నర్ గానో మాకు గుర్తుకు రారు.

దత్తన్న అంటే పదిమందిని కలుపుకొని పోయే తెలంగాణ వ్యక్తిత్వం కలిగిన వారిగానే గుర్తుకు వస్తారు.రాజకీయాల్లో ఎదుగుతున్న క్రమంలో చాలా మంది నాకు దత్తన్న గురించి చెప్పేవాళ్లు.ఏదైనా పనికోసం ఎవరు ఆయన వద్దకు వెళ్లిన సరే వాళ్ల సమస్య తీర్చే వాళ్లని చెప్పే వారు.వారికి ఉత్తరం ఇచ్చి ఆ సమస్య తీరే వరకు ఫాలో అప్ చేసే వారని మాకు చెప్పేవాళ్లు. ఆయన మాదిరిగా రాజకీయాల్లో ఉండాలని అనేవాళ్లు.అలాంటి దత్తాత్రేయ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉంది.20 ఏళ్లుగా కొనసాగుతున్న అలయ్ బలయ్ కార్యక్రమం ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నానని కవిత అన్నారు.



### మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

## భౌతికకాయానికి సీఎం రేవంత్, సీపీఐ నేతల నివాళులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకా యానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే నారాయణ, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సయ్యద్ అజిత్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను సీఎం తో పాటు సీపీఐ నేతలు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. నాలుగు దశాబ్దాలపాటు ఉమ్మడి నల్లగొండ రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం విచారకరమని అన్నారు. ప్రజలకు సేవ చేయడంపట్ల ఆయనకున్న నిబద్ధత, అంకితభావం స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం వారి కుటుంబానికే కాక కాంగ్రెస్ పార్టీకి సైతం తీరని లోటని అన్నారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మీ వెంట మేమున్నాం.. కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఎప్పటికీ ఉంటుందని రామిరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు సర్వోత్తమ్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి తదితరులు ధైర్యం చెప్పారు.

### రాష్ట్రంలో భారీగా మద్యం విక్రయాలు

# సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు.

గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.కాగా బీర్ల కంపెనీల డిమాండ్కు ప్రభుత్వం స్పందన బేసిక్ ధర పెంపు, బకాయిల చెల్లింపుల విషయంలో గతంలో బీర్ల తయారీ కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాయి. ముఖ్యంగా కింగ్ఫిషర్ బ్రాండ్ కొంతకాలం సరఫరా నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం ధరల నిర్ణాయక కమిటీ సిఫారసుల మేరకు ఎట్టకేలకు ప్రాథమిక ధర పెంచుతూ నిర్ణయం తీసుకుంది.మద్యం వినియోగదారులకు కొత్త భారం ఈ పెంపుతో మద్యం వినియోగదారులపై అదనపు భారం పడనుంది. కొత్త ధరలు మంగళవారం నుంచి అమల్లోకి రానుండగా, వినియోగదారులు ముందు రోజుల్లో బీర్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసే అవకాశముంది.ఏపీలో సైతం పెరిగిన మద్యం ధరలుఇక ఏపీ సర్కార్ సైతం మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.రూ.99 లిక్కర్, బీరు మినహా అన్ని కేటగిరీల్లో రేట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా లిక్కర్ రేటు బాటిల్పై రూ.10 మాత్రమే పెరిగిందని ఏపీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ చెప్పారు. బ్రాండ్, సైజ్తో సంబంధం లేకుండా బాటిల్పై రూ.10 మాత్రమే పెంచినట్లు వెల్లడించారు. రూ.99 లిక్కర్, బీరు ధరల్లో ఎలాంటి పెరుగుదల లేదన్నారు. ధరలను మద్యం షాపులన్నీ డిస్ ప్లే చేయాలని సూచించారు.



# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

● జీఎస్టీ వసూళ్ల వృద్ధిలో దేశంలోనే అట్టడుగుకు పతనం ● వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ పతనం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ 2025 నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు.తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ గారి సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. "అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.కాగా దసరా పండుగ సెలవుల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబ సభ్యులతో మూడు రోజుల వ్యక్తిగత పర్యటనకు వెళ్లారు. తిరిగి సోమవారం నుంచి యథావిధిగా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటారని భారత రాష్ట్ర సమితి ఒక ప్రకటనలో పేర్కొంది .

# 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా

● నైనీ గని నుంచి తమిళనాడు జెన్ కోకు ● సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌తో తమిళనాడు జెన్‌కో ఎండీ చర్చలు
● 10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం ● నైనీ బొగ్గుకు మొదటి వినియోగదారుగా తమిళనాడు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు%%. సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు.

సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ శ్రీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు.ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం.

ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) శ్రీ బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) శ్రీ టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్ల సర్దుబాటు



● కలిసి వచ్చే కాంగ్రెస్, సిపిఐ(ఎం), వామపక్షపార్టీలతో కలిసి ముందుకెళ్తాం
● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్ల సర్దుబాటు విషయంలో కలిసి వచ్చే కాంగ్రెస్, సిపిఐ(ఎం), వామపక్షపార్టీలతో కలిసి ముందుకెళ్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఈ నెల 8న వెలువడనున్న కోర్టు తీర్పు ఆధారంగా, ఆ కేసులో సిపిఐ కూడా ఇంప్లీడ్ అయ్యే విషయంలో, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల అంశంపైన ఈ నెల 5వ తేదీన జరిగే సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బిసిల రిజర్వేషన్ల విషయంలో అందరూ కలిసి కృషి చేద్దామని చెప్పకుండా, రిజర్వేషన్లు సాధ్యమా? అంటూ బిసిలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, రిజర్వేషన్ల అంశంలో చాలా మంది 'డబల్ డ్రామాలు' ఆడుతున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్ మఖ్దూంభవన్ శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి,జాతీయ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి నర్సింహ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ తో కలిసి కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల బిల్లులు చెల్లుబాటు అవుతాయా? లేదా? అనే చర్చలు జరుగుతున్నాయని, ఇటీవల శాసనసభలో ఆ బిల్లులకు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపాయని గుర్తు చేశారు. ఇడబ్ల్యుఎస్ పది శాతం రిజర్వేషన్లను పెంచడంతో రిజర్వేషన్లపైన ఉన్న 50 శాతం పరిమితి ఎప్పుడో దాటిందని అన్నారు. రాష్ట్రంలో బలమైన జెడ్ ఎంపిపి,సర్పంచ్ స్థానాలను గుర్తించి, ఆ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవ్వాలని తమ పార్టీ శ్రేణులకు ఇది వరకే పిలుపునిచ్చినట్టు కూనంనేని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రస్తావించిన సామాజిక కార్యకర్త సోనంను అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. నిరంకుశత్వంగా పరిపాలించాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశ ప్రజలను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని మోదీ పల్లెత్తు మాట కూడా అనడం లేదన్నారు.ట్రంప్ చేసే తప్పులను కూడా మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. అమెరికాలో చదువుతున్న వారు లక్ష డాలర్లు చెల్లించాలనడం అన్యాయమని, అమెరికాలో భారత వ్యాపార సంస్థలపై విధిస్తున్నట్టు భారతదేశంలోని అమెరికా వ్యాపారాలపైన కూడా పన్నులు విధించే అవసరం ఉంటుందని అన్నారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విషయంలో ప్రధాని మోదీ తన వైఖరిని స్పష్టం చేయాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఏ జాతికి ద్రోహం జరిగినా, ఆ జాతికి భారతదేశం మద్దతుగా ఉండేదని గుర్తు చేశారు. సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ భారతదేశ వృద్ధి 0.3 శాతం తగ్గిందని, ఉత్పత్తి రంగం 6 నుంచి 3.6 శాతానికి తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. ఆయుధ సరఫరాలో భారతదేశం రెండవ స్థానంలో నిలిచిందన్నారు.

## సామాజిక కోణంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కమిటీ

● రెండో విడత కమిటీ ప్రకటించిన జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ● త్వరలోనే రాష్ట్ర వ్యాప్త పర్యటనలు.. ఆ తర్వాత మూడో విడత కమిటీ ప్రకటన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఎస్టీ నేతకు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సామాజిక కోణంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గాన్ని సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు . విజయ దశమి సందర్భంగా గురువారం రాత్రి 9 గంటల తర్వాత రెండో విడత రాష్ట్ర కమిటీని కవిత ప్రకటించారు. తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్టీ నేత ఎల్. రూప్ సింగ్ నాయక్ ను నియమించారు సామాజిక తెలంగాణ సాధన దిశగా మొదటి అడుగును జాగృతి కార్యవర్గం ప్రకటన నుంచే వేశారు తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గంలో 80 శాతానికిపైగా పదవులను బడుగు బలహీన వర్గాలకు కట్టబెట్టారు త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా కల్వకుంట్ల కవిత గారు పర్యటించనున్నారు.. జిల్లా పర్యటనల్లో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం కానున్నారు ప్రజలతో పాటు ఆయా రంగాల ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు త్వరలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గం మూడో విడత ప్రకటన ఉంటుందని కల్వకుంట్ల కవిత గారు తెలిపారు.జాగృతిలో కొత్త బాధ్యతలు అప్పగించిన వారు సంస్థ ఆశయాలకు అంకితమై పని చేయాలని కల్వకుంట్ల కవిత గారు సూచించారు. ఈ నియామకాలు వెంటనే అమలు లోకి వస్తాయని పేర్కొన్నారు

**నూతన కార్యవర్గ నియామకాలు**

అధ్యక్షులు - కల్వకుంట్ల కవిత
కార్య నిర్వాహక అధ్యక్షుడు - లకావత్ రూప్ సింగ్
ఉపాధ్యక్షులు : రియాజుద్దీన్, మంచాల వరలక్ష్మి , పుస్కూరి శ్రీకాంత్ రావు , కొట్టాల యాదగిరి, కోల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి - రంగు నవీన్ ఆచారి,రాష్ట్ర కార్యదర్శులు - జాడి శ్రీనివాస్,గుంటి సుందర్,సేనాపతి అర్చన

**తెలంగాణ జాగృతి రాష్ట్ర అనుబంధ విభాగాలు**

జాగృతి కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు - జూపల్లి శ్రీనివాస్
జాగృతి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు - వెంకటరమణ మూర్తి
బంజారా జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు - కేతావత్ రవీందర్ నాయక్
యువ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - షేక్ హుస్సేన్
యువ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు - నవీన్ గోగికార్
జాగృతి ఎంబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - హాకింకర్ సురేందర్
జాగృతి ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు - బొడ్డుపల్లి కోటేశ్వర చారి
జాగృతి బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు - రుద్రారం శ్రీనివాస్ రజక

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు**

రంగారెడ్డి - కప్పటి పాండురంగ రెడ్డి
హైదరాబాద్ - బండారి మహేందర్ ముదిరాజ్
వికారాబాద్ - కుమ్మరి శ్రీనివాస్
ఖమ్మం- గట్టు కరుణ
కొత్తగూడెం - దేవెళ్ల వీరన్న
కరీంనగర్ గుంజపడుగు హరి ప్రసాద్
సూర్యాపేట ఉపాధ్యక్షురాలు - నీల ఉమారాణి
సూర్యాపేట ప్రధాన కార్యదర్శి - గోవర్ధన్ ప్రజాపతి
సూర్యాపేట యువ జాగృతి అధ్యక్షుడు- వీరగాని సాయి చందన్ గౌడ్
సంగారెడ్డి - మహమ్మద్ జకీర్
జాగృతి నియోజకవర్గ భాద్యులు
మహేశ్వరం - అడుగుల సత్యనారాయణ
చార్మినార్ - రాధాక్రిష్ణ పుప్పల
కార్వాన్ - కావూరి వెంకటేష్
ఉప్పల్ - గోపు సదానందం
సూర్యాపేట - నలబోలు సైదిరెడ్డి

**మహిళా జాగృతి జిల్లా అధ్యక్షులు**

1.పిట్టల శ్యామల - యాదాద్రి భువనగిరి
2. హారిక రావు - పెద్దపల్లి
3. మంజులరావు - హనుమకొండ
4. నూకల రాణి- వరంగల్
5. అంకంశివరాణి - కరీంనగర్
6. దోనకొండ సుజాత - జగిత్యాల
7.బండారిలావణ్య - రంగారెడ్డి
8. చిలుక మంజుల రెడ్డి - నాగర్ కర్నూలు
9. తినేటి సంధ్యారెడ్డి - మేడ్చల్

ఆటో జాగృతి జిల్లా అధ్యక్షులు

1. మంచిర్యాల- వంగ సాయి కుమార్ యాదవ్
2. నిజామాబాద్- బి శ్రీనివాస్
3. కామారెడ్డి - ఎమ్ డి అల్తాఫ్
4. కరీంనగర్- ఎన్ నర్సింహా నాయక్
5. సిరిసిల్ల- వీరబత్తిని రమేష్
6. వరంగల్- కేతిరి సంతోష్ కుమార్
7. హన్మకొండ- గుగులోత్ దేవేందర్ నాయక్
8. మహబూబాబాద్- బి కళ్యాణ్ నాయక్
9. కొత్తగూడెం- నొకుర్తి రాంబాబు
10. ఖమ్మం- బోడ శ్రీను నాయక్
11. నల్గొండ- పులిజాల వెంకన్న
12. సూర్యాపేట- ఎమ్ డి ఆఖీల్
13. యాదాద్రి భువనగిరి- తునికి భాను ముదిరాజు
14. సిద్దిపేట్- జి సురేష్
15. రంగారెడ్డి- వి బాలాజీ నాయక్
16. మేడ్చల్ మల్కాజ్ గిరి- కత్రావత్ మున్నా
17. నారాయణపేట- ఎన్ శ్రీనివాస్ ను ప్రకటించారు.


AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001. www.aubank.in

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on 09 October 2025 between 11:00 AM – 3:00 PM (Time) at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

ACHAMPET - 24660002798230 | BHUPALPALLY - 25660000003671 | GHANPUR - 24660002713842 | HANAMKONDA - WARANGAL - 24660002786313 | HUZURABAD - 25660000014750 25660000328259 | JANGAON - 24660002709620 | KODAD - 24660002708682 25660000009690 | KORUTLA - 24660002721556 | MAHABUBABAD - 25660000004589 | NARAYANKHED - 25660000004189 | NARSAMPET - 24660002730819 | PARKAL - 25660000003631 25660000001405 25660000003641 | RAMAYAMPET - 24660002734482 | SHADNAGAR - 25660000014850 | SIDDIPET - 24660002741278 | SURYAPET - 24660002714120 | THORRUR - 24660002745351 | VEMULAWADA - 24660002714810 24660002746929 |

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited



## అగ్నిగుండంగా మారిన పీఓకే!

పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) ప్రాంతంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న తాజా నిరసనలు, ఆ ప్రాంత చరిత్రలోనే అతిపెద్ద తిరుగుబాట్లలో ఒకటిగా నిలుస్తున్నాయి. ఆర్థిక దోపిడీ, రాజకీయ అణచివేత, పౌరుల ప్రాథమిక హక్కుల నిరాకరణ వంటి సుదీర్ఘకాల సమస్యల కారణంగా ఈ నిరసనలు ఉధృతమయ్యాయి. దశాబ్దాలుగా పాకిస్తాన్ తమను పట్టించుకోవడం లేదని, ఈ ప్రాంతంలోని సహజ వనరులను వాడుకుంటూ స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూర్చడం లేదని నిరసనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆందోళనలకు అవామీ యాక్షన్ కమిటీ,నాయకత్వం వహిస్తుండగా, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు ప్రధాన డిమాండ్లలో ఉన్నాయి. ముఖ్యంగా, మంగ్లా, నీలం-జీలమ్ జలవిద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ, పీఓకే ప్రజలకు అధిక ధరలకు కరెంటు అమ్ముతు న్నారని, ఈ ప్రాజె క్టుల నుండి సరసమైన ధరలకు విద్యుత్తును అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, నిత్యావసరమైన గోధుమ పిండిపై సబ్సిడీని కొనసాగించా లని కోరుతున్నారు. పీఓకే అసెంబ్లీలో పాకిస్తాన్లో నివసించే శరణార్థుల కోసం కేటాయించిన 12 సీట్లను రద్దు చేయాలని, తద్వారా స్థానిక ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయాలని ఏఏసీ పట్టుబడుతోంది. ఈ 38 డిమాండ్లపై ప్రభుత్వం, ఏఏసీ మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో, ముజఫరాబాద్, మిర్పూర్, కోట్లీ వంటి ప్రధాన నగరాల్లో 'షట్టర్ డౌన్ వీల్ జామ్' సమ్మె జరిగింది, దీంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ప్రజా ఉద్యమాన్ని అణచివేయడానికి క్రూరమైన చర్యలు చేపట్టింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలపై భద్రతా దళాలు కాల్పులు జరపగా, ఇద్దరు పౌరులు మరణించారు,పదుల సంఖ్యలో పౌరులు గాయపడ్డారు. నిరసనకారులను చెదరగొట్టడానికి పంజాబ్ ప్రావిన్స్ నుండి వేలాది సైనికులను, అదనపు పోలీసు బలగాలను తరలించి, పీఓకేలో భారీగా బలగాలను మోహరించారు. ప్రజల మధ్య సమాచార ప్రవాహాన్ని అడ్డుకోవడానికి ఇంటర్నెట్, మొబైల్‌సేవలను నిలిపివేశారు. ఐఎస్ఐ మద్దతున్న సాయుధ ముష్కరులు కూడా హింసకు పాల్పడినట్లు నిరసనకారులు ఆరోపిస్తున్నారు. పాకిస్తాన్ ప్రధాన మీడియా సంస్థలు ఈ నిరసనలను కవర్ చేయకుండా మౌనం వహించినప్పటికీ, సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోల ద్వారా ఈ అణచివేత చర్యలు ప్రపంచానికి తెలిసాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో ప్రస్తుత నిరసనలకు పాకిస్తాన్ ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభం బలమైన నేపథ్యాన్ని ఇచ్చింది. రాజకీయ అణచివేత, స్థానిక వనరుల దోపిడీ వంటి సమస్యలతో పాటు, పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ యొక్క అస్తవ్యస్త పరిస్థితి పీఓకే ప్రజల జీవితాలను మరింత దుర్భరం చేసింది. ముఖ్యంగా, ద్రవ్యోల్బణం చరిత్రలో ఎన్నడూ లేనంతగా పెరగడం, ఆహార పదార్థాలు, ఇంధనం వంటి నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోవడం సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పూర్తిగా దెబ్బతీసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధిషరతుల మేరకు ప్రభుత్వం గోధుమ పిండి వంటి ప్రాథమిక వస్తువులపై సబ్సిడీలను తొలగించడం లేదా తగ్గించడం చేసింది. దీని ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు కనీస అవసరాలను కూడా తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగానే నిరసనకారులు తిరిగి సబ్సిడీలు, సరసమైన ధరలుడిమాండ్ చేస్తూ రోడ్లపైకి వచ్చారు.ద్రవ్యోల్బణంతో పాటు, విద్యుత్ చార్జీల భారం కూడా ఈ తిరుగుబాటుకు ప్రధాన కారణమైంది. పీఓకేలో మంగ్లా, నీలం-జీలమ్ వంటి కీలక జలవిద్యుత్ ప్రాజెక్టులు ఉన్నప్పటికీ, పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును స్థానికులకు అత్యంత అధికధరలకు అమ్ముతోంది. ప్రభుత్వానికి నిధులు లేకపోవడం వల్ల విద్యుత్ రంగంలోని నష్టాలను పూడ్చుకోవడానికి ఛార్జీలను పెంచడం, స్థానిక వనరులపై తమకు హక్కు లేదనే భావన పీఓకే ప్రజలలో తీవ్ర ఆగ్రహాన్ని పెంచింది. ఆర్థిక సంక్షోభం కారణంగా పాకిస్తాన్ మొత్తం నిరుద్యోగం రేటు పెరగడంతో పాటు, పీఓకే వంటి మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా ఆగిపోయాయి. మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం వంటి రంగాలలో దశాబ్దాల నిర్లక్ష్యం పేరుకుపోయింది. ఉద్యోగావకాశాలు లేకపోవడం, ఆర్థిక భద్రత కరువవడం యువతను నిరాశలో ముంచి, వ్యవస్థపై తిరగబడేలా చేసింది. సామాజిక అసమానతలు కూడా నిరసనల తీవ్రతకు దోహదపడ్డాయి. పాకిస్తాన్ ప్రజలలో దాదాపు 44.7% మంది దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారని ప్రపంచ బ్యాంక్ నివేదికలు చెబుతున్నప్పటికీ, పీఓకేలో తమ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ నాయకులు మరియు ఉన్నతాధికారులు మాత్రం విలాసవంతమైన జీవితాలను గడుపుతూ, ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారనే భావన స్థానికుల్లో బలంగా ఉంది. అందుకే నిరసనకారులు ఉన్నత వర్గాల ప్రత్యేక హక్కులను, వృధా ఖర్చులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, పీఓకే అసెంబ్లీలో పాకిస్తాన్లో నివసిస్తున్న కాశ్మీరీ శరణార్థుల కోసం కేటాయించిన 12 సీట్లు తమ ప్రాంత ప్రజల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పలుచన చేస్తున్నాయని వారు భావిస్తున్నారు. ఈ అన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాల కలయికే పీఓకే ప్రజలలో తీవ్ర అసంతృప్తికి దారితీసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంతటి చారిత్రక తిరుగుబాటుకు కారణమైంది. పీఓకేలో పాకిస్తాన్ అనుసరిస్తున్న అణచివేత విధానాలపై భారతదేశం గట్టిగా స్పందించింది. పీఓకే ప్రజల ఆందోళనలు, పాకిస్తాన్ అక్రమ ఆక్రమణపై వారి అసంతృప్తికి నిదర్శనమని భారత్ పేర్కొంది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ పదిరోజుల క్రితం ఈ విషయంపై వ్యూహాత్మకంగా వ్యాఖ్యలు చేశారు. "పీఓకే అనేది భారతదేశ కిరీటంలో ఒక రత్నం" అని, "దాన్ని వెనక్కి తీసుకోవడానికి మనం దాడి చేయాల్సిన అవసరం లేదు, పీఓకే ప్రజలే 'మెయిన్ భీ భారత్ హూన్' (నేను కూడా భారత్ లో భాగమే) అని చెబుతారు" అని అన్నారు. ఈ వ్యాఖ్యలు పీఓకే ప్రజల ఆకాంక్షలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశాయి. ఇక, తాజాగా రాజ్నాథ్ సింగ్ చేసిన కరాచీ వ్యాఖ్యలు మరింత వ్యూహాత్మక ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. గుజరాత్లోని కచ్ ప్రాంతంలో జరిగిన ఒక కార్యక్రమంలో, సర్ క్రీక్ ప్రాంతం సమీపంలో పాకిస్తాన్ మిలిటరీ నిర్మాణాలను విస్తరించడంపై ఆయన తీవ్ర హెచ్చరిక చేశారు. సుదీర్ఘకాలంగా వివాదంలో ఉన్న ఈ సర్ క్రీక్ ప్రాంతంలో పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే, భారత్ ఇచ్చే నిర్ణయాత్మక ప్రతిస్పందన 'చరిత్ర మరియు భౌగోళిక పరిస్థితులు' రెండింటినీ మారుస్తుందని స్పష్టం చేశారు. "1965 యుద్ధంలో భారత సైన్యం లాహోర్ వరకు చేరుకునే సామర్థ్యాన్ని ప్రదర్శించింది, ఈ రోజు 2025లో, కరాచీకి వెళ్లే ఒక మార్గం సర్ క్రీక్ గుండానే వెళ్తుందని పాకిస్తాన్ గుర్తుంచుకోవాలి" అని ఆయన అన్నారు. పాకిస్తాన్ ఆర్థిక రాజధాని, ప్రధాన నౌకాశ్రయం అయిన కరాచీని లక్ష్యంగా చేసుకుని చేసిన ఈ వ్యాఖ్య, భారత్ యొక్క సైనిక శక్తిని, తన సరిహద్దు భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడబోమనే దృఢ సంకల్పాన్ని ప్రపంచానికి తెలియజేస్తుంది. ఈ వ్యాఖ్యలు కేవలం హెచ్చరిక మాత్రమే కాదు, పాకిస్తాన్ యొక్క ఉగ్రవాద చర్యలకు, సరిహద్దు ఉల్లంఘనలకు భారత్ నుండి ప్రతిస్పందన ఎంత తీవ్రంగా ఉంటుందో చెప్పే వ్యూహాత్మక సందేశంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విధంగా పీఓకేలో అంతర్గత తిరుగుబాటు, దానికి భారత్ ఇస్తున్న బహిరంగ మద్దతు మరియు రాజ్నాథ్ సింగ్ యొక్క పదునైన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో ప్రస్తుతం జరుగుతున్న తిరుగుబాటు కేవలం రాజకీయ అణచివేతకు వ్యతిరేకంగానో, ప్రాథమిక హక్కుల నిరాకరణకు వ్యతిరేకంగానో జరుగుతున్న ఆందోళన మాత్రమే కాదు. ఇది దశాబ్దాలుగా పాకిస్తాన్ ప్రభుత్వ దోపిడీ, నిర్లక్ష్యం, మరియు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం కలిసి సృష్టించిన ఒక భయంకరమైన సామాజిక పేలుడు. పాకిస్తాన్ యొక్క క్షీణిస్తున్న ఆర్థిక వ్యవస్థ, ద్రవ్యోల్బణం, పెరిగిన నిరుద్యోగం, మరియు నిత్యావసరాలపై సబ్సిడీల తొలగింపు వంటి అంశాలు పీఓకే ప్రజల జీవితాలను దుర్భరం చేశాయి. తమ ప్రాంత వనరులను వాడుకుంటూ, తమకే అధిక ధరలకు విద్యుత్తును అమ్ముతున్నారనే ఆగ్రహం, అలాగే ఉన్నత వర్గాల ప్రత్యేక హక్కులపై ఉన్న అసంతృప్తి ఈ నిరసనలకు మరింత బలం చేకూర్చింది. ఈ ఉద్యమం, పీఓకే ప్రజల ఆకాంక్షలు పాకిస్తాన్ ప్రభుత్వంతో తెగతెంపులు చేసుకునే దశకు చేరుకున్నాయని స్పష్టం చేస్తోంది. మరోవైపు, ఈ పరిస్థితులపై భారతదేశం యొక్క దృఢ వైఖరి మరియు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ యొక్క వ్యూహాత్మక హెచ్చరికలు (సర్ క్రీక్-కరాచీ వ్యాఖ్యలు), ఈ మొత్తం వివాదాన్ని అంతర్జాతీయంగా మరో కీలక మలుపు తిప్పే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నాయి. అంతిమంగా, పీఓకే సమస్య ఇప్పుడు కేవలం సరిహద్దు వివాదం మాత్రమే కాదు, పాకిస్తాన్ యొక్క అంతర్గత అస్థిరత మరియు ప్రజాస్వామ్య వైఫల్యానికి నిదర్శనంగా అంతర్జాతీయ వేదికపై నిలుస్తోంది.

# ప్రపంచశక్తిగా ఎదుగుతున్న భారత్!

- ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంతో అతలాకుతలం
- కానీ స్థిరత్వం మరియు స్వావలంబనకు నిదర్శనంగా భారత్
- బహుముఖ విదేశాంగ విధానంతో, ఆర్థిక పురోగతితో తిరుగులేని స్థానం
- జాతీయ ప్రయోజనాల ఆధారంగా పొత్తులను ఏర్పరచుకోవడం భారత్ ప్రత్యేకత
- శరవేగంతో మౌలిక వసతుల- సాంకేతికత అభివృద్ధిలో దూసుకుపోతున్న వైనం



**తేజస్విని**
**హైదరాబాద్**

ప్రస్తుత ప్రపంచ క్రమంలో, అనేక దేశాలు తీవ్ర సంక్షోభాలు మరియు రాజకీయ అస్థిరతలతో పోరాడుతున్న తరుణంలో, భారతదేశం శక్తి, స్థిరత్వం మరియు స్వావ లంబనకు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత్ తన బహుముఖవిదేశాంగ విధానంతో, ఆర్థిక పురోగతితో, మరియు శక్తివం తమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో ప్రపంచ వేదికపై తిరుగులేని స్థానాన్ని పదిలం చేసుకుంటోంది. ఈ విజయగాథ, ప్రపంచానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా మారింది. భారతదేశం యొక్క విదేశాంగ విధానంలో అత్యంత గర్వించదగిన అంశం స్వతంత్ర వైఖరి. ఏ ఒక్క దేశం యొక్క ఒత్తిడికి తలొగ్గకుండా, తన జాతీ య ప్రయోజనాల ఆధారంగా పొత్తులను ఏర్పరచుకోవడం భారత్ యొక్క ప్రత్యే కత. ఇటీవల, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీ నాయకత్వంలోని భారతదేశాన్ని బహిరంగంగా ప్రశంసించడమే కాక, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్పై విధించిన కఠిన సుంకాలను విమర్శించారు. ఒక ప్రపంచ అగ్రరాజ్యం యొక్క అధినేత భారత్ పట్ల ఇంతటి గౌరవాన్ని ప్రకటించడం, మరియు అమెరికన్ విధానాలపై ఇంతటి ధైర్యవంతమైన విమర్శను చేయడం, ప్రపంచంలో భారతదేశం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యత ఎంత పెరిగిందో తెలియజేస్తుంది. మోదీ ఈ ఏడాది ఆరంభంలో వివిధ దేశాలలో జరిపిన పర్యటనల పరంపర, భారత్ ఒక శక్తిగా, అందరి మన్నన పొందుతున్న నాయకత్వ కేంద్రంగా ఎదిగిందనే విషయాన్ని స్పష్టం చేస్తుంది.

దేశీయంగా, భారతదేశం శరవేగంతో మౌలిక వసతుల అభివృద్ధిలో దూసుకు పోతోంది. ఇది రాబోయే దశాబ్దాలలో ఆర్థిక పురోగతికి దృఢమైన పునాది వేస్తోం ది. ప్రపంచ స్థాయిలో సాంకేతిక సహకారానికి నిదర్శనంగా, 2030 నాటికి జపా న్ యొక్క అత్యంత అధునాతన షింకాన్సెన్ సాంకేతికతతో తొలి బుల్లెట్ రైలు ప్రాజె క్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం దేశం విశాలదృక్పథాన్ని ప్రతిబింబి స్తుంది. ఈ ప్రాజెక్టు దేశీయ తయారీ (మేక్ ఇన్ ఇండియా) మరియు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే, అక్టోబర్ 26 నుండి భారత్ మరియు చైనా మధ్య నేరుగా విమాన సర్వీసులు తిరిగి ప్రారంభం కావడం అనేది దౌత్యపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ, ఆర్థిక సహకారం మరియు వాణిజ్యాన్ని పెంచడానికి భారతదేశం సిద్ధంగా ఉందనే ఒక సానుకూల సంకేతం. ఈ చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్ని చేకూర్చి, పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి.

ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో పొరుగున ఉన్న పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లో ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు హింసాత్మక నిరసనలకు దిగుతున్నారు. అలాగే నేపాల్ వంటి దేశాలు కూడా నిరంతరం రాజకీయ అనిశ్చితి ని ఎదుర్కొంటున్నాయి. అయితే, దీనికి భిన్నంగా, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్య వ్యవస్థ అయిన భారతదేశం, తన అంతర్గత స్థిరత్వం మరియు శాంతిని కాపాడుకోగలిగింది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ మరియు చట్టబద్ధమైన పాలన సురక్షితంగా ఉండడం వల్లే, ప్రజలు శాంతియుత మార్గాలలో తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంది. ప్రపంచంలో అంతటా నిరసనలు, ఆర్థిక వైఫల్యాలు తలెత్తుతున్న తరుణంలో, భారతదేశం యొక్క ఈ స్థిరమైన వాతావరణం విదేశీ పెట్టుబడులకు మరియు పారిశ్రామిక అభివృద్ధికి ఒక బలమైన భరోసా ఇస్తోంది. ఈ విధంగా, అంతర్జాతీయంగా వ్యూహాత్మక విజయాలు, దేశీయంగా అభి.వృద్ధి మరియు శాంతిని కాపాడుకుంటూ, భారతదేశం ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన, స్థిరమైన మరియు స్వయంప్రతిపత్తి కలిగిన దేశంగా తన కీర్తి పతాకాన్ని సగర్వంగా ఎగురవేస్తోంది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ విదేశాంగ విధానం ఒక కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది. మోదీ తరచూ వివిధ దేశాల్లో పర్యటించడం, ప్రపంచ నాయకులతో వ్యక్తిగత స్థాయిలో బలమైన స్నేహబంధాలను ఏర్పరచుకోవడం కేవలం దౌత్యపరమైన అంశం మాత్రమే కాదుబీ ఇది భారతదేశ జాతీయ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి మరియు దేశ వృద్ధిని వేగవం తం చేయడానికి ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. ఈ వ్యక్తిగత సంబంధా లు ఉన్నత స్థాయి చర్చలకు మార్గం సుగమం చేస్తూ, కీలకమైన రక్షణ ఒప్పందా లు, సాంకేతిక బదిలీలు, మరియు భారీ పెట్టుబడులకు దోహదపడుతున్నాయి. ఉదాహరణకు, అమెరికా, రష్యా, జపాన్ వంటి అగ్రరాజ్యాల నాయకులతో ఆయన కున్న సన్నిహిత సంబంధాల కారణంగానే, ప్రపంచ రాజకీయాలలో భారతదేశం తన స్వతంత్ర వైఖరిని బలంగా కొనసాగించగలుగుతోంది, ఏ ఒక్క కూటమికి తలొగ్గకుండా తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోగలుగుతోంది.

మోదీ యొక్క పర్యటనల వ్యూహం, కేవలం పెద్ద దేశాలకే కాకుండా, గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న దేశాలు) పై కూడా దృష్టి సారించడం ద్వారా భారత్ యొక్క ప్రభావాన్ని విస్తృతం చేసింది. ఆఫ్రికా, లాటిన్ అమెరికా మరియు కరేబియన్ దేశాల పర్యటనల ద్వారా, భారత్ ఈ ప్రాంతాలతో వ్యాపారం, ఇంధనం, రక్షణ మరియు అభివృద్ధి భాగస్వామ్యాలను పెంపొందించుకుంది. ఈ చొరవ భారత దేశాన్ని ప్రపంచ వేదికపై కేవలం ఒక ప్రాంతీయ శక్తిగా కాకుండా, మొత్తం అభివృ ద్ధి చెందుతున్న దేశాలకు వాయిస్ ఇచ్చే నాయకుడిగా నిలబెట్టింది. ఈ పర్యటన లు, ఆయా దేశాలలో నివసిస్తున్న ప్రవాస భారతీయులను కూడా సంఘటితం చేస్తూ, వారిని భారతదేశం యొక్క సాంస్కృతిక మరియు ఆర్థిక రాయబారులుగా మారుస్తున్నాయి. విదేశాల్లో ప్రవాసీయులు మోదీకి ఇచ్చే ఘన స్వాగతం, భారతదేశం యొక్క పెరుగుతున్న సాఫ్ట్ పవర్ మరియు ప్రపంచ గుర్తింపునకు నిదర్శనం.

ఈ పర్యటనలుమరియు వ్యక్తిగత బంధాల ఫలితంగా, భారతదేశంలోకి విదేశీ పెట్టు బడులు భారీగా ప్రవహిస్తున్నాయి. జపాన్ వంటి సాంకేతిక దిగ్గజ దేశాలతో కుదిరిన ఒప్పందాలు, దేశీయంగా బుల్లెట్ రైలు వంటి అధునాతన మౌలిక సదు పాయాల కల్పనకు, మరియు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి బలాన్ని చేకూ రుస్తున్నాయి. అలాగే, వ్యూహాత్మక భద్రతా సహకారాన్ని పెంచడానికి ఈ పర్యటన లు ఉపయోగపడుతున్నాయి. అంతర్జాతీయ నాయకులతో మోదీ యొక్క స్నేహపూ ర్వక మరియు దృఢమైన సంబంధాలు, భారత పాస్పోర్ట్ యొక్క గౌరవాన్ని పెంచడమే కాక, ప్రపంచసరఫరా గొలుసులలోభారతదేశం యొక్క విశ్వసనీయతను మరిం త బలోపేతం చేశాయి. ఈ విధంగా, ప్రధాని మోదీ యొక్క విస్తృతమైన దౌత్య ప్రయత్నాలు, భారతదేశాన్ని 2030 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యం వైపు బలంగా నడిపిస్తున్నాయి.

గత దశాబ్దంలో (సుమారు 2014 నుండి ప్రస్తుత కాలం వరకు) భారతదేశ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన పురోగతిని, నిర్మాణాత్మక మార్పులను సాధించింది. ఈ కాలంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది, ప్రపంచ జీడీపీ ర్యాంకింగ్లో స్థానం కూడా మెరుగుపడింది. గత పదేళ్లలో భారతదేశం సాధించిన అత్యంత ముఖ్యమైన విజయం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల జాబితాలో పెరిగిన స్థాయి. 2014లో 10వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, యునైటెడ్ కింగ్డమ్ (యూకే) మరియు ఫ్రాన్స్ వంటి దేశాలను అధిగమించి, ప్రస్తుతం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అనేక ఆర్థిక సవాళ్లు మరియు ప్రపంచ మాంద్యం ఉన్నప్పటికీ, భారతదేశం స్థూల దేశీయోత్పత్తి స్థిరంగా వృద్ధి చెందింది. ఈ వృద్ధికి ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై పెరిగిన పెట్టుబడులు మరియు డిజిటల్ విప్లవం దోహదపడ్డాయి. ఈ పటిష్టమైన వృద్ధి కారణంగానే, భారతదేశం 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా పయనిస్తోంది.

భారతదేశం వృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగాలంటే, ఉత్పత్తి రంగం యొక్క వాటాను పెంచడం అత్యంత కీలకం. ఇందుకోసం, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి, ప్రపంచ సంస్థలు ఇక్కడ సులభంగా పెట్టుబడులు పెట్టడానికి వీలుగా, పన్నుల విధానాన్ని, కార్మిక చట్టాలను మరింత సరళీకృతం చేయాలి. ఎగుమతులను పెంచడానికి ప్రోత్సాహకాలు ఇవ్వడం, ప్రపంచ సప్లై చెయిన్ లో భారత్ను కీలక కేంద్రంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకోవాలి. అలాగే, స్థానిక చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు తక్కువ వడ్డీకే రుణాలను అందించడం,వారికి సాంకేతిక నైపుణ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఉపాధి కల్పనను విస్తృతం చేయాలి. బ్యాంకింగ్ రంగంలో నిరర్థక ఆస్తుల సమస్య ను పరిష్కరించి, ఆర్థిక వ్యవస్థలో రుణ ప్రవాహం నిరంతరంగా ఉండేలా చూడాలి.

దేశవ్యాప్తంగా అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులు కేటాయించాలి. జాతీయ రహదారులు, రైల్వే నెట్వర్క్, ఓడరేవులు మరియు విమానాశ్రయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ద్వారా వస్తు రవాణా ఖర్చులను, సమయాన్ని గణనీయంగా తగ్గించాలి. బుల్లెట్ రైలు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడమే కాక, దేశవ్యాప్తంగా అధిక వేగ ఇంటర్నెట్ (డిజిటల్ కనెక్టివిటీ) ను విస్తరించాలి. కృత్రిమ మేధస్సు , సెమీకండక్టర్లు వంటి భవిష్యత్ సాంకేతికతలలో పెట్టుబడులను పెంచడం ద్వారా భారతదేశాన్ని సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలి. ప్రభుత్వ సేవలను పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం ద్వారా పారదర్శకతను, వేగాన్ని పెంచాలి. భారతదేశం యొక్క అతిపెద్ద బలం దాని యువ జనాభా. ఈ జనాభా శక్తిని సక్రమంగా వినియోగించుకోవడానికి, విద్య మరియు నైపుణ్యాల రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి. కొత్త జాతీయ విద్యా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి, పాఠ్యాంశాలలో వృత్తి నైపుణ్య శిక్షణ ను, ఆధునిక సాంకేతికతలను తప్పనిసరి చేయాలి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా యువతకు తగిన నైపు ణ్యాలను అందించే శిక్షణా కేంద్రాలను పెద్ద ఎత్తున స్థాపించాలి. అలాగే, పరిశో ధన మరియు అభివృద్ధి రంగంలో పెట్టుబడులు పెంచి, అత్యుత్తమ మేధావులు దేశంలోనే పనిచేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలి.

అవినీతిని తగ్గించడానికి, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి కఠిన చర్యలు తీసుకోవాలి. న్యాయ వ్యవస్థలో సంస్కరణలు తీసుకు వచ్చి, వ్యాపార వివాదాలు మరియు సాధారణ కేసులు వేగంగా పరిష్కారమయ్యేలా చూడాలి. పర్యావరణ స్థిరత్వం పై దృష్టి సారించి, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పె ంచాలి. చివరిగా, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం మరియు మహిళా సాధికా రతకు కృషి చేయడం ద్వారా దేశ శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం అత్యంత ముఖ్యం. ఈ సమగ్రమైన చర్యల ద్వారా భారతదేశం సుస్థిరమైన మరియు సమ్మిళిత వృద్ధిని సాధించగలదు.

ప్రపంచ వేదికపై తన శక్తిని, స్థానాన్ని మరింత దృఢపరుచుకోవడానికి భారతదేశం బహుముఖ వ్యూహాన్ని అనుసరించాలి. కేవలం దౌత్యపరమైన విజయాలు లేదా విదేశీ పర్యటనలతో సంతృప్తి చెందకుండా, దేశీయంగా నిరంతర సంస్కరణలను వేగవంతం చేయాలి. ఉత్పత్తి రంగానికి జీవం పోయడం, అత్యాధునిక మౌలిక సదు పాయాల కల్పనను సకాలంలో పూర్తి చేయడం, మరియు డిజిటల్ సాంకేతికతలో అగ్రగామిగా నిలబడడం అత్యంత కీలకం. దేశంలో అతిపెద్ద బలం అయిన యువ జనాభాకు పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా నైపుణ్యాన్ని అందించి, వారిని ప్రపంచ స్థాయి పోటీకి సన్నద్ధం చేయాలి. పాలనలో పారదర్శకతను పెంచడం, న్యాయ వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా వ్యాపార వాతావరణాన్ని మరింత మెరుగుపరచాలి. ఈఆర్థిక, సాంకేతిక, మరియు మానవ వనరుల అభివృద్ధిపై స్థిరం గా దృష్టి సారించడం ద్వారానే భారతదేశం సుస్థిరమైన, సమ్మిళిత వృద్ధిని సాధించి, ప్రపంచంలో తిరుగులేని శక్తిగా తన కీర్తిని శాశ్వతం చేసుకోగలదు.

# ఐక్యరాజ్య సమితి విస్తరణ భ్రమ

- 80 వ వార్షి కోత్సవం జరుపుకోబోతున్న ఐరాస
- అగ్రరాజ్యం అమెరికా కను సన్నలలోనే అడుగులేస్తున్న సమితి
- శా శ్వాత సభ్యత్వం ఐదు దేశాలకే పరిమితం
- కనుచూపు మేరలో కనిపించని భారత్ చేరిక
- పాక్ కు అవకాశం లేకున్న అమెరికాతో పైరవీలు




**కనుమ ఎల్లారెడ్డి**
**93915 23027**

ఇక కొద్ది రోజులలో ఐక్యరాజ్య సమితి 80 వ వార్షి కోత్సవం జరుపుకోబోతోంది. సమితిలో కీలకం భద్రతా మండలి. ఇందులో ఐదు దేశాలకే శా శ్వాత సభ్యత్వం ఉంది. భారత్ చేరిక కనుచూపు మేరలో కనిపించడం లేదు. దీని కంతా రాజకీయమే కారణం. అగ్రరాజ్యం అమెరికా కను సన్నలలోనే సమితి నడుస్తుంది అనేది నిర్వివాదాంశం. దేశాల మధ్య సఖ్యత లేకపోవడమే ప్రధాన కారణం. భారత్ చేరికను రష్యా స్వాగతిస్తుండగా చైనా అడ్డు పుల్ల వేస్తోంది. దీనికి పరోక్షంగా పాక్ కూడా భారత్ చేరికను సహించలేదు. పాక్ కు ఏలాగూ అవకాశం ఉండదు. అందుకే అమెరికా, చైనా లతో రాయభారం చేస్తుంది. ఇదంతా భారత్ కు తెలుసు. ఫ్రాన్స్ కూడా భారత్ ను భద్రతా మండలిలో చేర్చుకుంటే బలం పెరుగుతుంది అనే ఆలోచనలో ఉంది. ఒక వేళ ఫ్రాన్స్, రష్యా భారత్ చేరికను అంగీకరిస్తే చైనా ఖచ్చితంగా ' వీటో ' చేస్తుంది. అమెరికాకు కు కూడా భారత్ చేరితే బలమైన ఆర్థిక శక్తిగా బలపడుతుందనే భయం. అందుకే అది కూడా వీటో చేస్తుంది. ఎటొచ్చి రష్యా, ఫ్రాన్స్ నచ్చజెప్పిన చైనా, అమెరికాలు సమ్మ తించవు. నేను నోబెల్ బహుమతికి అర్హున్ని అని ప్రకటించుకునే అమెరికా అధ్యక్షుడు ముందు సమితిని సంస్కరించాలి. ఎన్నో ఏళ్ళ నుంచి ఐదు దేశాల నుంచి మరో కనీసం 4,లేక 5 దేశాలైన భద్రతా మండలి లో ఉండాలి. పది శాశ్వాత దేశాలు ఉంటే భద్రతా మండలి పటిష్టంగా ఉంటుంది. భారత్ లేకుండా మిగతా దేశాలను ఊహించలేము. భద్రతా మండలిలో భారత్ చేరిక అటు చైనా ఇటు అమెరికా మధ్యలో పాక్ ఆటలు ఆడుతున్నాయి. భారత్ కు అన్ని హంగులు ఉన్నాయి. అయితే భద్రతా మండలిలో భారత్ పెత్త నం ఉంటుందని., కొన్ని అంశాల పైన ఎకాభి ప్రాయం కుదరక పోవచ్చని చైనా, అమెరికా ల భయం. బ్రిటన్ కొన్ని విషయాలలో అమెరికా చెప్పినట్లే చేస్తుంది. అయితే ఆచి తూచి వ్యవహరిస్తుంది. ఒక దశలో భద్రతా మండలి లో అన్ని దేశాలు ఒప్పుకున్న చైనా మాత్రం ముబావంగా ఉంటుంది. ఎందుకంటే ఆసియా లో దాని ప్రభావం సన్న గిల్లవచ్చు. పైగా పాక్ , చైనా కు పూర్తి మద్దతు ఇస్తుంది. పాక్, చైనా లతో భారత్ యుద్ధం చేసింది కనుక చైనా, పాక్ నే నమ్ముతుంది. బంగ్లాదేశ్ ఆవిర్భావానికి భారతే కారణం అనే విష ప్రచారం పాక్ చేస్తుంది. మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో భారత్ తన సేనలను మొహరించి పి. ఒ. కే ను హస్తగతం చేసుకోవాలి అనే మిషలో ఉందని పాక్ అబద్దాలు చెప్పవచ్చు. అందుకే అనేక శిఖరాగ్ర సమావేశాలలో పాక్, భారత్ ను దోషిగా చూపి భంగ పడింది. పాక్ ను ప్రపంచ దేశాలు ఏవి నమ్మవు. ఒక్క ఇస్లామిక్ రాజ్యాలు దాని పంచన చేరవచ్చు. ఇటీవల పహాల్గం దాడిలో పాక్ పాత్ర ఉంది అనేది నగ్న సత్యం. అమాయకు లైనా పర్యాటకులను కాల్చి చంపడం లో ఔచిత్యం ఏమిటీ? ఇందులో పాక్ హస్తం ఉంది అనేది చాలా దేశాలు గుర్తించాయి. పహాల్గం దాడిలో పాక్ చెందిన అనేక విమానాలు దెబ్బ తిన్నాయి. ఉగ్ర శిబి రాలను భారత్ నేల మట్టం చేసింది. పాక్ ను కోలుకోలేని దెబ్బ తీసింది. అందుకే భద్రతా మండలిలో భారత్ చేరితే తమ ఉనికికే ప్రమాదమని అది పై రవీలు చేస్తుంది. ఇరుగు పొరుగు దేశాలైన భారత్, పాక్ సఖ్యత పెంచుకోవాలి. మంచి స్నేహాభావం అలవర్చు కోవాలి. ప్రస్తుత పరిస్థితులలో ఇవి రెండు సఖ్యత పొందడం అనేది కలలోని మాట. భారత్ ను అస్థిర పరచాలని పాక్ చాలా కలలు కంటుంది. కాని సమర్ధ ప్రధాని ఉండటం తో దాని ప్రణాళికలు ఏవి నెరవేరవు. అందుకే భారత్ భద్రతా మండలిలో చేరితే పాక్ సహించలేదు. భారత్ ను అడ్డ కోవాలని అది ఏ దేశం నైనా కొరవచ్చు. పాక్ చెప్పే కల్ల బొల్లి మాటలు వలన అది దేశాల మద్దతు సంపాదించవచ్చు. భారత్, పాక్ ను ఏరి పారేసిన దానికి బుద్ధి రాకపోవడం శోచనీయం. పాక్ కుటిల యత్నాలను భారత్ సమర్ధ వంతంగా తిప్పి కొడుతుంది. ఇది ఇలా ఉండగా సమితి లోని భద్రతా మండలిలో భారత్ ప్రవేశం ఒక దశలో ఐదు సభ్య దేశాలు సరే అన్నా పాక్ హుటాహుటిన చైనా పంచన కాని, అమెరికా పంచన కాని చేరి అడ్డుకుంటుంది.

భారత్, భద్రతా మండలిలో చేరాలి అంటే ముందు 'వీటో ' పవర్ రద్దు కావాలి. వీటో రద్దుకు సభ్య దేశాలు అంగీకరించాలి. భారత్ చేరిన తరువాత 'వీటో' పవర్ ను పునరుద్ధరించు కోవచ్చు. కాని ఈ సూచన ఏ దేశం పాటించదు. అక్టోబర్ 24 న ఐక్యరాజ్య సమితి ఆవిర్భావం సందర్భంగా ఆరవ దేశం గా భారత్ చేరుతుందేమో చూడాలి. ఆ రోజు భారత్ కు అన్ని హంగులు ఉన్నాయని నాయకుల ఊక దంపుడు ఉపన్యాసా లతో ఉంటుంది. కాని ఆచరణలో అది సాధ్యం కాదు. మనం మాత్రం కోరుకుంటాం కాని భారత్ చేరిక ఒక భ్రమ అనే విషయం భారతీయులందరికి తెలుసు.

## పెరుగుతున్న నేరాలు అరికట్టాలి

జాతీయ నేర గణాంకాల నివేదిక ని 2023 సంవత్సరానికి గానూ భారత ప్రభుత్వం విడుదల చేసింది.ఆ అధికారిక గణాంకాలు వివిధ నేరాల పెరుగుదలను సూచిస్తోంది.అందులో ముఖ్యంగా గిరిజనుల పై జరిగిన నేరాల్లో,అంతకు ముందు ఏడాది కన్నా,28 శాతం పెరుగుదల కనబడడం తీవ్ర ఆందోళనకరం. మణిపూర్ మొదటి స్థానం లో నిలవగా,మధ్య ప్రదేశ్ రెండో స్థానం పొందిన ఈ తరహా నేరాలు మిగతా రాష్ట్రాల్లో కూడా గణనీయంగానే నమోదైనాయి.పిల్లల పట్ల జరిగిన వాటిలో తొమ్మిది శాతం పెరుగుదల,మహిళల పట్ల కూడా పెరుగుదలనే చూపిస్తున్నాయి. సైబర్ నేరాలయితే మరింత దూకుడుగా ఉన్నాయి.సాధారణం గా జరిగిన నేరాలన్నీ నమోదు కావు. పోలీసు స్టేషన్ దృష్టికి రానివి,నమోదు కానివి అధికంగానే ఉంటాయి.అధికారిక లెక్కలు పరిస్థితిని పైపైన చూపిస్తాయి.అసలు సమస్య ఇంకా తీవ్రంగానే ఉంటుంది.అసలు ఒక నేరం నమోదు కావడం అన్నది కొంత బాధితుల్లో అవగాహన,కొంత అధికారుల్లో పెరిగిన బాధ్యత ను చూపిస్తున్నా,ఇలా గణాంకాలు పెరుగుతూ రావడం అన్నది నేరాలు జరగడానికి,వృద్ధి చెందడానికి ఊతమిస్తున్న వ్యవస్థలో లోపాల్ని ఎత్తి చూపిస్తుంది.ఆ వ్యవస్థ ను గాడిలో పెట్టుకోడానికి నివేదికలు ఉపయోగపడాలి. కఠిన చట్టాలు మాత్రమే సమస్యకు పరిష్కారం చూపలేవు.అమలు చేసే యంత్రాంగం సమర్థత,చురుకుదనం,జవాబుదారీతనం పెంచేలా పరిస్థితులు కల్పించాలి.ప్రజల్లో అవగాహన పెంచాలి.కేసు నమోదు, దర్యాప్తు మొదలుకొని విచారణ,అంతిమ తీర్పు లు శీఘ్రంగా జరగాలి. నేర నియంత్రణ,అదుపులకు ఇతర దేశాలు అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతుల్ని,ఆధునిక సాంకేతికత ను అధ్యయనం చేసి దేశంలో అమలు పరచాలి.నేర రహిత సమాజం దిశగా గట్టి ప్రయత్నాలు చేస్తే,కనీసం నేరాల పెరుగుదలలో కట్టడి సాధ్యమౌతుంది.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ., 9440836931.

# హైదరాబాద్‌లో జ్యువెల్లరీ వరల్డ్ ఎగ్జిబిషన్ ఆరంభం



హైదరాబాద్ తాజ్ కృష్ణాలో జ్యువెల్లరీ వరల్డ్ ఎగ్జిబిషన్ అట్టహాసంగా ప్రారంభమైంది. అక్టోబర్ 3 నుండి 5, 2025 వరకు మూడు రోజులపాటు జరగనున్న ఈ ప్రదర్శనలో, సంప్రదాయ పాల్కీ, కుందన్ నగల నుంచి ఆధునిక డైమండ్, గోల్డ్ డిజైన్ల వరకు అనేక రకాల నగలు ప్రదర్శించబడ్డాయి. ప్రారంభ కార్యక్రమానికి ఎసిఎం.వై. (శ్రీలత గారు (జాయింట్ కమిషనర్, జీఎస్టీ), శ్రీ మొహమ్మద్ ఖలీకుర్ రెహమాన్ (ఎబీసీ ప్రతినిధి), శైలజా రెడ్డి, అతు గౌర్ (ఫుల్యూరీ లేడీస్ వింగ్ అధ్యక్షురాలు) ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ ప్రదర్శన భారతదేశంలోని ప్రముఖ నగల బ్రాండ్లు, కళాకారులు, డిజైనర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు అందరికీ ప్రవేశం ఉంది. వివాహానికోసం నగలు చూస్తున్న వారు, నగల ప్రియులు, ఇండస్ట్రీ నిపుణులందరికీ ఇది ఒక అద్భుత అవకాశంగా నిలుస్తోంది. హైదరాబాద్ నగలపై ప్రేమను, విలాసవంతమైన అభిరుచిని ఈ ప్రదర్శన మళ్లీ ఒకసారి రుజువు చేసింది అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో జె.కె.జె. జ్యువెల్లర్స్ (జైపూర్), డి జ్యువెల్లరీ ప్యాలెస్ (సూరత్), ఒయిస్టర్ మంగత్రాయ్ (హైదరాబాద్), బాహుబలి జెమ్స్ %ఓ% జ్యువెల్స్ (జైపూర్), గోయెమ్ జ్యువెల్లర్స్ (ముంబై), సహస్ర జ్యువెల్లర్ (విశాఖ) వంటి పలు ప్రఖ్యాత సంస్థలు పాల్గొంటున్నాయి. నగల కళను, సంప్రదాయాన్ని ఆధునిక డిజైన్లతో మిళితం చేస్తూ, ఈ ప్రదర్శన హైదరాబాద్ నగల ప్రియులకు మరపురాని అనుభూతిని అందిస్తోంది. ఈ ప్రదర్శనలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నగల తయారీదారులు, కళాకారులు తమ ప్రత్యేక డిజైన్లతో సందర్శకులను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పోల్కీ, కుందన్, జాదౌ, టెంపుల్ వర్క్ వంటి సంప్రదాయ నగలతో పాటు, డైమండ్, ఎమెరాల్డ్, సాఫైర్ వంటి రత్నాలతో తయారైన ఆధునిక నగల కలెక్షన్లు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వివాహ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని నూతన మోడల్స్, బ్రైడల్ కలెక్షన్లను ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నారు. ప్రతి నగలో కళాత్మకత, నైపుణ్యం, విలువను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశారు.

## హైదరాబాద్‌లో ది హార్ట్‌ఫోర్డ్ టెక్నాలజీ కేంద్ర ఆరంభం



అమెరికన్ బీమా సంస్థ ది హార్ట్‌ఫోర్డ్, హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆధునిక ఇండియా టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించింది. కృత్రిమ మేథ, డిజిటల్ ఆవిష్కరణల్లో ముందుండే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కేంద్రం, ఉద్యోగుల సహకారంతో భవిష్యత్ బీమా పరిష్కారాలను అభివృద్ధి చేయనుంది. కల్యాణి ట్రైడెంట్‌లో ఉన్న ఈ సెంటర్‌లో ఆధునిక వర్క్‌స్టేషన్లు, శిక్షణా సదుపాయాలు, సంస్థ 200 ఏళ్ల వారసత్వాన్ని ప్రతిబింబించే హిస్టరీ వాల్ ఉన్నాయి. హైదరాబాద్‌కి ఉన్న టెక్నాలజీ నైపుణ్యం, వైవిధ్యం, నవకల్పనల వాతావరణం వంటి అంశాల ఆధారంగా ఈ నగరాన్ని ఎంపిక చేసినట్లు సంస్థ ప్రకటించింది. అమెరికాలోని ఇతర టెక్ సెంటర్లకు అనుబంధంగా పనిచేసే ఈ కేంద్రం, సంస్థ యొక్క గ్లోబల్ వ్యూహంలో కీలక పాత్ర పోషించనుంది.

### అమెజాన్ పే "పేమెంట్స్ కా ఎ నుండి జెడ్ " తో ఏకీకృత చెల్లింపుల అనుభవం




అమెజాన్ పే అక్టోబర్ 1, 2025న "పేమెంట్స్ కా ఎ నుండి జెడ్" పేరుతో ఒక సరికొత్త చెల్లింపుల ప్లాట్‌ఫార్మ్‌ను ప్రవేశపెట్టింది. దీనివల్ల యూపీఐ, క్రెడిట్/డెబిట్ కార్డులు, అమెజాన్ పే బ్యాలెన్స్, పే లేటర్ వంటి అన్ని చెల్లింపుల మార్గాలు ఒకే చోట లభిస్తాయి. వినియోగదారులకు అందుబాటులో ఉండే ఈ సమగ్ర ఇంటర్‌ఫేస్ ద్వారా బిల్లులు, సబ్‌స్క్రిప్షన్లు, ఇన్సూరెన్స్ వంటి అన్ని సేవల కోసం — డ్యాష్‌బోర్డ్, రిమైండర్లు, ఆటో–పే సదుపాయాలతో సమర్థవంతమైన నిర్వహణ సాధ్యమవుతుంది. వినియోగదారుల ఖర్చుల నమూనాల ఆధారంగా వ్యక్తిగతీకరించిన రివార్డ్స్, ఉత్తమ ఆఫర్లు సూచించే స్మార్ట్ రికమెండేషన్లు, వాలెట్ యూపీఐ చెల్లింపులకు వేగవంతమైన పరిష్కారంగా నిలుస్తున్నాయి. అమెజాన్ డాష్‌బోర్డ్‌లో 'వాలెట్' ఐకాన్ ద్వారా లేదా హెూమ్‌పేజీ టాప్ నుంచి ఈ సేవను ఉపయోగించవచ్చు. ఈ అప్లికేషన్‌తో అమెజాన్ పే భారతదేశపు అత్యంత సంపూర్ణమైన చెల్లింపుల పరిష్కారంగా మారింది.

## వేదంగ్, ఖుషీతో యారో బ్రాండ్‌కి కొత్త యుగం ఆరంభం



170 ఏళ్ల వారసత్వం కలిగిన ప్రముఖ ప్రీమియం బ్రాండ్ యారో, యువ నటులు వేదంగ్ రైనా మరియు ఖుషీ కపూర్‌ను తమ తాజా బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించింది. ఆధునికతను అంగీకరిస్తూ స్టైల్‌కు ప్రాధాన్యం ఇస్తున్న నూతన తరం కోసం, ఈ భాగస్వామ్యం కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తోంది. వేదంగ్ ఆత్మవిశ్వాసం, డైనమిజంతో యారో మేన్స్‌ను ప్రతినిధిస్తే, ఖుషీ ఆధునిక దృక్పథంతో బ్రాండ్‌కు చక్కటి లావణ్యాన్ని జోడిస్తోంది. "టైలర్డ్ ఫర్ ది గుడ్ లైఫ్" అనే ప్రచారంలో వీరిద్దరూ న్యూయార్క్ నేపథ్యంలో కనిపించనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా యారో తన సంప్రదాయ శైలిని పాటిస్తూ, సమకాలీన వినియోగదారులతో మరింత దగ్గరవ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

## వేమగల్‌లో తయారయ్యే దేశీ హెచ్125 హెలికాప్టర్



టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ మరియు ఎయిర్‌బస్ కలిసి కర్ణాటకలోని వేమగల్‌లో ప్రైవేట్ రంగంలో భారతదేశపు తొలి హెలికాప్టర్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో హెచ్125 హెలికాప్టర్లు తయారవుతాయి. ఈ "మేడ్ ఇన్ ఇండియా" హెలికాప్టర్ సివిల్, పారా-పబ్లిక్, రక్షణ రంగాల్లో వినియోగించబడేలా రూపొందించబడుతుంది. 2027లో తొలి హెలికాప్టర్ డెలివరీ లక్ష్యంగా పెట్టుకొని, దేశీయ అవసరాలతో పాటు దక్షిణాసియా మార్కెట్‌కు ఎగుమతులు చేయనున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా, అత్యవసర వైద్య సేవలు, విపత్తు సహాయం, పర్యాటకం, భద్రత రంగాల్లో వినియోగం పెరిగే అవకాశం ఉంది. మిలిటరీ అవసరాల కోసం హెచ్125ఎం వెర్షన్‌ను స్వదేశీ భాగాలతో తయారు చేయడం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి కూడా ఇది తోడ్పడనుంది.

## హైటెక్ సిటీలో హెచ్‌ఎస్‌బీసీ ఇండియా కొత్తశాఖ ప్రారంభం



హైదరాబాద్ : హెచ్‌ఎస్‌బీసీ ఇండియా తన కొత్త కార్యాలయాన్ని హైదరాబాద్ హైటెక్ సిటీలో ప్రారంభించింది. దేశంలోని అత్యంత డైనమిక్ ఆర్థిక కేంద్రాల్లో ఒకటైన ఈ ప్రాంతానికి పూర్తిస్థాయిలో మార్చి, తన ఉనికిని బలోపేతం చేసుకుంది. రాజ్‌భవన్ రోడ్‌లో ఇంతకాలంగా ఉన్న శాఖను 5,600 చదరపు అడుగుల విస్తీర్ణంలోని హైటెక్ సిటీ కార్యాలయానికి మార్చి విస్తృతమైన నిర్ణయం తీసుకుంది. సాంకేతిక, ప్రభావవంతమైన, అంతర్జాతీయంగా సంబంధాలున్న ప్రజల విభిన్న ఆర్థిక అవసరాలు తీర్చేందుకు అనుగుణంగా ఈ కొత్త బ్రాంచి డిజైన్ చేశారు. ఇందులో వారికి సమగ్రసేవలు లభిస్తాయి. అన్ని పరిష్కారాలు, ప్రత్యేక రిలేషన్‌షిప్ మేనేజర్లు, అంతర్జాతీయ ప్రైవేట్‌బ్యాంకింగ్ నైపుణ్యం, హెచ్‌ఎస్‌బీసీ వారి విస్తృత అంతర్జాతీయ నెట్‌వర్క్ యాక్సెస్.. ఇవన్నీ లభిస్తాయి. వాణిజ్య బ్యాంకింగ్, అంతర్జాతీయ బ్యాంకింగ్, మార్కెట్ల సామర్థ్యాలను కూడా ఈ బ్రాంచి అందిస్తుంది. ఈ సందర్భంగా హెచ్‌ఎస్‌బీసీ ఇండియా ఇంటర్నేషనల్ వెల్త్, ప్రీమియర్ బ్యాంకింగ్ విభాగాధిపతి సందీప్ బాత్రా మాట్లాడుతూ, "ఆవిష్కరణలు దేశంలో సంపదను సృష్టిస్తున్నాయి. హెచ్‌ఎస్‌బీసీని కీలక మార్కెట్లకు విస్తరించడం ద్వారా ఈ వృద్ధి మార్గంలో ఇప్పుడు మేం కట్టుబడి ఉన్నాం. మా అత్యాధునిక బ్రాంచికి హైటెక్ సిటీ అద్భుతమైన ప్రాంతం. ఇది హెచ్‌ఎస్‌బీసీ అంతర్జాతీయ స్థాయి అవార్డు, అంతర్జాతీయ నెట్‌వర్క్, వ్యక్తిగత సేవలను కలిపి ఇస్తుంది. అన్నారు.

## సెప్టెంబరులో ఎంజీ వాహనాలు అమ్మకాల్లో 34% వృద్ధి



జెఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా సెప్టెంబర్ 2025లో 6728 వాహనాలను విక్రయించి గత ఏడాది ఇదే నెలతో పోల్చితే 34 శాతం వృద్ధిని సాధించింది. ఈ వృద్ధికి నవరాత్రి పండుగల సీజన్, జీఎస్టీ తగ్గింపు ప్రధాన కారణాలు కాగా, ఐస్ మరియు ఇవి మోడళ్లకు మంచి స్పందన లభించింది. కామెట్ కార్ చరిత్రలో అత్యధిక అమ్మకాలు నమోదవగా, విండ్సర్ మోడల్ తన లాంచ్ తరువాత అత్యధిక డిమాండ్‌ను నమోదు చేసింది. ఎంజి సెలెక్ట్ బ్రాండ్ దేశంలోని లగ్జరీ ఎలక్ట్రిక్ వాహన విభాగంలో రెండో స్థానానికి చేరింది. ఇటీవల జీఎస్టీ తగ్గింపుతో ఖాతాదారులకు ₹54,000 నుండి ₹3,50,000 వరకు లాభాలు లభించాయి.

### దేశవ్యాప్తంగా బీమా అవగాహనకు హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో మైలురాయి




హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో నిర్వహించిన పదవ బీమా క్విజ్ జూనియర్ దేశవ్యాప్తంగా ది 3600 పాఠశాలలకు చేరుకొని ఒక విశిష్ట మైలురాయిని నమోదు చేసింది. దేశంలోని 560 నగరాలకు ఈ క్విజ్ విస్తరించగా, 20% విద్యార్థులు స్థానిక భాషా మాధ్యమ పాఠశాలల నుండి పాల్గొనడం గమనార్హం. విజేతలుగా వారణాసికి చెందిన హృష్ణాంత్ సింగ్, సూర్యాంశ్ మిశ్రా నిలిచారు. గ్రాండ్ ఫినాలేలో జైపూర్, వడోదర, భువనేశ్వర్, హైదరాబాద్, నామక్కల్ నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇది కేవలం పోటీ కాదు, దేశవ్యాప్తంగా బీమా అవగాహనను పెంచే ఉద్యమంగా మారింది. 2016లో 18 పాఠశాలలతో ప్రారంభమైన ఈ ప్రయాణం 10 సంవత్సరాలలో 25 లక్షల మందిని చేరుకుంది. పది లక్షల కంటే తక్కువ జనాభా గల పట్టణాల నుండి 42% పాఠశాలలు పాల్గొనగా, ప్రభుత్వ మరియు స్థానిక మాధ్యమ పాఠశాలల శాతం కూడా గణనీయంగా ఉంది. ఇది నగదు బహుమతులతో పాటు విద్యార్థులకు రాష్ట్రపతి భవన్ విహారయాత్రలాంటి ప్రత్యేక అనుభవాన్ని కలిగించింది.

# లాభాల్లో ముగిసిన సూచీలు

**డాలరుతో రూపాయి మారకం విలువ 88.79 -సెన్సెక్స్ 223.86 పాయింట్లు నిఫ్టీ 57.95 పాయింట్ల లాభం**



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. ఆఖరి గంటలో కొనుగోళ్ల మద్దతుతో వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల ధోరణి, తాజా ఎంపీసీ భేటీలో వడ్డీ రేట్లు స్థిరంగా ఉంచినప్పటికీ.. ముమ్ముందు తగ్గిస్తామని ఆర్‌బీఐ సంకేతాలు ఇవ్వడం కలిసొచ్చింది. దీంతో నిఫ్టీ మరోసారి 24,900 స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 80,684.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,983.31) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,649.57– 81,251.99 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 223.86 పాయింట్ల లాభంతో 81,207.17 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 57.95 పాయింట్ల లాభంతో 24,894.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.79గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.49 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,863.37 వద్ద ట్రేడవుతోంది.

## కేటీఎం ట్రైకలర్ మోటార్స్‌పోర్ట్స్‌కు నామావళి భాగస్వామ్యం



భారతీయ సూపర్‌క్రాస్ రేసింగ్ లీగ్ (ఐ.ఎస్.ఆర్.ఎల్.) సీజన్ 2లో, ప్రఖ్యాత అంతర్జాతీయ మోటార్‌సైకిల్ బ్రాండ్ కేటీఎం, ట్రైకలర్ మోటార్స్‌పోర్ట్స్‌తో కీలక భాగస్వామ్యం ఏర్పరచుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, కేటీఎం ఇప్పుడు ట్రైకలర్ మోటార్స్‌పోర్ట్స్ జట్టు యొక్క అధికారిక నామావళి భాగస్వామి మరియు ద్విచక్ర వాహన భాగస్వామిగా మారింది. ఈ భాగస్వామ్యంతో జట్టు పేరు కేటీఎం ట్రైకలర్ మోటార్స్‌పోర్ట్స్ గా మారింది.
భారత మోటార్ స్పోర్ట్స్ చరిత్రలో ఇది తొలిసారి ఒక అంతర్జాతీయ బ్రాండ్ నామ హక్కులను సొంతం చేసుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా కేటీఎం తన గ్లోబల్ అనుభవాన్ని భారతదేశానికి తీసుకువచ్చింది. మోటోక్రాస్, సూపర్‌క్రాస్ వంటి విభాగాల్లో అనేక ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్స్‌ను గెలిచిన కేటీఎం, ఇప్పుడు భారతీయ యువ రైడర్లకు ప్రేరణగా నిలవనుంది.
కేటీఎం సంస్థ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం మోటార్‌స్పోర్ట్స్‌ను దేశవ్యాప్తంగా మరింత పాపులర్ చేయడమే లక్ష్యంగా ఉందని పేర్కొంది. ఐ.ఎస్.ఆర్.ఎల్. సీజన్ 2 అక్టోబర్ 26న పుణెలో ప్రారంభమవుతుంది. తదుపరి రేసులు డిసెంబర్ 7న హైదరాబాద్‌లో, డిసెంబర్ 21న తుదిరేసుతో ముగియనున్నాయి.
బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతున్న ఈ లీగ్, గత సీజన్‌లో 20 మిలియన్లకు పైగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.
ఈ ఏడాది మరింత గ్రాండ్‌గా, ప్రస్తుత భాగస్వామ్యాలతో, సూపర్‌క్లాస్ ఆటగాళ్లతో ఆసక్తికరంగా సాగనుంది.

## ఏఐ ఆధారిత బోన్బ్లాక్ టెక్నాలజీస్ ఐపీవోకు సెబీ అనుమతి కోరింది

చెన్నై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న బోన్బ్లాక్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ కంపెనీగా, తన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా రెడ్ హేరింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. కంపెనీ ఈ ఐపీవో ద్వారా రూ. 230 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయనున్నది. అదనంగా, బోన్బ్లాక్ ఇంక్ ద్వారా 3 కోట్ల షేర్లను ఆఫ్స్ రూపంలో విక్రయించనున్నారు. 2020లో స్థాపించబడిన బోన్బ్లాక్ టెక్నాలజీస్, ఏఐ, మెషిన్ లెర్నింగ్, బ్లాక్‌చెయిన్, ఐఓటీ వంటి ఆధునిక సాంకేతికతలను ఒకే వేదికలో సమీకరిస్తూ, ఏఐ ఆధారిత సాస్ పరిష్కారాలు, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సేవలు, మరియు ఇంటెలిజెంట్ డేటా సొల్యూషన్స్‌ను అందిస్తోంది. కంపెనీ బిజినెస్–టు–బిజినెస్ (బి2బి), బిజినెస్–టు–గవర్నమెంట్ (బి2జి) విభాగాల్లో సేవలు అందిస్తూ, ప్రభుత్వాలు మరియు ప్రైవేట్ రంగ సంస్థలకూ స్కేలబుల్ ఏఐ పరిష్కారాలను అందిస్తోంది. 2023 నుండి 2025 వరకు కంపెనీ ఆదాయ వృద్ధి రేటు 128.42% సీఏజీఆర్ గా ఉండగా, 2025 ఆర్థిక సంవత్సరానికి ప్యాట్ మార్జిన్ 32.31%, ఇబిఐటిడిఏ మార్జిన్ 43.59%, లిలిరో 68.67%లిలిగా నమోదైంది. హ్యాపియెస్ట్ మైండ్స్, న్యూజెన్ సాఫ్ట్‌వేర్, సాక్‌సాఫ్ట్ వంటి కంపెనీలు దీని జాబితాలోని సమానత కలిగిన సంస్థలుగా డిఆర్‌హెచ్‌పిలో పేర్కొన్నాయి. ఐపీవోకి పాంటోమాత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏకైక లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

## బెస్ట్ ఫిన్టెక్ ఇన్సూరెన్స్' అవార్డుతో డిజిట్ ఇన్సూరెన్స్‌కు గౌరవం



ముంబయిలో జరిగిన ఎఫ్‌ఈ బెస్ట్ బ్యాంక్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో, గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ (డిజిట్ ఇన్సూరెన్స్) సంస్థకు 'బెస్ట్ ఫిన్టెక్ ఇన్సూరెన్స్ అవార్డు' లభించింది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆధ్వర్యంలో డిజిట్ ఎండీ మరియు సీఈఓ జస్లీన్ కోహ్లీకి ఈ అవార్డు ప్రదానం చేశారు.
ఈ సందర్భంగా జస్లీన్ కోహ్లీ మాట్లాడుతూ, "ఇది మా సాంకేతిక ఆధారిత వినూత్నతపై నిరంతర దృష్టికి లభించిన గుర్తింపు. పారదర్శకత, వేగం, నమ్మకంతో కూడిన సేవలను అందించడమే మా లక్ష్యం. ఈ అవార్డు మాకు మరింత ప్రేరణనిస్తుందీ," అని తెలిపారు. డిజిట్ ఇన్సూరెన్స్ 2017లో ప్రారంభమై, పేపర్‌లెస్, డిజిటల్–ఫస్ట్, ఏఐ ఆధారిత సేవలతో దేశవ్యాప్తంగా 7 కోట్ల మంది కస్టమర్లకు సేవలందించింది.
ఇది డిజిట్‌కు ఎఫ్‌ఈ అవార్డ్స్‌లో రెండవ విజయం, 2022లోనూ ఫిన్టెక్ విభాగంలో గెలిచింది. అలాగే, 2024లో ఆసియా ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ అవార్డ్స్‌లో "జెనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ది ఇయర్"గా కూడా గుర్తింపు పొందింది. 2021లో యూనికార్న్‌గా మారిన డిజిట్, 2024లో ఇండియన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లపై లిస్ట్ అయిన రెండవ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీగా నిలిచింది. ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన ఈ అవార్డులు, ఈవై జ్ఞాన భాగస్వామిగా ఉండి, ఆర్బీఐ గణాంకాలు మరియు పాలన ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

## పిచ్ టు గెట్ రిచ్‌తో భారత ఫ్యాషన్ రంగానికి కొత్త ఉత్సాహం



జియో హాట్‌స్టార్‌లో అక్టోబర్ 20న ప్రీమియర్ కాబోతున్న "పిచ్ టు గెట్ రిచ్", ఫ్యాషన్, వ్యాపారం, గ్లామర్ ప్రపంచాలను కలిపే నూతన రియాలిటీ షోగా దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ఫ్యాషన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఫండ్ (ఎఫ్‌ఈఎఫ్) మరియు ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా రూపొందించిన ఈ సిరీస్‌కు రూ. 40 కోట్ల పెట్టుబడి ఫండ్ అందుబాటులో ఉంది. ఫ్యాషన్ రంగంలోకి అడుగుపెడుతున్న యువ ప్రతిభావంతుల కోసం ఇది ఒక అద్వితీయ వేదికగా నిలవనుంది.
ఈ షోలో 14 మంది ఫ్యాషన్ స్టార్టప్ వ్యవస్థాపకులు తమ ఐడియాలను ప్రముఖులకు ముందుంచి, వ్యాపార సవాళ్లను ఎదుర్కొని నిధులు, మార్గదర్శకత కోసం పోటీపడతారు. నటుడు అక్షయ్ కుమార్, దర్శకుడు కరణ్ జోహార్, ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా, నటి మలైకా అరోరా వంటి సెలబ్రిటీలు మెంటర్లుగా, న్యాయనిర్ణేతలుగా, పెట్టుబడిదారులుగా హాజరవుతారు. వారికి తోడుగా నవీన్ జిందాల్, రవి జైపూరియా, గౌరవ్ దాల్మియా తదితర ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా భాగస్వాములవుతారు.
ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ సీఈఓ అపూర్వ మెహతా మాట్లాడుతూ "ఇది కేవలం షో కాదు, భారత ఫ్యాషన్ స్టార్టప్‌లకు ప్రపంచ స్థాయి వేదిక" అని పేర్కొన్నారు. ఫ్యాషన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఫండ్ స్థాపకుడు సంజయ్ నిగమ్ మాట్లాడుతూ, "మేక్ ఇన్ ఇండియా లక్ష్యంతో ఈ షో రూపుదిద్దుకుంది. ఇది వినోదంతో పాటు యువతకు స్ఫూర్తిగా నిలుస్తుంది" అన్నారు. పిచ్ టు గెట్ రిచ్ దేశీయ ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపునిచ్చే ఒక కీలక మైలురాయిగా మారనుంది.

## సిట్రోఎన్ న్యూ ఎయిర్‌క్రాస్ ఎక్స్ శ్రేణి ప్రారంభం



చెన్నైలో సిట్రోఎన్ ఇండియా తాజా ఎస్‌యూవీ న్యూ ఎయిర్‌క్రాస్ ఎక్స్ ను ప్రవేశపెట్టింది. ఇది సిట్రోఎన్ 2.0 వ్యూహంలోని కీలక భాగంగా "షిఫ్ట్ ఇంటు ద న్యూ" ఆవిష్కరణకు తోడ్పడుతుంది. ₹8.29 లక్షల ప్రారంభ ధరతో ఈ కారు స్టైల్, సౌకర్యం, భద్రత మరియు సాంకేతికత కలయికగా రూపొందించబడింది. ఇది 5 మరియు 7 సీటింగ్ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది, బహుళ రంగుల్లో వస్తుంది, మరియు ఇంటీరియర్స్ లో లెదరెట్ సీట్లు, చిక్ గోల్డ్ హైలైట్స్, డిఫ్యూజ్డ్ లైటింగ్ వంటి అనేక ఆకర్షణీయ ఫీచర్లను కలిగి ఉంది.
ఈ ఎస్‌యూవీలో "కారా" అనే మొట్టమొదటి మల్టీలింగ్వల్, స్మార్ట్ వాయిస్ అసిస్టెంట్‌ను పరిచయం చేశారు. ఇది 52 భారతీయ మరియు అంతర్జాతీయ భాషలు మాట్లాడగలదు, వాహన నియంత్రణ, వినోదం, భద్రత సేవలను మరింత సులభతరం చేస్తుంది. కారులో హాలో 360లీ కెమెరా, ట్రోపికూల్ వెంటిలేటెడ్ సీట్లు, అడ్వాన్స్‌డ్ సస్పెన్షన్ వంటి ఫీచర్లు ఉన్నాయి. బీఎన్‌క్యాప్ (బిఎన్‌సిఎపి)లో 5 స్టార్ భద్రతా రేటింగ్ పొందిన ఎయిర్‌క్రాస్ 5%ూ% భద్రతను నిరూపిస్తోంది. కుటుంబ అవసరాలకు అనుగుణంగా, హై గ్రౌండ్ క్లియరెన్స్, విశాలమైన కేబిన్, గొప్ప బూట్ స్పేస్, మరియు స్మార్ట్ స్టోరేజ్‌తో ఇది నగర రవాణా మరియు దీర్ఘ డ్రైవులకు అనువైనది. సిట్రోఎన్ బ్రాండ్ ఎల్లప్పుడూ అందరికి భిన్నంగా ఉండే వినూత్నతను ప్రతిబింబిస్తుంది. ఈ నూతన ఎయిర్‌క్రాస్ ఎక్స్ ఈ సిద్ధాంతానికి నూతన ప్రమాణంగా నిలుస్తుంది.

## దేశాన్ని విముక్తం చేసే నక్సలిజం నిర్మూలన పోరాటం



గత కొన్ని దశాబ్దాలుగా దేశాన్ని లోపలినుంచి దెబ్బతీసిన నక్సలిజాన్ని నిర్మూలించేందుకు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. 'భారత్ మంథన్–2025: నక్సలముక్త భారత్' సభలో అమిత్ షా స్పష్టం చేశారు ు నక్సలిజం వెనుక ఉన్న కారణం వెనుకబాటుతనమేమీ కాదు, గల్లంతైన లెఫ్ట్ వాద సిద్ధాంతాన్ని బలవంతంగా బ్రతికించాలన్న ప్రయత్నమే. ఆయుధాలు ధరించిన వారు గిరిజనుల పట్ల కాదు, కమ్యూనిస్టు భావజాలం పట్లనే విధేయత చూపుతున్నారని ఆయన అన్నారు. నక్సలిజం వల్లే వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందలేకపోతున్నాయని, కానీ కొందరు అజ్ఞానంగా వెనుకబాటుతనమే కారణమని ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదారి పడేస్తున్నారని ఆయన విమర్శించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక నక్సలిజానికి గట్టి కౌంటర్ ప్లాన్ అమలు చేసినట్టు వివరించారు. 2014 తర్వాత కేంద్రం ఆపరేషన్లను ఒకే దిశగా సమన్వయంతో, ఉక్కు పట్టు విధానంతో ముందుకు తీసుకెళ్లింది. ఆయుధాలు వదిలి సామాజిక ప్రధాన ధారలోకి వచ్చే వారికి అవకాశాలు ఇచ్చినప్పటికీ, నిర్దాక్షిణ్యంగా హింసకు పాల్పడే వారిపై భద్రతా దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. శా నాయకత్వంలో నక్సల్స్ ఆర్థిక మద్దతు, న్యాయ సహకారం, మరియు నగరాల్లో వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా కూల్చివేశారు. ఫలితంగా 2004–14 కాలానికి పోల్చితే 2014–24లో భద్రతా సిబ్బంది మరణాలు 73 శాతం, పౌరుల మృతి 74 శాతం తగ్గాయి. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో 2024 తర్వాత భారీ విజయాలు నమోదు అయ్యాయి. 2025లోనే 270 మంది నక్సల్స్ హతమయ్యారు, 680 అరెస్టయ్యారు, 1225 మంది లొంగిపోయారు. 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్' ద్వారా భారీ నక్సలైట్ శిబిరం ధ్వంసమైంది.

## సాత్విక వ్యవసాయ రంగంలో 'ఫామ్ పీస్' కొత్త అడుగు

ఫామ్ పీస్ లిమిటెడ్ అనే ఇంటిగ్రేటెడ్ కాంట్రాక్ట్ ఫార్మింగ్ సంస్థ, రూ.10 ముఖ విలువ కలిగిన 54,24,000 షేర్లతో బీఎస్ఈ ఎస్ఎంఈలో ప్రాథమిక షేర్ విక్రయానికి దరఖాస్తు చేసింది. ఈ సంస్థ గుజరాత్‌లోని 5,100 ఎకరాల్లో శాంతనా, ఫ్రైసోనా, లేడీ రోజెట్టా వంటి ప్రాసెసింగ్ గ్రేడ్ బంగాళదుంపలు పండిస్తూ, ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ తయారీ సంస్థలకు సరఫరా చేస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.79.24 కోట్ల ఆదాయంతో రూ.6.66 కోట్ల లాభాన్ని పొందింది. సంస్థ పూర్తిగా కొనుగోలు చేసే మోడల్‌ను అనుసరిస్తూ రైతులకు మద్దతు అందిస్తోంది. వ్యవసాయ చక్రాన్ని సమగ్రంగా నిర్వహిస్తూ, విత్తన ఎంపిక నుంచి కోత వరకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ, నీటి వినియోగాన్ని తగ్గించే డ్రిప్ ఇరిగేషన్, సోలార్ శక్తి వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. రైతులకు దీర్ఘకాలిక స్థిరతను అందించడమే లక్ష్యంగా ఈ సంస్థ వ్యవసాయ రంగాన్ని మారుస్తోంది.

## యాక్సిస్ బ్యాంక్ - ఫ్రీచార్జ్ గోల్డ్ యుపిఐ క్రెడిట్ ఆవిష్కరణ



యాక్సిస్ బ్యాంక్, ఫ్రీచార్జ్‌తో కలిసి భారతదేశంలో మొట్టమొదటి గోల్డ్–బ్యాక్డ్ క్రెడిట్‌ను యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా ప్రవేశపెట్టింది. ఈ క్రెడిట్ లైన్ బంగారాన్ని బలంగా నిలబెడుతూ, ఎంఎస్‌ఎంఈలు, స్వయం ఉపాధి పొందిన వ్యాపారులు మరియు గ్రామీణ వినియోగదారులకు తక్షణ ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని అందిస్తుంది. వినియోగించిన మొత్తం పై మాత్రమే వడ్డీ విధించబడుతుంది. ఫ్రీచార్జ్ యాప్ ద్వారా రియల్ టైమ్ చెల్లింపులు, తిరిగి చెల్లింపులు జరుగుతాయి. పూర్తి డిజిటల్ ప్రయాణంతో ఈ సేవకు బ్రాంచ్ సందర్శనల అవసరం ఉండదు. ఇది ఎన్‌పిసిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా సురక్షిత క్రెడిట్‌ను డిజిటల్ రూపంలో అందించేందుకు దేశవ్యాప్తంగా ఆర్థిక చేరికను ముందుకు తీసుకెళ్తోంది.

## ఆర్డీ ఇండస్ట్రీస్ ఐపీఓ - రూ. 320 కోట్ల విస్తరణ

2025 సెప్టెంబర్ 29న, ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తులు మరియు రీసైక్లింగ్‌లో నిపుణత కలిగిన ఆర్డీ ఇండస్ట్రీస్ లిమిటెడ్, తమ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ను సమర్పించింది. ఈ ఐపీఓ ద్వారా కంపెనీ తాజా షేర్ల జారీతో రూ. 320 కోట్ల వరకు నిధులు సమీకరించేందుకు ప్రణాళిక వేసింది. అలాగే, ఆఫర్ ఫర్ సేల్ (ఆఫ్స్)లో భాగంగా 3.76 కోట్ల వరకు షేర్లను విక్రయించనున్నారు. ఆర్డీ ఇండస్ట్రీస్ తాము తయారు చేసే లీడ్ అలాయ్‌లు, బ్యాటరీ రీసైక్లింగ్ పరికరాలు ప్రధానంగా ఎలక్ట్రిక్ వాహనాలు, ఆటోమొటివ్, కెమికల్స్ రంగాల్లో ఉపయోగపడతాయి. తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని తమ 7.61 ఎకరాల ప్లాంటులో వార్షికంగా 1,04,025 ఎంటీపీఏ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉన్నారు. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో కంపెనీ ఆదాయం 34% వృద్ధితో రూ. 462 కోట్ల నుంచి రూ. 742 కోట్లకు పెరిగింది, లాభం రూ. 8.9 కోట్ల నుంచి రూ. 33.2 కోట్లకు పెరిగింది. పాయింటోమత్ కాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ ఇష్యూకి ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.

### విశ్వరాజ్ ఎన్విరాన్మెంట్ ₹2,250 కోట్లు ఐపీఓకు డిఆర్‌హెచ్‌పి దాఖలు

నీటి నిర్వహణ, మురుగునీటి రీసైక్లింగ్, మరియు పునరుత్పాదక ఇంధన రంగాలలో కీలక పాత్ర పోషిస్తున్న విశ్వరాజ్ ఎన్విరాన్మెంట్ లిమిటెడ్ (వీఎల్), సెబీకి ₹2,250 కోట్ల విలువైన ఐపీఓ కోసం డీఆర్‌హెచ్‌పీని దాఖలు చేసింది. ఇందులో ₹1,250 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతోపాటు, ప్రమోటర్ కంపెనీ ప్రీమియర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ₹1,000 కోట్ల వరకు షేర్లను ఆఫ్స్ రూపంలో విక్రయించనుంది. ఐపీఓకి ముందు ₹250 కోట్ల విలువైన ప్రీ–ఐపీఓ రౌండ్ నిర్వహించే అవకాశముంది. కొత్తగా సమీకరించే నిధులను వీఎల్ అనుబంధ సంస్థల రుణాల చెల్లింపు (₹545 కోట్లు), మూడు కీలక నీటి, మురుగునీటి శుద్ధి, సోలార్ ప్రాజెక్టుల నిర్మాణం (మొత్తం ₹415 కోట్ల పైగా), మరియు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. వెల్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 నగరాల్లో 2,090 ఎమ్ఎల్‌డి నీటి శుద్ధి సామర్థ్యం కలిగిన 30 డబ్ల్యుటిపిలు, 60 ఎస్టీపీలు (1,706 ఎమ్ఎల్‌డి), 9,984 కిలోమీటర్ల పైప్‌లైన్ నెట్‌వర్క్ నిర్వహిస్తోంది. మున్సిపల్, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థలతో పాటు పరిశ్రమలతో విస్తృత క్లయింట్ బేస్ కలిగి ఉంది.

## ఏక్వస్ ఐపీఓ ద్వారా ₹720 కోట్లు సమీకరణ

ప్రెసిషన్ భాగాల తయారీలో ప్రముఖమైన ఏక్వస్ లిమిటెడ్, ఎయిరోస్పేస్ మరియు వినియోగోత్పత్తుల రంగాల్లో పని చేస్తూ, దేశంలో ప్రత్యేక ఆర్థిక మండలిలో పూర్తి స్థాయి సమాఖ్య ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఏకైక కంపెనీగా గుర్తింపు పొందింది. కంపెనీ రూ. 720 కోట్ల తాజా ఇష్యూతో పాటు, 3.17 కోట్ల ఈక్విటీ షేర్ల అమ్మకంతో ఐపీఓను చేపట్టనుంది. ఈ నిధులు రుణ చెల్లింపులు, యంత్రాల కొనుగోలు, అనుబంధ సంస్థల పెట్టుబడులు, వ్యూహాత్మక కొనుగోళ్లు మరియు ఇతర కార్పొరేట్ అవసరాల కోసం ఉపయోగించనున్నారు. బెలగావి, హుబ్బళి, కోప్పల్ వంటి ప్రాంతాల్లో ఉన్న తయారీ కేంద్రాలతో పాటు, అమెరికా, ఫ్రాన్స్‌లలోనూ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. బోయింగ్, ఎయిర్‌బస్, హస్బ్రో వంటి గ్లోబల్ క్లయింట్లకు సేవలందిస్తోంది. అనేక భాగస్వామ్యాలతో సంస్థ సాంకేతిక సామర్థ్యాన్ని పెంచుకొని, విస్తృతమైన ఉత్పత్తి శ్రేణిని కలిగి ఉంది.

## హాస్యాత్మకంగా ఉబర్ కొత్త ప్రచారంలో గంభీర్, అశ్విన్




భారతదేశంలో అగ్రగామి మొబిలిటీ సంస్థ ఉబర్, ఒక తాజా ప్రచారాన్ని ప్రారంభించింది, ఇందులో క్రికెట్ దిగ్గజాలు గౌతమ్ గంభీర్ మరియు రవిచంద్రన్ అశ్విన్ తమ గంభీర స్వభావానికి భిన్నంగా హాస్యాత్మకంగా కనిపిస్తున్నారు. ఈ ప్రచారం ద్వారా ఉబర్ ఆటో, బైక్ మరియు కారు రైడ్లు రోజువారీ ప్రయాణ బాధలను ఎలాంటి ఆపత్తుల లేకుండా సులభతరం చేస్తాయని హైలైట్ చేస్తోంది. ఈ ప్రచారంలోని వీడియోలు గంభీర్, అశ్విన్ ఉబర్ ప్రయాణాలను ఆనందంగా ఆస్వాదిస్తున్న విధానాన్ని చూపిస్తూ, "బాధాకరమైన ప్రయాణం ఒక్క రోజును నాశనం చేయగలదు" అనే వాస్తవాన్ని గుర్తుచేస్తాయి. ఉబర్ ప్రయాణాల వల్ల మారే మూడ్‌ను మెరుగ్గా చూపిస్తూ, వినియోగదారుల జీవితాల్లో సానుకూలతను తీసుకురావడమే లక్ష్యంగా ఉబర్ పనిచేస్తోంది. ఉబర్ మార్కెటింగ్ అధిపతి అమేయ వేలంకర్ ప్రకారం, యువ భారతీయుల కోసం బ్రాండ్‌ను మరింత హృదయానికి దగ్గరగా తీసుకెళ్లేలా హాస్యభరితమైన, కల్చర్–ఫస్ట్ ప్రచారాన్ని రూపొందించారు. స్థానిక భాషల్లో, ప్రాంతీయ పాప్ కల్చర్ సూచనలతో ఈ ప్రచారం దేశవ్యాప్తంగా విస్తృతంగా టీవీ, డిజిటల్, సోషియల్ మీడియా మరియు అవుట్‌డోర్ ప్లాట్‌ఫారమ్‌లలో లైవ్ అవుతోంది. ఇటీవలి కాలంలో ఉబర్ బైక్‌లు, ఆటోస్, కార్లు, బస్సులు, మాస్ ట్రాన్సిట్ వంటి అనేక ఎంపికలను అందిస్తూ, కోట్లు మందికి రోజువారీ ప్రయాణాల్లో నమ్మదగిన భాగస్వామిగా మారింది.

### కామ్టెల్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ ఐపీఓ కోసం డిఆర్‌హెచ్‌పి దాఖలు

కామ్టెల్ నెట్‌వర్క్స్ లిమిటెడ్, ముఖ్యంగా ఆయిల్ అండ్ గ్యాస్ మరియు విద్యుత్ రంగాలకు చెందిన కీలక జాతీయ మౌలిక వసతుల కోసం ఇంటిగ్రేటెడ్ టెలికమ్యూనికేషన్, భద్రత, సురక్షిత వ్యవస్థల రూపకల్పన, నిర్మాణం, అమలులో నిపుణత కలిగిన సంస్థ, తన ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ద్వారా నిధుల సేకరణ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఈ కంపెనీ రూపొందించే టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లు "డిజిటల్ నర్వస్ సిస్టమ్"లుగా పనిచేస్తూ, నిరంతర ఆపరేషన్లను, రియల్ టైమ్ డేటా మార్పిడిని మరియు సురక్షిత కనెక్టివిటీని నిర్ధారిస్తాయి. మార్చి 31, 2025 నాటికి కంపెనీ 19 దేశాల్లో 600 ప్రాజెక్టులు పూర్తి చేయగా, 400 మందికి పైగా కస్టమర్లకు సేవలందించింది. ఐటిఎస్ఎస్ వ్యవస్థలలో 44 విభిన్న టెక్నాలజీలను అనుసంధానం చేయడంలో అనుభవం కలిగి ఉంది. ప్రతిపాదిత ఐపీఓలో ₹150 కోట్లు విలువైన ఫ్రెష్ ఇష్యూ మరియు ₹750 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ ఉంటాయి.

### ఆగ్మంట్ ఎంటర్‌ప్రైజెస్ ₹800 కోట్ల ఐపీవోకు సెబీకి డీఆర్‌హెచ్‌పీ దాఖలు

పసిడి మరియు వెండి వ్యాపార రంగంలో సమగ్ర సేవలందించే ఆగ్మంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, రూ. 800 కోట్ల విలువైన ఐపీవో కోసం సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఇందులో ₹620 కోట్ల విలువైన ఫ్రెష్ ఇష్యూ, ₹180 కోట్ల విలువైన ఆఫ్స్ఉంటాయి. షేరు ముఖ విలువ ₹5గా ఉంటుంది. ప్రమోటర్లు నమిత, వివేక్, డింపుల్ కొఠారీ ఒక్కొక్కరు ₹60 కోట్ల వరకు షేర్లను విక్రయించనున్నారు. సమీకరించిన నిధుల్లో ₹465 కోట్లు భవిష్యత్ వర్కింగ్ కాపిటల్ అవసరాలకు, మిగతా మొత్తం సాధారణ సంస్థ అవసరాలకోసం వినియోగించనున్నారు. 24 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ కంపెనీ, బులియన్ ట్రేడింగ్, డిజిటల్ గోల్డ్, ఆభరణాల తయారీ, విదేశీ మార్కెట్ల విక్రయాలు, పసిడి ఆధారిత ఆర్థిక సేవల్లో నిపుణత కలిగి ఉంది.



"మీ సవాళ్లను పరిమితం చేయకండి. మీ పరిమితులను సవాలు చేయండి."

- జెర్రీ డన్



"ధైర్యం అంటే భయాల ద్వారా అడ్డంకులు లేకుండా ఉండటానికి మరియు తెలియని విషయాలను ఎదుర్కొనే స్వేచ్ఛ, బలం మరియు ఆశతో నడవడానికి ధైర్యం."

- మోర్గాన్ హార్పర్ నికోలస్



"మన సామర్థ్యాల కంటే మనం నిజంగా ఏమిటో చూపించేది మన ఎంపికలే."

-జె.కె. రౌలింగ్

# యువత నైపుణ్యాభివృద్ధి చారిత్రాత్మకం

- పరిశ్రమ ఆధారిత కోర్సులు మరియు వృత్తి విద్యను ప్రోత్సాహం
- దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటీఐల అప్గ్రేడ్ కోసం పీఎం-సేతు
- వేదికగా బీహార్లో జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయం
- నేడు రూ.62,000 కోట్ల కేంద్రీకృత కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని



న్యూఢిల్లీ : బీహార్లో పునరుద్ధరించబడిన ముఖ్యమంత్రి నిశ్చయ స్వయం సహాయత భట్ట యోజనను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు, దీని ద్వారా నెలవారీ రూ. రెండేళ్లకు 1,000 నుంచి 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లుపరిశ్రమ ఆధారిత కోర్సులు మరియు వృత్తి విద్యను ప్రోత్సహించడానికి బీహార్లో జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు బీహార్లోని నాలుగు విశ్వవిద్యాలయాలలో కొత్త విద్యా మరియు పరిశోధన సౌకర్యాలకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు మరియు బిహార్లో నిట్ పాట్నా కొత్త క్యాంపస్ను అంకితం చేయనున్నారు34 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో నవోదయ విద్యాలయాలు మరియు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 1,200 వృత్తి నైపుణ్య ప్రయోగశాలలను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. కౌశల్ దీక్షాంట్ సమరోహ్లో ఐటీఐ టాపర్లను ప్రధానమంత్రి సత్కరించనున్నారు.
యువత అభివృద్ధికి ఒక మైలురాయి చొరవలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉదయం 11 గంటలకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో రూ.62,000 కోట్లకు పైగా విలువైన వివిధ యువత-కేంద్రీకృత కార్యక్రమాలను ఆవిష్కరించనున్నారు, ఇది దేశవ్యాప్తంగా విద్య, నైపుణ్యం మరియు వ్యవస్థాపకతకు నిర్ణయాత్మక ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా నిర్వహించబడే నాల్గవ ఎడిషన్ అయిన కౌశల్ దీక్షాంట్ సమరోహ్ కూడా ఉంటుంది, ఇక్కడ నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ పరిధిలోని పారిశ్రామిక శిక్షణ సంస్థల నుండి 46 మంది అఖిల భారత టాపర్లను సత్కరిస్తారు.
రూ.60,000 కోట్ల పెట్టుబడితో కేంద్ర ప్రాయోజిత పథకం అయిన పిఎం- సేతు (ప్రధాన మంత్రి నైపుణ్యం మరియు ఉపాధి పరివర్తన ద్వారా అప్గ్రేడ్ చేయబడిన ఐటిఐలు) ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ పథకం దేశవ్యాప్తంగా 1,000 ప్రభుత్వ ఐటిఐ లను 200 హబ్ ఐటిఐ%×%లు మరియు 800 స్పోక్ ఐటిఐలతో కూడిన హబ్-అండ్-స్పోక్ మోడల్లో అప్గ్రేడ్ చేయాలని భావిస్తోంది. ప్రతి హబ్ సగటున నాలుగు స్పోక్లకు అనుసంధానించబడి, అధునాతన మౌలిక సదుపాయాలు, ఆధునిక ట్రేడ్లు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్లు మరియు ఇంక్యుబేషన్ సౌకర్యాలతో కూడిన క్లస్టర్లను సృష్టిస్తుంది. యాంకర్ ఇండస్ట్రీ పార్టనర్లు ఈ క్లస్టర్లను నిర్వహిస్తారు, మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా ఫలిత-ఆధారిత నైపుణ్యాన్ని నిర్ధారిస్తారు. హబ్లు ఇన్నోవేషన్ సెంటర్లు, ట్రైనర్ల శిక్షణ సౌకర్యాలు, ఉత్పత్తి యూనిట్లు మరియు ప్లేస్మెంట్ సేవలను కూడా కలిగి ఉంటాయి, స్పోక్స్ యాక్సెస్ను విస్తరించడంపై దృష్టి పెడతాయి. సమిష్టిగా, పిఎం - సేతు భారతదేశ ఐటిఐ పర్యావరణ వ్యవస్థను పునర్నిర్వచిస్తుంది, దీనిని ప్రభుత్వ యాజమాన్యంలో కానీ పరిశ్రమల నిర్వహణలో ఉంచుతుంది, ప్రపంచ బ్యాంకు మరియు ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి ప్రపంచ సహ-నిధుల మద్దతుతో. ఈ పథకం అమలు యొక్క మొదటి దశలో పాట్నా మరియు దర్భంగాలోనిఐటిఐలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది.
34 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో 400 నవోదయ విద్యాలయాలు మరియు 200 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో స్థాపించబడిన 1,200 వృత్తి నైపుణ్య ప్రయోగశాలలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఈ ప్రయోగశాలలు మారుమూల మరియు గిరిజన ప్రాంతాలలోని విద్యార్థులతో సహా, ఐటీ, ఆటోమోటివ్, వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్ మరియు పర్యాటకం వంటి 12 అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఆచరణాత్మక శిక్షణతో సన్నద్ధమవుతాయి. జాతీయ విద్యా విధానం 2020 మరియు సిబిఎస్సి పాఠ్యాంశాలతో సమలేఖనం చేయబడిన ఈ ప్రాజెక్ట్లో పరిశ్రమ-సంబంధిత అభ్యాసాన్ని అందించడానికి మరియు ఉపాధికి ముందస్తు పునాదిని సృష్టించడానికి 1,200 మంది వృత్తి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం కూడా ఉంటుంది.
ఈ కార్యక్రమం యొక్క ప్రత్యేక ప్రాధాన్యత బీహార్లోని పరివర్తనాత్మక ప్రాజెక్టులపై ఉంటుంది, ఇది రాష్ట్ర గొప్ప వారసత్వం మరియు యువత జనాభాను ప్రతిబింబిస్తుంది. ప్రధానమంత్రి బీహార్లో పునరుద్ధరించబడిన ముఖ్యమంత్రి నిశ్చయ స్వయం సహాయత భట్టా యోజనను ప్రారంభిస్తారు, దీని కింద ప్రతి సంవత్సరం దాదాపు ఐదు లక్షల మంది గ్రాడ్యుయేట్ యువతకు రెండు సంవత్సరాల పాటు నెలకు రూ.1,000 భత్యం, ఉచిత నైపుణ్య శిక్షణ లభిస్తుంది. ఆయన పునఃరూపకల్పన చేయబడిన బీహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని కూడా ప్రారంభిస్తారు, ఇది రూ.4 లక్షల వరకు పూర్తిగా వడ్డీ లేని విద్యా రుణాలను అందిస్తుంది, ఇది ఉన్నత విద్య యొక్క ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ పథకం కింద 3.92 లక్షలకు పైగా విద్యార్థులు ఇప్పటికే రూ.7,880 కోట్లకు పైగా రుణాలను పొందారు. రాష్ట్రంలో యువత సాధికారతను మరింత బలోపేతం చేయడానికి, 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తుల కోసం చట్టబద్ధమైన కమిషన్ అయిన బీహార్ యువ ఆయోగ్ను ప్రధానమంత్రి అధికారికంగా ప్రారంభిస్తారు.
ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ శ్రామిక శక్తిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత కోర్సులు మరియు వృత్తి విద్యను అందించడానికి ఉద్దేశించిన జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని కూడా ప్రధానమంత్రి బీహార్లో ప్రారంభిస్తారు.
ఉన్నత విద్యా మార్గాలను మెరుగుపరచాలనే దార్శనికతతో జాతీయ విద్యా విధానం 2020ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో, ప్రధానమంత్రి బీహార్లోని నాలుగు విశ్వవిద్యాలయాలు, అంటే పాట్నా విశ్వవిద్యాలయం, మాధేపురాలోని భూపేంద్ర నారాయణ్ మండల్ విశ్వవిద్యాలయం, చాప్రాలోని జై ప్రకాష్ విశ్వవిద్యాలయ మరియు పాట్నాలోని నలంద ఓపెన్ విశ్వవిద్యాలయంలలో పిఎం- ఉష (ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్) కింద కొత్త విద్యా మరియు పరిశోధన సౌకర్యాలకు పునాది వేస్తారు. మొత్తం రూ. 160 కోట్ల కేటాయింపుతో ఈ ప్రాజెక్టులు మరింత ప్రయోజనం పొందుతాయి.

సోదరభావాన్ని పెంపొందించే వేడుక

# 'అలయ్ బలయ్'

## రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సందేశం



డిల్లీ: సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్ అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ) అన్నారు. హైదరాబాద్లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. "తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెంది న గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నాను" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# వేల మంది ఉద్యోగులపై వేటు..

## శ్వేతసౌధం హెచ్చరిక



వాషింగ్టన్ : అమెరికాలో షట్డౌన్ ప్రభుత్వ ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని శ్వేతసౌధం హెచ్చరించింది. వేల మంది తమ ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్టి మాట్లాడుతూ తమ కార్యవర్గం ఇప్పటికే లేఆఫ్లకు సిద్ధమవుతోందని సూచనప్రాయంగా వెల్లడించారు. ఆఫీస్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ బడ్జెట్ అధికారులు ఏ విభాగాలపై షట్డౌన్ ఎఫెక్ట్ పడనుందో చర్చిస్తున్నారని వెల్లడించారు. డెమోక్రాట్లు సహకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆమె విమర్శించారు. హెల్త్కేర్ విభాగం, అక్రమ వలసదారులపై నెలకొన్న అభిప్రాయభేదాలతోనే వారు రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. అక్రమ వలసదారులకు మెడికేర్ లబ్ధి అందాలంటారా..? అని ఆమె ప్రశ్నించారు. కానీ, బైడెన్ కార్యవర్గం అలాంటి వేల మందికి దీనిని వర్తింపజేసిందన్నారు.
మరోవైపు ట్రంప్ కూడా తన సోషల్ మీడియాలో దీనిపై స్పందించారు. ఫెడరల్ ప్రభుత్వాన్ని పునర్ వ్యవస్థీకరించేందుకు అనుకోని అవకాశం లభించిందన్నారు. వారేం మూరు?లు కాదు.. ఈవిధంగా నిశ్శబ్దంగా, వేగంగా జరగాలని కోరుకున్నారని అభివర్ణించారు. మరోవైపు డెమోక్రటిక్ పార్టీ కింద రాష్ట్రాల్లో ప్రాజెక్టులకు అవసరమైన నిధుల్లో ట్రంప్ సర్కారు భారీగా కోతలు విధించిందని సీబీఎస్ ఓ కథనంలో పేర్కొంది. ఇక మరోవైపు అమెరికా ప్రభుత్వ షట్డౌన్ కొనసాగుతోంది. అత్యవసర సర్వీసులను మాత్రమే కొనసాగిస్తున్నారు. కానీ చాలా విభాగాలు మాత్రం ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి.

# విదేశీ గడ్డపై భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తారా?

- రాహుల్ ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారు
- కొలంబియాలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఫైర్-



న్యూఢిల్లీ : కొలంబియా దేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భారత ప్రజాస్వామ్యంపై దాడిగా బీజేపీ అభివర్ణించింది. విదేశీగడ్డపై భారత ప్రతిష్ఠను దిగజార్చేందుకే ఆయన అలా మాట్లాడారని విమర్శించింది. 'బ్రిటీషర్లు దేశభక్తుల ప్రాణాలు తీసినా, భారత స్వాతంత్ర్య పోరాట యోధులు హింసాత్మకంగా స్పందించలేదు' అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తప్పుపట్టింది. ఇలాంటి మాటల ద్వారా భారతావని కోసం ప్రాణాలిచ్చిన దేశ భక్తులను రాహుల్ అవమానించారని ధ్వజమెత్తింది. మంగళ్ పాండే, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లాంటి విప్లవ యోధుల త్యాగాలను దేశం ఎప్పటికీ మరువదని పేర్కొంది. అధికారం దక్కడం లేదనే నైరాశ్యంలో ఉన్న రాహుల్ గాంధీ చివరకు దేశానికి వ్యతిరేకంగానూ మాట్లాడుతున్నారని బీజేపీ ఆరోపించింది. భారత్ను అవమానించేలా ఇలాగే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతుంటే, రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ మరింత ఎక్కువగా నష్టపోవడం ఖాయమని తెలిపింది.
భారత్లో పూర్తి ప్రజాస్వామ్యం ఉందని, అక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఉంటారని బీజేపీ సీనియర్ నాయకుడు రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. కొలంబియాలో తన వ్యాఖ్యలతో దేశాన్ని సిగ్గుచేటుగా అవమానించడాన్ని ఆయన ఖండించారు. 'మీరు దేశమతటా తిరుగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తప్పుడు ఆరోపణల చేస్తుంటారు. దేశంలోని ప్రజలను దుర్వినియోగం చేసే హక్కును ప్రజాస్వామ్యం మీకు ఇచ్చింది. కానీ ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని మీరు అంటున్నారు. రాహుల్ గాంధీతో సమస్య ఏమిటంటే వారికి (కాంగ్రెస్) ఓట్లు రావు. ఆయనకు అధికారం కావాలి. మీరు విదేశా లకు వెళ్లి భారతదేశాన్ని అవమానిస్తే, మీకు వచ్చిన సీట్లను కూడా ప్రజలు గెలిపించరు. మీరు ఈ విషయం తెలుసుకోవాలి' అని హితవు పలికారు.
**రాజ్యాంగ విలువల ప్రతిష్ఠను దెబ్బతీసే యత్నం :** విదేశీ గడ్డపై నుంచి భారతదేశాన్ని, దాని రాజ్యాంగ విలువల ప్రతిష్ఠను దిగజార్చేందుకు ఆయన పదేపదే యత్నిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ ధ్వజమెత్తింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారతదేశానికి అతిపెద్ద ముప్పు అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం సరికాదని పేర్కొంది. ఆ విధంగా మాట్లాడటం ద్వారా భారత ప్రజాస్వామ్యంపై ఆయన దాడి చేశారని విమర్శించింది.కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ఈఐఏ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్లోని మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. 'ఇండియాలో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అక్కడ ప్రతి ఒక్కరికీ ప్రజాస్వామ్య వ్యవస్థ చోటుకల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ముప్పేటదాడికి గురవుతోంది. ఇదే ప్రస్తుతం భారత్ ఎదుర్కొంటున్న పెనుముప్పు. భారత్ ఆర్థిక వృద్ధి ఉంది. అయితే మా ఆర్థిక వ్యవస్థ సేవల ఆధారితమైనది. అయితే భారత్కు ఉత్పత్తి సామర్థ్యం లేకపోవడంతో ఉద్యోగాల కల్పన ఆశించినస్థాయిలో జరగడం లేదు. చైనా చాలా అప్రజాస్వామిక వాతావరణంలో ఉత్పత్తి చేస్తోంది. కానీ భారత్కు ప్రజాస్వామ్య వ్యవస్థే ఉండాలి. అలాంటి వ్యవస్థను అభివృద్ధి చేయడం కాస్త సవాలుతో కూడుకున్న వ్యవహారం' అని రాహుల్ గాంధీ అన్నారు.

# భారత్ లో ప్రజాస్వామ్యంపై దాడి

- మోడీ సర్కార్ తో పొంచి ఉన్నపెనుముప్పు
- కొలంబియాలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి ప్రస్తుతం భారత్కు పొంచి ఉన్న ముప్పు అని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ ఈఐఏ విశ్వవిద్యాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్లోని మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. "ఇండియాలో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అక్కడ ప్రతి ఒక్కరికీ ప్రజాస్వామ్య వ్యవస్థ చోటుకల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ముప్పేటదాడికి గురవుతోంది. ఇదే ప్రస్తుతం భారత్ ఎదుర్కొంటున్న పెనుముప్పు." ఉంది అని కాంగ్రెస్ ముఖ్యనేత - రాహుల్ గాంధీ అన్నారు.
రాహుల్ గాంధీ యూనివర్సిటీ విద్యార్థులతో మాట్లాడుతూ, ఇంధన వినియోగంలో వచ్చిన మార్పులతో అనేక సామ్రాజ్యాల సృష్టి జరుగుతూ వస్తోందని అన్నారు. "అప్పట్లో బ్రిటిష్వాళ్లు ఆవిరి యంత్రం, బొగ్గుపై నియంత్రణ సాధించారు. దీనితో వాళ్లు సూపర్పవర్గా ఎదిగారు. ఆ బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి మేము 1947లో స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం. ఆ తరువాత ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ వినియోగం బాగా పెరిగింది. దీనితో ప్రపంచ వాణిజ్యంపై అమెరికన్ల పట్టుపెరిగింది. నేడు మన ప్రపంచం ఎలక్ట్రిక్ మోటార్ వైపు మళ్లుతోంది. దీనితో అమెరికా, చైనా మధ్య గట్టి పోటీ ఏర్పడింది. అయితే ఈ విషయంలో చైనా చాలా ముందుంది. ఇక చైనా మా పొరుగు దేశం. కనుక అమెరికా, చైనాలు పోటీపడుతుంటే మధ్యలో మేం ఉన్నాం. చైనా కంటే భారతదేశ జనాభా ఎక్కువ. చైనాలో కేంద్రీకృత వ్యవస్థ ఉంటే, ఇండియాలో వికేంద్రీకృత, వైవిధ్యభరితమైన వ్యవస్థ ఉంది. అది చాలా సంక్లిష్టంగా ఉంటుంది. చైనాతో పోల్చుకుంటే భారత్కున్న సామర్థ్యాలు చాలా భిన్నమైనవి. మా భారతదేశం అధ్యాత్మిక, సైద్ధాంతిక సంప్రదాయాలను కలిగి ఉంది. అవి చాలా ఆచరణీయమైనవి. చైనాలాగా ఇండియా తన ప్రజలను అణచివేయదు." అని -



రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్యనేత అన్నారు. "భారతదేశంలో ఆర్థిక వృద్ధి ఉంది. అయితే మా ఆర్థిక వ్యవస్థ సేవల ఆధారితమైనది. అయితే భారత్కు ఉత్పత్తి సామర్థ్యం లేకపోవడంతో ఉద్యోగాల కల్పన ఆశించినస్థాయిలో జరగడం లేదు. చైనా చాలా అప్రజాస్వామిక వాతావరణంలో ఉత్పత్తి చేస్తోంది. కానీ భారత్కు ప్రజాస్వామ్య వ్యవస్థే ఉండాలి. అలాంటి వ్యవస్థను అభివృద్ధి చేయడం కాస్త సవాలుతో కూడుకున్న వ్యవహారం" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు

పాక్ కుట్రలకు టార్గెట్..

# రాణ్ ఆఫ్ కచ్..!

## సంచలనం సృష్టించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరికలు



పాకిస్థాన్ సర్ క్రీక్ వద్ద ద ుస్సా హ సా ల క ు పాల్పడితే.. కరాచీ ప్రాంతం దద్దరిల్లుతుం దని దసరా నాడు రాజ్‌నాథ్ సింగ్ ) హెచ్చరించడం సంచలనం సృష్టించింది. రక్షణ మంత్రి వద్ద ఏ సమాచారం లేకుండా అలా మాట్లాడరన్నది సుస్పష్టం. గత చరిత్రను పరిశీలిస్తే పాక్ ఇక్కడ దుస్సాహసాలకు పాల్పడిన చరిత్ర ఉంది. ఇదొక్కటే కాదు.. గుజరాత్‌లోని జూనాగఢ్‌పై కూడా పాక్ కన్నేసింది.
పాకిస్థాన్‌కు 1965 నాటికి అమెరికా కూటమి సెంటో ఆశీస్సులతో అత్యాధునిక ఎఫ్-86ఎఫ్ సేబర్ జెట్లు, ఎం47, ఎం48 పట్టాన్ ట్యాంక్‌లు సహా పలు ఆయుధాలను సమకూర్చుకొంది. మరోవైపు భారత్ తీవ్రమైన కరవు, 1962లో చైనాతో యుద్ధంలో ఎదురుదెబ్బలతో ఇబ్బందిపడుతోంది. దీంతో తన అత్యాధునిక ఆయుధాలు వాడి భారత్ భూభాగాలను ఆక్రమించాలనే దుర్బుద్ధి పుట్టింది. తొలుత భారత్ శక్తిని అంచనా వేయడానికి ఓ పరీక్షలాగా 1965 ఏప్రిల్‌లో ఆపరేషన్ డిజర్ట్ హాక్ పేరిట రాణ్ ఆఫ్ కచ్‌లోకి పాక్ దళాలు దూసుకొచ్చాయి. భారత్ సైన్యం భీకరంగా ఎదురుదాడి చేసింది. చివరికి యూకే మధ్యవర్తిత్వంతో యథాతథస్థితిని నెలకొల్పారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆపరేషన్ జిబ్రాల్టర్ పేరిట కశ్మీర్‌ను ఆక్రమించుకొనేందుకు దాడి చేసి ఘోరంగా పరాజయం పాలైంది. కానీ, ఈ యుద్ధంలో రాణ్ ఆఫ్ కచ్ వద్ద గుజరాత్ ముఖ్యమంత్రి బల్వంత్‌రాయ్ మెహతా ప్రయాణిస్తున్న బీచ్‌క్రాఫ్ట్ విమానాన్ని పాక్ జెట్‌లు కూల్చేశాయి.

# 'సుదర్శన చక్ర' రెడీ అవుతోంది

- గగనతల రక్షణ వ్యవస్థతో , దేశం ఇక శత్రు దుర్భేద్యం
- వాయుసేన అధిపతి ఏపీ సింగ్



దిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐఏఎఫ్ సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంభన కోసం 'సుదర్శన చక్ర' ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కవచంతో కీలకమైన వ్యవస్థలకు రక్షణ కల్పిస్తామని, దేశాన్ని శత్రు దుర్భేద్యంగా తయారుచేస్తామని పేర్కొన్నారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయన్నారు. 2035 నాటికల్లా ఈ కొత్త భద్రతా వ్యవస్థ పనిచేయడం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారన్నారు. ఇతర దేశాలతో ఘర్షణలు తలెత్తిన సమయాల్లో వాటిని ఎదుర్కోవాలి, పరిష్కరించుకోవాలనే విషయాలను భారత్ ఆదర్శంగా ఉందన్నారు. ఒక స్పష్టమైన లక్ష్యంతో భారత్ ఆపరేషన్ సిందూర్ను ప్రారంభించిందని..అది నెరవేరగానే ఘర్షణను నిలిపివేసిందని ఏపీ సింగ్ అన్నారు. ప్రపంచ దేశాలు ఈ విషయాన్ని భారత్ నుంచి నేర్చుకోవాలని సూచించారు.
ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాల సమన్వయంతో పాక్కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేశామన్నారు. వాటిలో ఎఫ్-16, జేఎఫ్ -17 యుద్ధ విమానాలు కూడా ఉన్నట్లు తెలిపారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కొట్టడంతో పాక్లోని ఉగ్రస్థావరాలతో పాటు రాడార్ వ్యవస్థలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రన్వేలు, హ్యాంగర్లు, యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయని ఏపీ సింగ్ అన్నారు. ఆ దేశంలోని దాదాపు 300 కి.మీ.ల లక్ష్యాలను ఛేదించి భారత సైన్యం పాక్ను మోకాళ్లపై కూర్చోబెట్టిందన్నారు. ఆపరేషన్ సమయంలో కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో మన సైన్యం శత్రుదేశానికి చుక్కలు చూపించిందని పేర్కొన్నారు. దీంతో కాల్పుల విరమణపై పాక్ కాళ్ల బేరానికి వచ్చిందన్నారు. ఈ విషయంలో మరెవరి జోక్యం లేదని.. ఇస్లామాబాద్ కోరడంతోనే తాము కాల్పుల విరమణకు అంగీకరించామని తెలిపారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మళ్లీ దుస్సాహసానికి ఒడిగడితే భారత సైన్యం చేతిలో చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు.

# భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం..

## పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు



మాస్కో: భారత్కు మరింత చేరువవుతోన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇండియాపై మరోసారి తన ప్రేమను చాటుకున్నారు. భారతీయ సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమంటూ ప్రశంసలు కురిపించారు. వీటికి ) రష్యాలో చాలా పాపులారిటీ ఉందని పేర్కొన్నారు. సోచిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ పుతిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'మాకు భారతీయ చిత్రాలంటే చాలా ప్రేమ. అందుకే ఇండియన్ సినిమాలను రాత్రింబవళ్లు ప్రసారం చేసేందుకు ప్రత్యేకంగా ఓ టెలివిజన్ ఛానల్ను నిర్వహిస్తున్నాం. భారత్ వెలుపల ఇలా నిరంతర ప్రసారాలు చేస్తున్న ఏకైక దేశం బహుశా రష్యానే" అని పుతిన్ తెలిపారు. ఈ రెండు దేశాల మధ్య రాజకీయ, దౌత్య సంబంధాలు మాత్రమే గాక.. సాంస్కృతిక, మానవీయ బంధం కూడా బలంగా ఉందని పేర్కొన్నారు. చాలామంది భారతీయ విద్యార్థులు రష్యాలో చదువుతున్నట్లు గుర్తుచేశారు. భారతీయ సంస్కృతి, ముఖ్యంగా సినిమాలపై రష్యన్లు విపరీతమైన ఆసక్తి కనబరుస్తారని అన్నారు. సోవియెట్ కాలం నుంచే రష్యాలో భారతీయ సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. రాజ్కపూర్, మిథున్ చక్రవర్తి వంటి బాలీవుడ్ స్టార్ల పేర్లు ఇప్పటికీ ప్రతి రష్యన్ ఇంట్లో వినిపిస్తాయి. ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో పాశ్చాత్య సినిమాలు రాకుండా మాస్కో నిషేధం విధించింది. దీంతో బాలీవుడ్ చిత్రాలకు ఆదరణ పెరిగింది. 1982లో మిథున్ చక్రవర్తి నటించిన 'డిస్కో డ్యాన్సర్' మూవీ సోవియట్ యూనియన్లో ప్రభంజనం సృష్టించింది. ఈ చిత్రాన్ని చూసేందుకు జనాలు బారులు తీరారు. ఆ సమయంలో అత్యధిక వసూళ్లు రాబట్టిన ఇండియన్ చిత్రంగా నిలిచింది. ఇక, ఈ మూవీలోని 'జిమ్మీ జిమ్మీ ఆజా ఆజా' అనే పాట రష్యాలో మార్మోగిపోయింది.కాగా.. భారతీయ సినిమాలపై పుతిన్ తన ప్రేమను వ్యక్తపర్చడం ఇదే తొలిసారి కాదు. గతేడాది బ్రిక్స్ సదస్సు సమయంలోనూ దీనిపై ఆయన స్పందించారు.

# ముంచుకొస్తున్న 'శక్తి'..

## అరేబియా తీరంలో తుపాను ముప్పు

న్యూఢిల్లీ : 'సైక్లోన్ శక్తి' ముంచుకొస్తోంది . ఈ ఏడాదిలో అరేబియా సముద్రంలో తొలి తుపాను ఏర్పడిందని తాజాగా భారత వాతావరణశాఖ వెల్లడించింది. అరేబియా సముద్రం )లో ఈశాన్యంవైపు ద్వారకకు 240 కి.మీ, పోర్బందర్కు 270 కి.మీ దూరంలో ఈ అల్పపీడనం ఏర్పడింది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12కి.మీ. వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. అది మరో మూడుగంటల్లో తుపానుగా మారే అవకాశం ఉంది. రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారవచ్చు. దీనిని 'సైక్లోన్ శక్తి'గా పిలుస్తున్నారు.
ప్రపంచ వాతావరణ సంస్థ ఆదేశాల ప్రకారం హిందూ మహాసముద్రం తీరప్రాంతంగా కలిగిన 13దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, మాల్దీవులు, మియన్మార్, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, యూఏఈ, యెమెన్ ఆ దేశాలు. కొన్ని తుపానుల ప్రభావం వారం కన్నా ఎక్కువ రోజులు ఉంటుంది. అదే సమయంలో మరో తుపాను వస్తే ఎలా అని ఆలోచించి వాటికి పేర్లు పెట్టడం ప్రారంభించారు. ఈ సారి శక్తిపేరును శ్రీలంక పెట్టింది. ఒక్కో తుపానుకు ఒక్కో పేరు పెడితే డిజాస్టర్ మేనేజ్మెంట్కు, మీడియాకు, సాధారణ ప్రజలకు ఇది ఫలానా తుపాను అని గుర్తుండిపోతుంది. అంతేకాకుండా ఆ పేరుతో ప్రజలను అప్రమత్తం చేసే అవకాశం ఉంటుంది. ఈ పేర్లు వీలయినంత చిన్నగా.. సులభంగా పలికే విధంగా ఉండాలనే నిబంధన ఉంది.ప్రపంచ వ్యాప్తంగా ఆరు ప్రాంతీయ ప్రత్యేక వాతావరణ కేంద్రాలు, నాలుగు ప్రాంతీయ ఉష్ణమండల తుపాను హెచ్చరిక కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాలు తుపానుల గురించి సలహాలు, సమాచారం ఇస్తుంటాయి. అలాగే వాటికి పేర్లు పెడుతుంటాయి. ఆరు ప్రాంతీయ ప్రత్యేక వాతావరణ కేంద్రాల్లో భారత వాతావరణశాఖ ఒకటిగా పనిచేస్తోంది. ఇది ఉత్తర హిందూ మహా సముద్రంపై గరిష్ఠంగా గంటకు 60 కిలోమీటర్ల ఉపరితల వేగంతో గాలులు వీచే తుపాన్లకు పేర్లు పెడుతుంది. అక్షర క్రమం ఆధారంగా ఒక్కో దేశం ఓ తుపానుకు పేరును సూచిస్తుంది. ప్రతి సారి ఆ పేరు కొత్తగా.. మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలి. పేరు 8 అక్షరాలకు మించరాదు. అది ఏ సభ్య దేశానికీ అభ్యంతరకరంగా ఉండకూడదు. ఏ వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు.





“ఆయన మన కాలంలో అత్యంత అద్భుతమైన వ్యక్తి.” - జార్జ్ బెర్నార్డ్ షా



“దృఢనిశ్చయం కలిగిన వ్యక్తి చరిత్ర గమనాన్ని మార్చగలడని గాంధీ మనకు చూపించారు.” - ఆంగ్ సాన్ సూకీ



“శాంతి, సహనం మరియు ప్రేమ గురించి ఆయన సందేశం కలకాలం ఉంటుంది.” - కోఫీ అన్నన్



# 9న తరగతుల బహిష్కరణ-కలెక్టరేట్లు ముట్టడి

● ఫీజుల బకాయిలు చెల్లించక పోతే యుద్ధం తప్పదు

● కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి ఉంటాయి చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండవా ? ఆర్. కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పేజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీలు బహిష్కరించి కలెక్టరేట్లు ముట్టడించాలని ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వివిధ కాలేజీల కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోతే యుద్ధం తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంతో దిగివచ్చిన మొత్తం డబ్బులు విడుదల చేశారు అప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మొండి వైఖరి అవలంబిస్తుంది. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిస్తున్న చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గత సంవత్సరం 16 సార్లు దర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేశాం. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం. గత సంవత్సరం కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారు. ఇప్పుడు కూడా బంద్ జరపడానికి సన్నహాలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం దిగిరావడం లేదు. ఈ పీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి పీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిపికట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు, నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. 14 లక్షల మంది విద్యార్థుల స్కాలర్షిప్ పీజుల రియంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు ఇవ్వడానికి ఆవిరోధం ఏమిటని ప్రశ్నించారు. అనేక ఇతర పథకాలకు ఉదారంగా బడ్జెట్ ఇస్తూ రాష్ట్ర భవిష్యత్తును తిర్చిదిద్ది ఈ పదకం బడ్జెట్ ఇవ్వకపోవడం దుర్మార్గం. మూప్ సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనలు జారీ చేశారు. పీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బిసిలు బలహీనవర్గాలు చదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీలు





పేదవర్గాలు చదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది. ఫీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే –జరుగుతుంది. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కు SC/ST/BC లకు అభివృద్ధికి ఉపయోగపడి ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశాపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో యుందని ఇతర స్కీములకు 2 లక్షల 50వేల కోట్ల అప్పు తెచ్చారు. ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది ఈ పదకంకు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కూడా SC/ST. లకు ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయిస్తే వీటిని ఎం చేస్తున్నారని ప్రశ్నించారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

● టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై నాగిరెడ్డి , ఎంజీబీఎస్, జేబీఎస్ సందర్శన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టీజీఎస్ఆర్టీసీ నూతన వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్. నాగిరెడ్డి, ఐపిఎస్ శుక్రవారం హైదరాబాద్ లో ప్రధాన బస్ స్టేషన్లు ఎంజీబీఎస్, జేబీఎస్ లను పరిశీలించారు. ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. శుభ్రత, తాగునీటి సౌకర్యం, కుర్చీలు, మరుగుదొడ్లు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను ప్రత్యేకంగా సమీక్షించి, ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే ఆయా బస్ స్టేషన్ల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన జేబీఎం ఎలక్ట్రిక్ బస్సుల ఛార్జింగ్ స్టేషన్లను పరిశీలించారు. లాగిస్టిక్స్ కౌంటర్లను సందర్శించారు. అనంతరం నాగి రెడ్డి స్వయంగా కొన్ని బస్సుల్లో ఎక్కి వాటి శుభ్రత, సీటింగ్ సౌకర్యాలు, సాంకేతిక పరిస్థితులను సమీక్షించారు. ప్రయాణికులతో ముచ్చటించారు. వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు సౌకర్యాల కల్పన విషయంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికుల సౌకర్యాలను మరింత విస్తరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఈడీలు ముని శేఖర్, వెంకన్న, ఖుస్రోషా ఖాన్, సిటీఎం కమర్షియల్ శ్రీధర్, రంగారెడ్డి ఆర్ఎం శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

2013 చట్టం ప్రకారం పేద రైతులకు న్యాయం చేయాలి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్మెంట్ మార్పు, ప్రజల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు, ఆరోపణలతో పాటు నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలనీ, 2013 చట్టం ప్రకారం పేర రైతులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ నెల 6న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో హైదరాబాదులో హెచ్ఎండీఏ కార్యాలయం ముందు నిర్వాసితులతో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామ సభలు, నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. అలాంటి పరిస్థితి రాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొత్తం 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో 100 మీటర్ల వెడల్పుతో ఆ రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తు చేశారు.. దీనికోసం భూములు తీసుకుంటామనీ, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి అలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని చెప్పారు. ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా లేకుండా ఎకరం, రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. 2013 చట్టం ప్రకారం గ్రామ సభల ద్వారా రైతుల ఆమోదం తీసుకోవాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు తగిన విధంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.’ఆ భూములను నమ్ముకునే బ్రతుకుతున్నామనీ, మరో అవకాశం లేదనీ’ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రింగ్ రోడ్డు అలైన్మెంటును ఎందుకు మార్చుతున్నారో స్పష్టతనివ్వాలనీ, కొద్దిమంది పెద్దల ప్రయోజనాల కోసం సామాన్యమైన చిన్నరైతుల జీవితాలను దెబ్బతీసేవైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఈనెల 6న జరగనున్న హైదరాబాదులో జరగనున్న ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముంచుకొస్తున్న వాయుగుండం..

# పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



హైదరాబాద్‌: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల ఏపీతో పాటు తెలంగాణకు భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం వల్ల శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలో ఈ జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. విశాఖకు 300 కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం కేంద్రీకృతం అయి ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అయితే ఈ రోజే తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తరకోస్తాతో పాటు దక్షిణ కోస్తా జిల్లాలో కూడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

**లోతట్టు ప్రాంతాల్లో..**

ఇప్పటికే ఈ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వేగంగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే కొన్ని చెట్లు నేలకొరిగాయి. రహదారులు అన్ని పూర్తిగా జలమట్టమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బదులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వైజాగ్లో చిన్న కాలనీలు మునిగాయి. చినవాల్తేరు, ఈస్ట్ పాయింట్, బీచ్ రోడ్డు దగ్గర నీరు అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే విశాఖ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 0891 2590 100, 0891 2590 102 నంబర్లకు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. తెలంగాణలో వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబ్నగర్, మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మిగతా జిల్లాల్లో కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు.

## ఆరు నెలల్లో రూ.10143 కోట్ల

# ఆదాయాన్ని నమోదు చేసిన దక్షిణ మధ్య రైల్వే

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే 2025 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో త్యుత్తమంగా రూ.10143 కోట్ల స్థూల ఆదాయాన్ని , సరుకు రవాణా రంగంలో 71.14 మిలియన్ టన్నులను, సరుకు రవాణాలో రూ.6635 కోట్ల ఆదాయాన్ని మరియు ప్రయాణీకుల విభాగం నుండి రూ.2991 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో సరుకు రవాణా మరియు ప్రయాణీకుల విభాగాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచింది. జోన్ 2025 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు రూ.10143 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది 2024–25లో నమోదైన మునుపటి అత్యుత్తమ ఆదాయమైన రూ 9966 కోట్ల కంటే 1.7శాతం ఎక్కువ. ఈ కాలంలో రూ.2991 కోట్ల ప్రయాణీకుల ఆదాయం మరియు రూ.6635 కోట్ల సరుకు రవాణా ఆదాయం దీనికి దోహదపడింది. అదేవిధంగా జోన్ మునుపెన్నడూ లేని విధంగా సరుకు రవాణాలో 71.14 మిలియన్ టన్నుల సరకు లోడింగ్ను సాధించింది. ఇది 2024–25లో లోడ్ చేయబడిన 67 మిలియన్ టన్నుల మునుపటి ఉత్తమ సరుకు రవాణా లోడింగ్ కంటే 6 శాతం ఎక్కువ. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి మరియు అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పని తీరును సాదించగలిగింది. జోన్లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెడుతున్నారు. ఈ దిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లో జోన్ 71.14 మిలియన్ టన్నుల సరుకు రవాణా వస్తువులను రవాణా చేయడం ద్వారా అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. ఇదే కాలంలో గత సంవత్సరంలోని సరుకు రవాణా కంటే ఇది 4.13 మిలియన్ టన్నులు ఎక్కువ (67 మిలియన్ టన్నులు ). ఇనుప ఖనిజం, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు, సిమెంట్ మొదలైన వస్తువుల లోడింగ్ పెరగడం వల్ల సరుకు రవాణాలో మెరుగుదల ప్రధానంగా ఉంది. అదే సమయంలో, వీలైనంతవరకు అవసరమైన చోట ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడానికి మరియు నడపడానికి జోన్ ప్రయాణీకుల రవాణా ధోరణులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లతో పాటు ప్రవేశపెట్టిన రైళ్లు మంచి ఆదరణతో నడుస్తున్నాయి. అదనంగా, డిమాండ్ మరియు సాధ్యాసాధ్యాలు ఉన్న చోట జోన్ అదనపు కోచ్ లతో రైళ్లను నడుపుతోంది, ప్రత్యేక రైళ్ల నిర్వహణకు అదనంగా దీని వలన వెయిట్లిస్ట్ లోనున్న ప్రయాణీకులకు ఉపయోగపడుతోంది . ప్రయాణీకుల ఆదాయం పరంగా, ఈ కాలంలో జోన్ రూ. 2991 కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఇది గత సంవత్సరం గడించిన రూ. 2909



కోట్ల కంటే 2.8 శాతం అధికం. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అద్భుతమైన ఆదాయాలను సాధించినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ దక్షిణ మధ్య రైల్వే బృందాన్ని అభినందించారు. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఉత్తమ పనితీరును సాధించడానికి అన్ని డివిజన్లు మరియు ప్రధాన కార్యాలయాల సిబ్బంది మరియు అధికారులు ఇదే స్ఫూర్తితో ఒకే వేగాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

## కరీంనగర్, సిరిసిల్ల జడ్పీ పీఠాలపై కాషాయ జెండా ఎగరేస్తాం

● ప్రజలు ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బీజేపీ ఆధిక్యత ● అభ్యర్థుల ఎంపిక సర్వేల ఆధారంగా.. పార్టీ సహాయం అందుబాటులో ● గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం.. కేంద్ర నిధుల ప్రాధాన్యం



కరీంనగర్: స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు గట్టిగా ఓడించేందుకు ఎదురు చూస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండలాధ్యక్షులు, జడ్పీటీసీ ప్రభారీలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా పరిషత్ పీఠంపై కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని, సిరిసిల్ల జడ్పీ పీఠం కూడా ఈసారి బీజేపీ ఖాతాలో చేరబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు జరగాలని ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని సంజయ్ తెలిపారు. “కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు నిర్వీర్యమయ్యాయి. నిధులేమీ లేక అభివృద్ధి పనులు ఆగిపోయాయి. గ్రామాల్లో సర్పంచులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. చాలా మంది అప్పులు తీరచేయలేక ఊళ్లను వదిలి నగరాలకు వలస వెళ్లారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పుడు బీజేపీని అధికారంలోకి తెచ్చి అభివృద్ధి దిశగా నడిపించేందుకు ప్రజలంతా కసరత్తు చేస్తున్నారు” అని అన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, తాజా మాజీ సర్పంచులు, ఉద్యోగులే ఈసారి బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తారని బండి సంజయ్ పేర్కొన్నారు. “కాంగ్రెస్ పాలనలో ఈ వర్గాలందరికీ అన్యాయం జరిగింది. హామీలు ఇచ్చి ఒక్కటినీ అమలు చేయలేదు. మహిళలకు నెలనెలా 2500 రూపాయలు, వృద్ధులకు పెన్షన్ పెంపు, రైతులకు రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు భరోసా కార్డులు – అన్నీ మోసమే అయ్యాయి. ఈసారి ఈ వర్గాలే కాంగ్రెస్ కు బుద్ధి చెప్పబోతున్నారు” అని మండిపడ్డారు. అభ్యర్థుల టిక్కెట్ల విషయంలో బీజేపీ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రాష్ట్ర నాయకత్వం సర్వేలు నిర్వహిస్తోందని సంజయ్ తెలిపారు. “గెలిచే అవకాశం ఉన్న వారికే టిక్కెట్లు ఇస్తాం. టిక్కెట్ రాకపోయినా బాధపడొద్దు. పార్టీ పదవుల రూపంలో గౌరవం, సహాయం అందిస్తాం. కానీ పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కష్టపడాలి. పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేసినట్లే. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం” అని హెచ్చరించారు. గ్రామాల్లో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయని సంజయ్ గుర్తుచేశారు. “ఉపాధి హామీ పనులు, ప్రధాని సడక్ యోజన, సీఐఆర్ఎఫ్ నిధులతో రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, బోర్లు %–% ఇవన్నీ మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధుల వల్లే సాధ్యమయ్యాయి. కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు ఒక్క పైసా కూడా రాలేదు. బీఆర్ఎస్ గెలిచినా పరిస్థితి మారదు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం” అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక నాయకులు, సిరిసిల్ల జిల్లా నాయకుడు సురేందర్ రావు సహా పలువురు నేతలు బండి సంజయ్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. “సంజయన్నా%ౌ% మీరు సెస్ ఎన్నికల్లో కేటీఆర్ కు చుక్కలు చూపించారు. మాకు అండగా నిలిచి సహాయం చేశారు. మీ మేలు మేమెప్పటికీ మరవలేం. జన్మంతా రుణపడి ఉంటాం” అని కృతజ్ఞతలు తెలిపారు.

# బిహార్ ఎన్నికలకు రెబల్స్ బెడద

● అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం ● ప్రధాన పార్టీల్లో మొదలైన టెన్షన్ ● 2020 సీన్ రిపీట్ అవుతుందన్న అనుమానాలు ● రెబల్స్‌కు భయపడుతున్న పెద్ద పార్టీలు ● తాయిలాలలో అధిష్టానాల మొహరింపులు



పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో రానుంది. ఈ క్రమంలో ఎన్డీఏ, మహాఘట్ బంధన్ కూటములు సీట్ల సర్దుబాటు చేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. తమ పార్టీ తరఫున గెలిచే గెలుపు గుర్రాల కోసం వేట కొనసాగిస్తున్నాయి. ఒకవేళ తమకు పార్టీ నిరాకరిస్తే రెబెల్గా పోటీ చేసేందుకు కొందరు, ఇండిపెండెట్లు బరిలోకి దిగేందుకు ఇంకొందరు సిద్ధమవుతున్నారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ దాదాపు 20కి పైగా సీట్లలో రెబల్స్ బరిలోకి దిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వీరు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేస్తారు. ఈ క్రమంలో ప్రధాన పార్టీల నాయకులు రెబల్స్గా బరిలోకి దిగితే ఏయే పార్టీకి ఎంత నష్టం? గత ఎన్నికల్లో ఎంతమంది రెబల్స్ గెలిచారు? వంటి విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**గెలుపు గుర్రాల కోసం పార్టీల వేట**

రాజకీయ పార్టీలు ఎల్లప్పుడూ గెలుపు గుర్రాలనే ఎన్నికల బరిలోకి దించాలని కోరుకుంటాయి. కానీ ప్రతి సీటుకు చాలా మంది పోటీదారులు ఉంటారు. మరికొన్ని సార్లు పొత్తులో ఉన్న పార్టీ కోసం సీటు త్యాగం చేయాల్సి వస్తుంది. అలాంటప్పుడు చాలా మందికి టికెట్లు దక్కవు. ఇలాంటి అభ్యర్థులు వేరే పార్టీలోకి వెళ్లిపోతారు. ఇంకొందరు ఇండిపెండెంట్ లేదా రెబల్గా పోటీ చేస్తారు. ఈసారి బిహార్లో దాదాపు రెండు డజన్ల సీట్లలో ఈ పరిస్థితి కన్పిస్తోంది. 2020లో 11 అసెంబ్లీ స్థానాల్లో గెలుపు, ఓటముల మధ్య ఉన్న తేడా 1,000 కంటే తక్కువ ఓట్లే. చాలా స్థానాల్లో స్వతంత్రులు, రెబల్స్ గెలుపు, ఓటములను ప్రభావితం చేశారు. ఈ 11 సీట్లలో పలువురు రెబల్ అభ్యర్థులు 40,000–50,000 ఓట్లు సాధించారు.

**జేడీయూ అభ్యర్థికి రెబల్ దెబ్బ**

2020లో మినాపుర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నారు అజయ్ కుమార్. ఆయన కమలం పార్టీ టికెట్ నిరాకరించడంతో లోక్ జనశక్తి పార్టీ (ఎల్జేపీ) అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయనకు 43,000 ఓట్లు వచ్చాయి. ఈ ఓట్లు జేడీయూ అభ్యర్థి గెలుపును దెబ్బతీశాయి. ఆర్జేడీ అభ్యర్థి చేతిలో జేడీయూ అభ్యర్థి 16,000 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

**బీజేపీ నేతకు తప్పని ఓటమి**

2015లో బీజేపీ టికెట్పై లోఖా నుంచి పోటీ చేసిన ప్రమోద్ కుమార్ ప్రియదర్శికి 2020లో పార్టీ టికెట్ నిరాకరించింది. దీంతో ఆయన ఎల్జేపీ నుంచి పోటీ చేసి 30,000 ఓట్లు పొందారు. ఈ స్థానంలో ఆర్జేడీ అభ్యర్థి చేతిలో జేడీయూ అభ్యర్థి 10,000 ఓట్ల తేడాతో ఓడిపోయారు. అలాగే 2015లో బీజేపీ టికెట్పై పోటీ చేసిన అర్జున్ రామ్ 2020లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 14,400 ఓట్లు దక్కించుకున్నారు. ఆ నియోజకవర్గంలో ఆర్జేడీ అభ్యర్థి చేతిలో బీజేపీ నేత 12,000 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. 2010, 2015లో బీజేపీ తరఫున కస్బాలో పోటీ చేసిన ప్రదీప్ కుమార్ దాస్కు 2020లో పార్టీ టికెట్ను నిరాకరించింది. దీంతో ఆయన ఎల్జేపీలో చేరి అదృష్టాన్ని పరీక్షించుకోగా 60,000 ఓట్లు సాధించారు. అలాగే, 2015లో కమలం పార్టీ తరఫున బరిలోకి దిగిన దిలీప్ వర్మకు 2020లో టికెట్ దక్కలేదు. దీంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ ఆయన రెండో స్థానంలో నిలిచారు. జేడీయూ అభ్యర్థి మూడో స్థానానికి పరిమితమయ్యారు. ఆర్జేడీ అభ్యర్థి జయకేతనం ఎగురవేశారు. మంజిత్ సింగ్ 2015లో జేడీయూ తరఫున బైకుంత్పుర్లో పోటీ చేశారు. కానీ 2020లో పొత్తులో భాగంగా ఆ స్థానం బీజేపీకి వెళ్లింది. దీంతో మంజిత్ సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 43,000 ఓట్లు సాధించారు. దీంతో బీజేపీ అభ్యర్థి 11,000 ఓట్ల తేడాతో ఓడిపోయారు. మనోరంజన్ సింగ్ 2015 ఎన్నికల్లో జేడీయూ తరఫున ఎక్మా నుంచి పోటీ చేశారు. ఆ తర్వాతి ఎన్నికల్లో ఆయనకు టికెట్ నిరాకరించడంతో తన భార్య సీతా దేవి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దించారు. అక్కడ బీజేపీకి గుడ్ బై చెప్పి ఎల్జేపీ టికెట్ తరఫున పోటీ చేసిన కామేశ్వర్ సింగ్ 30,000 ఓట్లు సాధించారు. దీంతో సీతా దేవి 13,000 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

**రెబల్స్ మళ్లీ దెబ్బకొట్టనున్నారా?**

అయితే, త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ రెబల్ అభ్యర్థులు పెద్ద పార్టీలను కలవరపెడుతున్నారు. పట్నాలోని బార్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే జ్ఞానేంద్ర సింగ్ పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేసి వార్తల్లో నిలిచారు. అక్కడ కరణ్ వీర్ సింగ్ యాదవ్ కూడా పోటీదారుల జాబితాలో ఉన్నారు. ఆయనకు పార్టీ టికెట్ లభించకపోతే, స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉంది. గైఘాట్ స్థానంలో జేడీయూ ఎమ్మెల్సీ దినేశ్ సింగ్ కుమార్తె కోమల్ సింగ్ గత ఎన్నికల్లో ఎల్జేపీ టికెట్పై పోటీ చేశారు. ఆ సీటు జేడీయూదేనని ఆయన చెబుతున్నారు. దీంతో ఇటీవల జరిగిన ఎన్డీఏ సమావేశంలో కోమల్ సింగ్, మహేశ్వర్ ప్రసాద్ కుమారుడి మధ్య వివాదం చెలరేగింది. దీంతో ఎవరో ఒకరు రెబల్ లేదా ఇండిపెండెంట్గా బరిలో దిగే అవకాశాలు లేకపోలేదు.

**జేడీయూ టికెట్పై పోటీకి యత్నం**

2020 జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా చకై స్థానం నుంచి పోటీ చేసి సుమిత్ సింగ్ గెలిచారు. తరువాత ఆయన జేడీయూకు మద్దతు తెలిపారు. నీతీశ్ ప్రభుత్వంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. అయితే ఈసారి జేడీయూ టికెట్ తో పోటీ చేయాలని సుమిత్ సింగ్ సిద్ధమవుతున్నారు. అంతేకాకుండా, డుమ్రాన్, కర్హాగర్, అరా, మహువా, దానాపుర్, కుమ్రార్, దిఘా సహా అనేక స్థానాలకు బహుళ పోటీదారులు ఉన్నారు. సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ప్రకటన తర్వాతే ఎంతమంది తిరుగుబాటుదారులు ఎన్నికల్లో పోటీ చేస్తారో స్పష్టంగా తెలుస్తుంది.

**‘కార్యకర్తలకు ఎప్పుడూ మొండిచెయ్యే’**

అభ్యర్థులకు టికెట్ల కేటాయింపులో రాజకీయ పార్టీలకు పారదర్శకత లేదని రాజకీయ విశ్లేషకుడు ప్రవీణ్ బాగి అన్నారు. టికెట్ కేటాయింపు విషయానికి వస్తే ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలను తరచుగా నిర్లక్ష్యం చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. అలాగే టికెట్ల కేటాయింపులో ధనబలం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పార్టీలు టికెట్లను అమ్ముతున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ ఆరోపణ చాలా తరచుగా చిన్న పార్టీలపై వస్తుందని వెల్లడించారు. అందుకే చాలా మంది సీనియర్ నాయకులు తమ పార్టీ టికెట్ నిరాకరించినప్పుడు రెబల్స్గా మారి ఎన్నికల బరిలోకి దిగుతారని పేర్కొన్నారు.”పలు కారణాల వల్ల ఎన్నికల్లో రెబల్స్ పెద్ద పెద్ద సంఖ్యలో పోటీ చేస్తారు. ఇదేమీ కొత్తే కాదు. ప్రతి ఏటా రెబల్స్ ఎన్నికల్లో పోటీ చేసి అనేక సీట్లలో గెలుపు, ఓటములను ప్రభావితం చేస్తారు. ఈసారి కూడా రెబల్స్ 20కి పైగా సీట్లలో పోటీ చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి.” అని రాజకీయ విశ్లేషకుడు ప్రవీణ్ బాగి పేర్కొన్నారు.

**‘టికెట్ ఆశతో ఇతర పార్టీల్లోకి జంప్’**

చాలా మంది నాయకులు టికెట్ ఆశతో ఇతర పార్టీలలో చేరుతారని, కానీ అది జరగనప్పుడు వారు తిరుగుబాటు చేస్తారని రాజకీయ నిపుణుడు సునీల్ పాండే అన్నారు. అదేవిధంగా కొన్నిసార్లు వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ లభించినప్పుడు, నాయకులు రెబల్గా మారి పోటీ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈసారి కూడా ఈ పరిస్థితులు కనిపిస్తున్నాయి.” అని సునీల్ పాండే వెల్లడించారు. 2010, 2015, 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల డేటాను పరిశీలిస్తే, మొత్తం 34 మంది బీజేపీ అభ్యర్థులు, 26 మంది జేడీయూ అభ్యర్థులు రెబల్స్ గా పోటీ చేశారు. రెండు పార్టీలు పోటీ చేసిన సీట్లను పరిగణనలోకి తీసుకుంటే, బీజేపీ 2010లో 102, 2015లో 157, 2020లో 110 సీట్లలో పోటీ చేసింది. జేడీయూ 2010లో 141, 2015లో 101, 2020లో 115 సీట్లలో బరిలో దిగింది. ఈ మూడు ఎన్నికలలోనూ ఆర్జేడీ నాయకులు 12 మంది, కాంగ్రెస్ నుంచి ఏడుగురు మాత్రమే రెబల్స్గా పోటీ చేశారు. ఆర్జేడీ 2010లో 168, 2015లో 101, 2020లో 144 స్థానాల్లో పోటీ చేసింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ, మహాఘట్ బంధన్కు చెందిన 29 మంది రెబల్స్ మూడో స్థానంలో నిలిచారు. ఇందులో 19 మంది ఎన్డీఏ, పది మంది మహాఘట్ బంధన్ రెబల్స్ ఉన్నారు.

**ఈ సారి వారిలో కొందరికి టికెట్ కష్టమే!**

బిహార్లో 70– 80 ఏళ్ల మధ్య వయసు గల 31 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈసారి, ఈ ఎమ్మెల్యేలలో చాలా మందికి టికెట్లు దక్కకపోవచ్చు. దీంతో అనేక మంది నాయకులు తిరుగుబాటు వైఖరిని అవలంబించే అవకాశం ఉంది. ఈ క్రమంలో రెబల్స్, ఇండిపెండెంట్గా పోటీ చేస్తారు. అయితే, గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థుల విజయాల శాతం చాలా తక్కువగా ఉంది.

2010లో 1,342 మంది స్వతంత్రులు పోటీ చేశారు. వారిలో ఆరుగురు మాత్రమే గెలిచారు. 1,324 మంది డిపాజిట్లు కోల్పోయారు.

2015లో 1,150 మంది స్వతంత్రులు పోటీ చేశారు. వారిలో నలుగురు మాత్రమే గెలిచారు. 1,132 మంది డిపాజిట్లు గల్లంతయ్యాయి.

2020లో 1,299 మంది స్వతంత్రులు ఎన్నికల్లో పోటీ చేశారు. ఒకరు మాత్రమే గెలిచారు. 1,284 మందికి డిపాజిట్లు రాలేదు.

2020లో 1,299 మంది స్వతంత్రులు ఎన్నికల్లో పోటీ చేశారు, ఒకరు మాత్రమే గెలిచారు. 1,284 మంది డిపాజిట్లు గల్లంతయ్యాయి.



# అగ్రరాజ్యంలో ఆర్థిక కల్లోలం

## అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ మొదలు
## గత 6 సంవత్సరాల్లో ఇదే తొలిసారి

**కీలక నిధుల బిల్లులకు ఆమోదం లభించకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లింది. గత ఆరేళ్లలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం అర్ధరాత్రి గడువు ముగియగానే ఈ ప్రక్రియ మొదలైంది. షట్‌డౌన్‌కు కారణం: డెమొక్రాట్లు తమ డిమాండ్లను తీర్చాలని కోరుతూ, రిపబ్లికన్ల నిధుల బిల్లును అడ్డుకున్నారు. దీంతో ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రభావం దాదాపు 7,50,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు పనికి రావద్దని ఆదేశాలు అందుకున్నారు మరిన్ని వివరాలలోకి వెళితే....**

అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనత మరోసారి బయటపడింది. ఆర్థిక అనిశ్చితి, నిధుల లేమి కారణంగా అగ్రరాజ్యంలో బుధవారం షట్ డౌన్ మొదలైంది. అమెరికా ప్రభుత్వం ఏడు సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆర్థిక సంక్షోభంలో పడబోతోంది. ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాలన్నీ స్తంభించే పరిస్థితి కన్పిస్తోంది. దీనిని నివారించాలంటే వ్యయ బిల్లుపై ప్రతిపక్ష డెమొక్రాట్లతో రిపబ్లికన్ పార్టీ చేతులు కలపాల్సి ఉంటుంది. లేకుంటే అన్నీ కాకపోయినా కొన్ని ప్రభుత్వ సేవలైనా తాత్కాలికంగా నిలిచిపోతాయి. బడ్జెట్పై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు అమెరికాలో సహజమే అయినప్పటికీ వ్యయ బిల్లు విషయంలో తలెత్తిన విభేదాలు ఉద్రిక్తతకు దారితీశాయి.

దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలోని అమెరికా సర్కారుకు మరో 7 వారాలకు సరిపడా నిధులను కేటాయించేందుకు ఉద్దేశించిన బిల్లుకు చుక్కెదురైంది. దాని అమలుపై అమెరికా సెనేట్లో నిర్వహించిన ఓటింగ్లో ట్రంప్ ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార రిపబ్లికన్ పార్టీ మెజారిటీని సాధించలేకపోయింది. ఈ బిల్లు ఆమోదానికి సెనేట్లో రిపబ్లికన్ పార్టీ తప్పకుండా 60 ఓట్లు సాధించాలి. కానీ తాజాగా సెనేట్లో నిర్వహించిన ఓటింగ్లో రిపబ్లికన్ పార్టీ 55, విపక్ష డెమొక్రటిక్ పార్టీ 45 ఓట్లను సాధించాయి. ఈ రెండు పార్టీలు సమన్వయం చేసుకుంటేనే, ట్రంప్ సర్కారుకు నిధుల కేటాయింపుతో ముడిపడిన బిల్లు ఆమోదానికి మార్గం సుగమం అవుతుంది. ఈ బిల్లులోని ప్రతిపాదనలపై ఇరుపార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఫలితంగా అది ఆమోదం పొందలేదు. పర్యవసానంగా అమెరికాలో షట్డౌన్ మొదలైంది.

**7.50 లక్షల మంది ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్థకం :** అమెరికా ప్రభుత్వ షట్డౌన్ కారణంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న దాదాపు 7.50 లక్షల మంది కేంద్ర సర్కారు ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. రెండోసారి దేశ అధ్యక్షుడు కాగానే చాలామందిని ఉద్యోగాల నుంచి ట్రంప్ తొలగించారు. ఇప్పుడు మరింత మంది అమెరికన్ల ఉద్యోగాలకు గండం వచ్చి పడింది. ఏయే ప్రభుత్వ విభాగాలకు ఎంతమంది సిబ్బంది అవసరం ? అవసరానికి మించి ఎంతమంది ఉన్నారు ? అనే లెక్కలను ట్రంప్ సర్కారు సేకరిస్తోంది. దీనిప్రకారం ఉద్యోగ కోతలు జరుగుతాయని అంటున్నారు.షట్ డౌన్ కారణంగా చాలా అమెరికా ప్రభుత్వ ఆఫీసులు మూతపడనున్నాయి. ఈ షట్డౌన్పై ట్రంప్ స్పందించారు. 'ఈ షట్ డౌన్ ఎఫెక్ట్తో కొన్ని ఆఫీసులు శాశ్వతంగా మూతపడొచ్చు. పెద్దసంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపులు జరగొచ్చు. దేశ ఆర్థిక వ్యవస్థకు చేటు చేసే అన్ని అంశాలను తొలగిస్తాం' అని ప్రకటించడం గమనార్హం. షట్డౌన్ వల్ల అమెరికాలోని విద్య, పర్యావరణం, వంటి పలు కీలకమైన సేవా విభాగాలపైనా ప్రతికూల ప్రభావం పడనుంది. ఇక ఇదే సమయంలో దేశంలోని అక్రమ వలసదారులను గుర్తించి, స్వదేశాలకు పంపించే ప్రక్రియను సైతం ట్రంప్ సర్కారు వేగవంతం చేయనుంది. ప్రభుత్వానికి నిధుల కేటాయింపునకు విపక్ష డెమొక్రటిక్ పార్టీ సహకరించడం లేదని, ఈపరిస్థితుల్లో తన విచక్షణ ప్రకారం నిర్ణయాలు తీసుకుంటానని ట్రంప్ అంటున్నారు. అవసరానికి మించి ఉన్న ఉద్యోగులను, అవసరం లేని ప్రభుత్వ పథకాలను తొలగిస్తానని తేల్చి చెబుతున్నారు. మిలిటరీ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి అత్యవసర సేవలు అందించే ఉద్యోగులు విధుల్లో కొనసాగాల్సి ఉంటుంది, అయితే వారికి వెంటనే జీతాలు అందవు. షట్‌డౌన్ ముగిసిన తర్వాతే పాత బకాయిలు చెల్లిస్తారు. నేషనల్ పార్క్‌లు, మ్యూజియంలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు మూతపడతాయి. సోషల్ సెక్యూరిటీ, మెడికేర్ వంటి కొన్ని సేవలకు మాత్రం ఎలాంటి అంతరాయం ఉండదు. ఈ షట్‌డౌన్ ఎక్కువ కాలం కొనసాగితే, అది అమెరికా ఆర్థిక వృద్ధిని మందగింపజేసి, మార్కెట్లపై ప్రతి కూల ప్రభావం చూపుతుంది. విశ్లేషకుల అంచనా ప్రకారం, ప్రతి వారానికి 0.1 నుంచి 0.2 పాయింట్లు ఆర్థిక వృద్ధి తగ్గే అవకాశం ఉంది.




**ఈ విభాగాలకు ఢోకా లేదు :** షట్డౌన్ వల్ల ప్రభావితం కాని విభాగాల జాబితాలో వైద్యసేవలు, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. వీటి అమలును యధాతథంగా కొనసాగిస్తారు. అయితే రోగులకు కొన్ని నిర్దిష్ట వైద్య సేవలు అందడంలో జాప్యం జరగొచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది కొరత ఏర్పడొచ్చు. అమెరికా రక్షణ విభాగం పెంటగాన్, దేశ అంతర్గత భద్రతా విభాగం హోం ల్యాండ్ సెక్యూరిటీలోని పనులు సైతం ప్రతికూలంగా ప్రభావితం కావు. వాటిలోని ఉద్యోగులపై ఎలాంటి ప్రభావం పడదు. వాషింగ్టన్లో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద స్మిత్సోనియన్ మ్యూజియం కాంప్లెక్స్ వచ్చే సోమవారం (అక్టోబరు 6) వరకు తెరిచి ఉంటుందని అంటున్నారు. అయితే ప్రస్తుతం ఆ మ్యూజియంలలో సరిపడా సిబ్బంది అందుబాటులో లేరని సమాచారం. తక్కువ మంది సిబ్బందితో వాటిని నిర్వహించడం చాలా రిస్కీ అని, సరిపడా మానవ వనరులు అందుబాటులోకి వచ్చే వరకు స్మిత్సోనియన్ మ్యూజియం కాంప్లెక్సు మూసివేయాలని ట్రంప్ సర్కారును కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

**ట్రంప్ VS డెమొక్రాట్లు :** 'ప్రభుత్వ షట్ డౌన్ జరగనిచ్చేది లేదు' అని తాజాగా అమెరికా సెనేట్లో ఓటింగ్కు ముందు ట్రంప్ చెప్పారు. అయితే అంచనాలు తలకిందులు అయ్యాయి. ఓటింగ్లో డెమొక్రాట్లు 45 ఓట్లను సాధించారు. 60 ఓట్ల మెజారిటీకి స్వల్ప దూరంలో (55 ఓట్లు) అధికార రిపబ్లికన్ పార్టీ నిలిచిపోయింది. అమెరికన్ల ఆరోగ్య సేవల రాయితీలకు నిధులను సత్వరం విడుదల చేసేందుకు ఒప్పుకుంటేనే, నిధుల కేటాయింపు బిల్లు ఆమోదానికి సహకరిస్తామని డెమొక్రాట్లు తేల్చి చెబుతున్నారు. అయితే అందుకు ట్రంప్ ససేమిరా అంటున్నారు. ఈవిషయంలో డెమొక్రాట్లతో సంప్రదింపులకు ఆయన అంగీకరించడం లేదు. డెమొక్రటిక్ పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఒక కార్టూన్ వీడియోను సైతం పోస్ట్ చేశారు. దేశ అవసరాలు, ప్రాధాన్యతల ప్రకారం బడ్జెట్ కేటాయించేందుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధంగా లేదని డెమొక్రటిక్ పార్టీ వర్గాలు విమర్శిస్తున్నాయి. దీని ప్రతికూల పర్యవసానాన్ని అమెరికన్లు ఎదుర్కొంటున్నారని వారు అంటున్నారు.

**బీమా సబ్సిడీలపై పట్టు :** నిధుల విషయంలో రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య విభేదాలు రావడానికి ప్రధాన కారణం ఏమిటంటే ఆరోగ్య బీమా కోసం ఇస్తున్న తాత్కాలిక పన్ను మినహాయింపును శాశ్వతం చేయాలని డెమొక్రాట్లు పట్టుపడుతున్నారు. సబ్సిడీలను కొనసాగిస్తే లక్షలాది మంది అమెరికన్లకు ఆరోగ్య బీమాపై చేస్తున్న ఖర్చు భారం తగ్గుతుందని వారు అంటు న్నారు. అయితే డెమొక్రాట్ల సూచనను రిపబ్లికన్లు అంగీకరించడం లేదు. కాంగ్రెస్లోని రెండు ఛాంబర్లను రిపబ్లికన్లే నియంత్రిస్తున్నారు. కానీ సెనెట్ (ఎగువ ఛాంబర్)లో వ్యయ బిల్లు ఆమోదం పొందాలంటే దానికి ఇంకా 60 ఓట్లు అవసరం అవుతాయి.

**2018లో కూడా :** ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు కూడా%ౌ%అంటే 2018లో సుమారు 35 రోజుల పాటు షట్డౌన్ జరిగింది. అది అమెరికా చరిత్రలోనే సుదీర్ఘ షట్డౌన్గా నిలిచింది. అప్పుడు 3,80,000 మంది ఉద్యోగులను తొలగించారు. 4.2 లక్షల మంది జీతం లేకుండా పనిచేయాల్సి వచ్చింది. అప్పుడు అమెరికాకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రభుత్వ సేవలకు అంతరాయం ఏర్పడింది.

**ఏయే విభాగాలపై ప్రభావం? :** సామాజిక భద్రత (సోషల్ సెక్యూరిటీ), వైద్య భీమా (మెడికేర్) లబ్ధిదారులపై ఈ షట్డౌన్ ప్రభావం ఉండదు. ఇవి ప్రత్యేక చట్టాల ద్వారా కాంగ్రెస్ ఆమోదిస్తుంది. వీటికి వార్షిక నిధులు ముందుగానే కేటాయించబడతాయి. అయితే, జాతీయ ఉద్యానవనాలు, మ్యూజియాలు, పరిశోధనా సంస్థలు వంటివి మూతపడతాయి. పాస్పోర్ట్, వీసా సేవలు ఆలస్యమవుతాయి. ఆహార భద్రత తనిఖీలు, పర్యావరణ నిబంధనల అమలు కూడా ప్రభావితమవుతాయి. ప్రస్తుతం కాంగ్రెస్ సభ్యుల మధ్య ఎలాంటి రాజీ సూచనలు కనిపించడం లేదు. షట్డౌన్ ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. గతంలో 2018–19లో 35 రోజుల పాటు షట్డౌన్ జరిగింది, అది అమెరికా చరిత్రలోనే అతి సుదీర్ఘమైనది. అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో అది సంభవించింది.

**బివిరమణ - 94407 40015**



## భారత్ పై ప్రభావం ?

అమెరికాలో ప్రారంభమయ్యే షట్డౌన్ వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం ఉంటుంది. దీనివల్ల భారత్పై కూడా ప్రభావం పడే ఛాన్స్ ఉంటుంది. ముఖ్యంగా భారత్ స్టాక్ మార్కెట్ల నుంచి అమెరికాకి చెందిన పెట్టుబడి దారులు డబ్బులు వెనక్కి తీసుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల భారత్లో స్టాక్ మార్కెట్లు కాస్త బలహీనపడొచ్చు. అంతేకాదు ఐటీ సర్వీసులపై కూడా ఈ ప్రభావం పడనుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ట్రంప్ సర్కారుకు ఇది మూడోసారి

గతంలో అమెరికా ప్రభుత్వ షట్డౌన్ జరిగినప్పుడు స్టాక్ మార్కెట్లు ప్రతి కూలంగా స్పందించాయి. అయితే ఈ షట్ డౌన్ కొంత భిన్నమైందని ప్రముఖ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకింగ్ కంపెనీ గోల్డ్మన్ సాచ్స్ తెలిపింది. ఈ షట్డౌన్ వేళ ట్రంప్ సర్కారు సంస్కరణలు చేయాలని భావిస్తున్న విషయాన్ని గుర్తు చేసింది. ఈ పరిస్థితుల నడుమ వచ్చే శుక్రవారం రోజు (అక్టోబరు 3న) ట్రంప్ సర్కారు విడుదల చేసే నెలవారీ ఉద్యోగ కల్పన సమాచారం వైపే అందరి చూపు ఉంది. దేశ అధ్యక్షుడి హోదాలో ప్రభుత్వానికి నిధుల కొరతను ట్రంప్ ఎదుర్కోవడం ఇది మూడోసారి. ఈ ఏడాదే ఆయన రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయ్యారు. ఈ విడత పాలనలో ప్రభుత్వానికి నిధుల కొరతను ట్రంప్ ఎదుర్కోవడం మాత్రం ఇదే ఫస్ట్ టైం.



# ఒక్క రోజే 3 సెంచరీలు

## భారత్ - వెస్టిండీస్ తొలి టెస్టు- ఆధిక్యంలో టీమ్ఇండియా



భారత్- వెస్టిండీస్ మధ్య అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు . తొలి రోజు ఆట ముగిసేసరికి టీమ్ఇండియా 2 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది.

తొలి రోజు 121 -2 తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్, ఇవాళ మరో 327 రన్స్ స్కోర్ చేసింది. ఆట ముగిసేసరికి టీమ్ఇండియా 448-5 స్కోర్తో ఉంది. దీంతో ప్రస్తుతం భారత్ 286 పరుగులు ఆధిక్యంలో ఉంది. రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్ ముగ్గురూ సెంచరీలతో రాణించారు. ప్రస్తుతం క్రీజులో జడేజా (104), వాషింగ్టన్ సుందర్ (9) ఉన్నారు. వెస్టిండీస్ బౌర్లలో రోస్టన్ ఛేజ్ 2, ఖరే పిరీ, జమెల్ వారికన్, జయ్డెన్ సీల్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

అంతకుముందు టాస్ నెగ్గిన విండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్లో విండీస్ 162 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జస్టిన్ గ్రేవ్స్ (32 పరుగులు) టాప్ స్కోరర్. ఓపెనర్లు జాన్ కాంమెల్ (8), చందర్పాల్ (0) స్వల్ప స్కోర్లు చేశారు. అలిక్ (12), బ్రెండన్ కింగ్ (13), రోస్టన్ ఛేజ్ (24), షయ్ హెూప్ (26), పెర్రి (11), వారికన్ (8), లేన్ (1) అందరూ స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4, జస్ప్రీత్ బుమ్రా 3, కుల్దీప్ 2, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్లు దక్కించుకున్నారు.

**జడ్డూ రికార్డ్ :** ఈ మ్యాచ్లో జడ్డు సెంచరీతో అదరగొట్టాడు. ఇటీవల ఇంగ్లాండ్ పర్యటనలో అదరగొట్టిన జడ్డూ, మరోసారి తన ఫామ్ చాటుకున్నాడు. ఈ క్రమంలోనే అరుదైన ఘనత సాధించాడు. టెస్ట్ క్రికెట్లో అత్యధిక సిక్సు బాదిన భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనిని అధిగమించాడు. ఈ మ్యాచ్లో కరేబియన్ బౌలర్ జోమెల్ వారికన్ వేసిన బంతి, జడేజా అద్భుతమైన సిక్సౌ మలిచాడు.

**రాహుల్ అదరహో :** ఓపెనర్ కేఎల్ రాహుల్ అద్భుత శతకంతో సత్తా చాటాడు. మొదటి రోజు అర్ధశతకం పూర్తి చేసిన అతడు, రెండో రోజు లంచ్కు కొద్ది నిమిషాల ముందు 100 పరుగుల మార్క్ అందుకున్నాడు. 190 బంతుల్లో అతడు సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్లో 12 ఫోర్లు ఉన్నాయి. టెస్టుల్లో అతడికిది 11వ సెంచరీ. కానీ స్వదేశంలో మాత్రం రెండో శతకమే. ఇంతకుముందు 2016లో చెన్నైలో ఇంగ్లాండ్పై సెంచరీ నమోదు చేశాడు. అయితే, లంచ్ తర్వాత బ్యాటింగ్కు తిరిగి వచ్చిన రాహుల్, ఒక్క పరుగు కూడా జోడించకుండా పెవిలియన్కు చేరాడు. అంతకుముందు, కెప్టెన్ శుభ్మన్ గిల్ 100 బంతుల్లో 50 పరుగులు చేశాడు.

**సిరాజ్ రికార్డ్ :** 2025 క్యాలెండర్ ఇయర్లో అత్యధిక వికెట్లు (31 వికెట్లు) సాధించిన బౌలర్గా మహ్మద్ సిరాజ్ రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా బౌలర్లు మిచెల్ స్టార్క్ (29 వికెట్లు), నాథన్ లైయన్ (24వికెట్లు), వెస్టిండీస్ పేసర్ షామర్ జోసెఫ్ (22 వికెట్లు)లను వెనక్కి నెట్టాడు.సిరాజ్ ఇటీవలి కాలంలో టీమ్ఇండియా బౌలింగ్ దళంలో కీలక ఆటగాడిగా మారాడు. కొత్త బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను ఆటలోకి రానీయకుండా చేయడంలోనూ, క్రీజులో స్థిరపడిన ఆటగాళ్లను తన వేగవంతమైన బౌ లింగ్తో పెవిలియన్కు చేర్చడంలోనూ సిద్ధహస్తుడిగా నిరూపించుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో బౌలింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.

**విండీస్ తొలి ఇన్నింగ్స్+** అంతకుముందు టాస్ నెగ్గిన విండీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ భారత బౌల్లర్లు తొలి ఇన్నింగ్స్లో విండీస్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. దీంతో విండీస్ 162 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జస్టిన్ గ్రేవ్స్ (32 పరుగులు) టాప్ స్కోరర్. ఓపెనర్లు జాన్ కాంమెల్ (8), చందర్పాల్ (0) స్వల్ప స్కోర్లు చేశారు. అలిక్ (12), బ్రెండన్ కింగ్ (13), రోస్టన్ ఛేజ్ (24), షయ్ హెూప్ (26), పెర్రి (11), వారికన్ (8), లేన్ (1) అందరూ స్వల్ప స్కోర్లకే వెను దిరిగారు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 4, జస్ప్రీత్ బుమ్రా 3, కుల్దీప్ 2, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్లు దక్కించుకున్నారు.

తుది జట్లు : భారత్ : యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్మన్ గిల్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

**వెస్టిండీస్ :** టాగెనరైన్ చందర్పాల్, జాన్ కాంప్బెల్, అలిక్ అథానాజ్, బ్రాండన్ కింగ్, షాయ్ హెూప్ (వికెట్ కీపర్), రోస్టన్ చేజ్ (కెప్టెన్), జస్టిన్ గ్రీవ్స్, జోమెల్ వారికన్, ఖరీ పియర్, జోహాన్ లేన్, జేడన్ సీల్స్



## 10 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ గ్రాండ్ విక్టరీ

### చిత్తుగా ఓడిన సౌతాఫ్రికా



2025 మహిళల వన్డే వరల్డ్?కప్?లో ఇంగ్లాండ్ ఘనంగా బోణీ కొట్టింది. శుక్రవారం సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్?లో 10 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా మహిళల జట్టు 69 పరుగులకే కుప్పకూలింది. 20.4 ఓవర్లలోనే వికెట్లన్నీ కోల్పోయింది. 70 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ 14.1 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 73 పరుగులు చేసింది. ఓపెనర్లు టామి బెమూంట్ (21), అమీ జోన్స్ ( 40) ఇద్దరే మ్యాచ్?ను ఫినిశ్ చేసేశారు. స్కోర్లు : సౌతాఫ్రికా - 69-10 (20.4) , ఇంగ్లాండ్- 73-0 (14.1)

## : సోషల్ మీడియాకు ఎంఎస్ ధోనీ దూరం

### కనీసం ఫోన్ చేసినా ఎత్తడు.. భారత క్రికెటర్ షాకింగ్ వ్యాఖ్యలు



ఎంఎస్ ధోనీని కెప్టెన్ కూల్ అని ఊరికే అనరు. మైదానంలో ఎంత కఠిన పరిస్థితుల్లోనైనా అతను ప్రశాంతంగా, సంయమనంతో ఉంటాడు. టీమ్ ఇండియాకు అత్యంత సక్సెస్ ఫుల్ కెప్టెన్లలో ఒకరైన ధోనీ, ఐపీఎల్లో కూడా చెన్నై సూపర్ కింగ్స్?ను 5 సార్లు ఛాంపియన్షిప్ అందించాడు. ధోనీ కోట్ల మంది యువకులకు ఆదర్శం, అయితే అతను సోషల్ మీడియాకు మాత్రం చాలా దూరంగా ఉంటాడు. ధోనీతో పాటు సీఎస్కే జట్టులో భాగమైన భారత క్రికెటర్ సాయి కిషోర్, ధోనీ ఫోన్ అస్సలు ఎత్తడని, అది ఎలా తనపై ప్రభావం చూపిందో తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఎంఎస్ ధోనీ నాయకత్వంలో ఐపీఎల్ ఆడిన భారత క్రికెటర్లు లేదా విదేశీయులు అయినా సరే, అందరూ ధోనీ కెప్టెన్సీని, అతని ప్రవర్తనను పొగుడుతూనే ఉంటారు. అతను ఆటగాళ్లతో బాగా కనెక్ట్ అవుతాడు. వారి నుండి విషయాలు నేర్చుకుంటూ ఉంటాడు. అయితే సాయి కిషోర్ మాత్రం ధోనీ గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు.సాయి కిషోర్ ఐపీఎల్ కెరీర్ 2020లో చెన్నై సూపర్ కింగ్స్ తో ప్రారంభమైంది. అప్పుడు చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని 20 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. రెండు సీజన్లలో జట్టులో భాగమైనప్పటికీ, అతనికి ఆడే అవకాశం రాలేదు. 2022లో, గుజరాత్ టైటాన్స్ అతన్ని 3 కోట్ల రూపాయలకు కొని తమ జట్టులో చేర్చుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ లో ఉన్నప్పుడు ధోనీ నుండి తాను ఏమి నేర్చుకున్నాడో సాయి కిషోర్ వివరించారు.ప్రోవోక్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సాయి కిషోర్ మాట్లాడుతూ.. "నేను ఎంఎస్ ధోనీ నుంచి చాలా నేర్చుకున్నాను. అతను తన ఫోన్ అస్సలు ఎత్తేవాడు కాదు. మ్యాచ్లకు వెళ్ళేటప్పుడు తన ఫోన్ను హెూటల్ రూమ్లోనే వదిలిపెట్టి వెళ్ళేవాడు. అతను సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉండేవాడని చెప్పారు."సోషల్ మీడియాకు కనెక్ట్ అయి ఉండటం నిజంగా అవసరమా అని నేను నన్ను నేనే ప్రశ్నించుకునేవాడిని. అందుకే అతన్ని చూసి నాకు స్ఫూర్తి కలిగింది" అని సాయి కిషోర్ అన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి క్రికెటర్ సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటున్నాడు. ఇది డబ్బు సంపాదించడానికి, అభిమానుల సంఖ్యను పెంచుకోవడానికి ఒక మార్గం కూడా. కానీ ఎంఎస్ ధోనీ మాత్రం సోషల్ మీడియాలో చాలా తక్కువగా యాక్టివ్గా ఉంటాడు. పండుగలైనా, ఎవరి పుట్టినరోజైనా లేదా ఏదైనా పెద్ద ఈవెంట్ అయినా, ధోనీ చాలా అరుదుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాడు. ధోనీ ఈ ప్రశాంతమైన లైఫ్ స్టైల్, ఫోన్కు, సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వంటి అలవాట్లే అతను మైదానంలో కెప్టెన్ కూల్?గా ఉండటానికి ఒక ప్రధాన కారణమని సాయి కిషోర్ వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. ఇది యువ క్రికెటర్లకు, సాధారణ ప్రజలకు కూడా ఒక మంచి గుణపాఠం.

# మీరాబాయి చాను అదరహో!

## వెయిట్ లిఫ్టింగ్లో భారత్కు మెడల్

వెయిట్ లిఫ్టింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్లో భారత స్టార్ మహిళా వెయిట్లిఫ్టర్ మీరాబాయి చాను అద్భుత ప్రదర్శన చేసింది. 48 కిలోల విభాగంలో మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకుంది. నార్వేలో జరిగిన ప్రతిష్టాత్మక పోటీలో మీరాబాయి చాను మొత్తం 199 కిలోల( స్నాచ్ లో 84 కిలోలు, క్లీన్ అండ్ జర్క్లో 115 కిలోలు) బరువు ఎత్తింది. గతంలో రెండు సార్లు మెడల్ సాధించిన ఈ టోర్నమెంట్లో ఇప్పుడు మరోసారి అదరగొట్టింది.

మహిళల 48 కిలోల విభాగంలో స్వర్ణాన్ని కోల్పోయి, వెండి పథకంతో ముగించింది. మీరాబాయి స్నాచ్లో తన మొదటి ప్రయత్నంలోనే 84 కిలోలు ఎత్తింది. అయితే, తర్వాత రెండు లిఫ్టను 87 కిలోల వద్ద తడబడింది. దీంతో ఆమె పోడియం ఫినిషింగ్ కోసం పోటీలో ఉండటానికి క్లీన్ అండ్ జెర్క్లో 110 కిలోలకు పైగా వెయిట్ చేయాల్సి వచ్చింది. అయితే మీరాబాయి క్లీన్ అండ్ జెర్క్లో రాణించింది. 109 కిలోల బరువుతో ప్రారంభించి, 112 కిలోలకు మెరుగుపడి, 115 కిలోల లిఫ్ట్తో ముగించింది. ఈవిధంగా ఆమె మొత్తం 199 కిలోల బరువు ఎత్తి సిల్వర్ సొంతం చేసుకుంది.




ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్-గమ్ 213 కిలోలు ఎత్తి వరల్డ్ రికార్డు సాధించి, గోల్డ్ మెడల్ను గెలుచుకుంది.

మీరాబాయికి 2022 ఎడిషన్లో విజయం తర్వాత ప్రస్తుతమిది రెండో సిల్వర్ మెడల్. మొత్తం మీద, ఈ ఈవెంట్లో ఇది మీరాబాయ్కు మూడో పతకం. 2017లో జరిగిన ఈ ఈవెంట్లో ఆమె బంగారు పతకాన్ని సాధించింది. ఓవరాల్గా ఆమెకు ఇది 14వ ఇంటర్నేషనల్ మెడల్. తన ఖాతాలో 2021 టోక్యో ఒలింపిక్స్లో రజతం, కామన్వెల్త్ క్రీడల్లో మూడు పతకాలు (2018, 2022లో స్వర్ణం, 2014లో రజతం), కామన్వెల్త్ ఛాంపియన్షిప్లలో అయిదు (నాలుగు స్వర్ణాలు, ఒక రజతం), 2020 ఆసియా ఛాంపియన్షిప్లో ఒక బ్రాంజ్ పతకం, 2016 దక్షిణాసియా క్రీడల్లో ఒక గోల్డ్ ఉన్నాయి

లవ్ప్రీత్ సింగ్, గతంలో కామన్వెల్త్ గేమ్స్లో కాంస్య పతకం సాధించిన భారత వెయిట్లిఫ్టర్గా, ఇప్పుడు పురుషుల బృందానికి నాయకత్వం వహిస్తున్నాడు. అజిత్ నారాయణ, అజయ్ బాబు వల్లూరి ఇద్దరూ కామన్వెల్త్ చాంపియన్షిప్లో స్వర్ణాలు గెలిచిన విజయవంతమైన క్రీడాకారులు.

### భారత బృందం

**(2025 వరల్డ్ వెయిట్లిఫ్టింగ్ చాంపియన్షిప్స్)**

| మహిళలు: | పురుషులు: |
|---|---|
| మీరాబాయి చాను (48 కిలోలు) | రిషికాంత్ సింగ్ చనంబం (60 కిలోలు) |
| కోయెల్ బార్ (53 కిలోలు) | ముత్తుపాండి రాజా (65 కిలోలు) |
| బింద్యారాణి దేవి సోరోఖైబం (58 కిలోలు) | అజిత్ నారాయణ (71 కిలోలు) |
| నిరుపమా దేవి సేరామ్ (63 కిలోలు) | అజయ్ బాబు వల్లూరి (79 కిలోలు) |
| హర్జిందర్ కౌర్ (69 కిలోలు) | అభిషేక్ నిపానే (88 కిలోలు) |
| వన్షిత వర్మ (86 కిలోలు) | దిల్బాగ్ సింగ్ (94 కిలోలు) |
| మెహక్ శర్మ (86 కిలోలు పైన) | లవ్ప్రీత్ సింగ్ (110 కిలోలు పైన) |

## తిలక్ వర్మ.. సెంచరీ జస్ట్ మిస్!

కాన్పూర్ వేదికగా ఆస్ట్రేలియా-ఎతో జరుగుతున్న రెండో వన్డేలో భారత్-ఎ జట్టు బ్యాటర్లు తేలిపోయారు. టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన భారత్ తమ నిర్ణయానికి ఏ మాత్రం న్యాయం చేయలేకపోయింది. 45.5 ఓవర్లలో 246 పరుగులకు ఇండియా-ఎ జట్టు ఆలౌటైంది. భారత బ్యాటర్లలో తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

ఓ వైపు వికెట్లు పడుతున్నప్పటికి తిలక్ మాత్రం విరోచిత పోరాటం కనబరిచాడు. ఆచితూచి ఆడుతూ వీలుచిక్కిన ప్పుడల్లా బంతిని బౌండరీకి తరలించాడు. అయితే ఈ మ్యాచ్లో అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. 122 బంతులు ఎదుర్కొన్న తిలక్.. 5 ఫోర్లు, 4 సిక్సతో 94 పరుగులు చేశాడు. అతడితో పాటు రియాన్ పరాగ్(58) హాఫ్ సెంచరీతో రాణించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8)తో సహా అభిషేక్ శర్మ(0), ప్రభ్సిమ్రాన్ సింగ్(1) వంటి స్టార్ ప్లేయర్లు విఫలమయ్యారు.



# 21 నిమిషాల్లో 100 పరుగులు..

## 32 ఏళ్లుగా ఈ రికార్డును బీట్ చేసే ప్లేయర్ పుట్టలేదు




క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి చర్చ వచ్చినప్పుడల్లా బంతుల ఆధారంగా సాధించిన సెంచరీలు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ, టైం ఆధారంగా అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు ఇంగ్లాండ్ ఆల్రౌండర్ గ్లెన్ చాపెల్ పేరు మీద ఉంది. చాపెల్ 1993లో ఒక ఫస్ట్ క్లాస్ మ్యాచ్లో కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ బాది సంచలనం సృష్టించాడు. ఈ రికార్డు 32 సంవత్సరాల తర్వాత కూడా అజేయంగా నిలిచి ఉంది. లంకాషైర్ తరపున ఆడుతున్న చాపెల్ 1993 జూలై 15న గ్లామోర్గన్ పై ఈ అద్భుతాన్ని సాధించాడు. లంకాషైర్ రెండో ఇన్నింగ్స్లో బ్యాటింగ్ చేయడానికి దిగినప్పుడు, చాపెల్ ఓపెనర్గా క్రీజ్లోకి వచ్చాడు. క్రీజ్లోకి అడుగుపెట్టిన వెంటనే అతను బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాపెల్ కేవలం 21 నిమిషాల్లో, 27 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్లో అతని బ్యాట్ నుండి 10 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. సమయం పరంగా ఇది ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యంత వేగవంతమైన సెంచరీ.

అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన టమ్ మూడీ పేరు మీద ఉండేది. మూడీ 1990లో వార్విక్షైర్ పై గ్లామోర్గన్ తరపున ఆడుతూ కేవలం 26 నిమిషాల్లో సెంచరీ చేశాడు. చాపెల్, మూడీ రికార్డును బద్దలు కొట్టి కొత్త చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్లో లంకాషైర్ 310 పరుగులు చేసింది. సమాధానంగా, గ్లామోర్గన్ 303 పరుగులకు తమ ఇన్నింగ్స్ను డిక్లేర్ చేసింది. దీంతో లంకాషైర్కు కేవలం 7 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.

ఆ తర్వాత చాపెల్ ధనాధన్ ఇన్నింగ్స్తో లంకాషైర్ కేవలం 12 ఓవర్లలోనే 235 పరుగులు చేసి ఇన్నింగ్స్ను డిక్లేర్ చేసింది. గ్లామోర్గన్కు 243 పరుగుల లక్ష్యం లభించింది, దీనిని వారు కేవలం 52.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సాధించారు. చాపెల్ తుఫాన్ సెంచరీ జట్టును గెలిపించలేకపోయినప్పటికీ, క్రికెట్ చరిత్రలో ఈ ఇన్నింగ్స్ శాశ్వతంగా నిలిచిపోయింది.

గ్లెన్ చాపెల్ దేశీయ క్రికెట్ కెరీర్ అద్భుతంగా సాగింది. కానీ, అంతర్జాతీయ క్రికెట్లో అదృష్టం అతనితో లేదు. 2006లో అతను ఇంగ్లాండ్ తరపున వన్డే అరంగేట్రం చేశాడు, కానీ అదే మ్యాచ్లో గాయపడ్డాడు. కేవలం నాలుగు ఓవర్లు వేసిన తర్వాత అతన్ని మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు, ఆ తర్వాత అతనికి మళ్లీ ఇంగ్లాండ్ జట్టు జెర్సీ ధరించే అవకాశం రాలేదు.32 సంవత్సరాల తర్వాత కూడా చాపెల్ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. నేటి వేగవంతమైన క్రికెట్, టీ20 యుగంలో కూడా ఇంత తక్కువ సమయంలో సెంచరీ సాధించిన ఆటగాడు మరెవరూ రాలేదు. అందుకే క్రికెట్ అభిమానులకు ఈ ఇన్నింగ్స్ ఒక లెజెండరీ కథ కంటే తక్కువ కాదు.

## చరిత్ర సృష్టించిన జడేజా..

### దెబ్బకు కపిల్ దేవ్, ధోని రికార్డులు బ్రేక్

అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్తో జరుగుతున్న తొలి టెస్టులో జడేజా హాఫ్ సెంచరీతో మెరిశాడు. 2025 ఏడాదిలో టెస్టుల్లో జడేజా సగటు 75పైగా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు 605 పరుగులు చేశాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్షిప్ హిస్టరీలో జడేజా 45 మ్యాచ్లు ఆడి 43 సగటుతో 2451 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 18 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

**కపిల్ దేవ్ రికార్డు బ్రేక్..** ఇక ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్లో హాఫ్ సెంచరీతో సత్తాచాటిన జడేజా పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. టెస్టుల్లో ఐదు లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్కు వచ్చి అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన నాలుగో భారత ఆటగాడిగా జడేజా రికార్డు సృష్టించాడు. జడేజా ఇప్పటివరకు 28 హాఫ్ సెంచరీలు చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్(27) పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్లో కపిల్ దేవ్ ఆల్టైమ్ రికార్డును ఈ సౌరాష్ట్ర క్రికెటర్ బ్రేక్ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో వీవీయస్ లక్ష్మణ్(40) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత స్థానాల్లో ధోని(32), సౌరవ్ గంగూలీ(29) కొనసాగుతున్నాడు.అదేవిధంగా టెస్టుల్లో అత్యధిక సిక్సర్ల బాదిన భారత ఆటగాళ్ల జాబితాలో ఎంఎస్ ధోనిని జడేజా అధిగమించాడు. ధోని తన కెరీర్లో 78 టెస్టు సిక్సర్లు బాదగా.. జడేజా 79 కొట్టాడు. ఈ అరుదైన రికార్డు సాధించిన జాబితాలో భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తొలి స్థానంలో ఉన్నారు. సెహ్వాగ్ తన కెరీర్లో 91 సిక్సర్లు బాదగా.. పంత్ కూడా సరిగ్గా 90 సిక్సర్లు కొట్టాడు.



**టెస్టుల్లో భారత్ తరుపున అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్లు వీరే..**

రిషబ్ పంత్ - 47 మ్యాచ్లో 90 సిక్సర్లు
వీరేంద్ర సెహ్వాగ్ - 103 మ్యాచ్లో 90 సిక్సర్లు
రోహిత్ శర్మ - 67 మ్యాచ్లో 88 సిక్సర్లు
రవీంద్ర జడేజా - 86 మ్యాచ్లో 79 సిక్సర్లు
ఎంఎస్ ధోని - 90 మ్యాచ్లో 78 సిక్సర్లు

సూర్య
హైదరాబాద్
శనివారం
4 అక్టోబర్ 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


# డిసెంబర్ 5న అఖండ 2: తాండవం

'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హై-ఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం' పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 టీజర్ భారీ బజ్ క్రియేట్ చేసి అభిమానులను ఉర్రూతలూగించింది. మేకర్స్ మరింత ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేస్తూ సినిమా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. అఖండ 2: తాండవం డిసెంబర్ 5, 2025న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సీక్వెల్ ఒక గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. బోయపాటి శ్రీను బిగ్గెస్ట్ కాన్వాస్‌పై లార్జర్ దెన్ లైఫ్ మూవీ రూపొందిస్తున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో బాలకృష్ణ లాంగ్ హెయిర్, రగ్గడ్ బీర్డ్‌తో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. మెడ నిండా పవిత్ర మాలలు, ఆభరణాలు, చేతిలో భారీ త్రిశూలం, కాషాయం, గోధుమరంగు సంప్రదాయ దుస్తులు ఆయన లుక్‌కి మైథాలజికల్, డివైన్ వైబ్ జోడించాయి. మంచుతో నిండిన ప్రకాశవంతమైన బ్యాక్‌డ్రాప్‌లో కనిపించిన లుక్ అదిరిపోయింది. ఎస్. థమన్ అందిస్తున్న పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకి హై వోల్టేజ్ ఎనర్జీ అందించబోతోంది. అభిమానులు, మాస్ ఆడియెన్స్ బాలయ్య డివైన్ ఫెరోషియస్ అవతార్ కట్టిపడేసింది.



# మన శంకరవరప్రసాద్ గారు ఫస్ట్ సింగిల్



మెగాస్టార్ చిరంజీవి తన అప్ కమింగ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ "మన శంకరవరప్రసాద్‌గారు"తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ ప్రాజెక్ట్‌ను షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్‌తో కలిసి గ్రాండ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. దసరా సందర్భంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ ఆల్బమ్‌ని స్పెషల్ కాన్సెప్ట్ డిజైన్ చేశారు. ప్రతి పాటకీ మెగాఅన్న ప్రిఫిక్స్ జోడించి మెగా గ్రేస్, మెగా స్వాగ్, మెగా మాస్ అంటూ క్యురియాసిటీ క్రియేట్ చేశారు. ఈ ఐడియా ఫ్యాన్స్, మ్యూజిక్ లవర్స్‌ని ఆకట్టుకుంది. ఈ ఏడాది సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం ఆల్బమ్‌తో సంచలనం సృష్టించిన మ్యూజిక్ సెన్సేషన్ భీమ్స్ సిసిరోలియో, ఇప్పుడు మరోసారి పండుగ సందడి క్రియేట్ చేసే చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌తో రాబోతున్నారు. ఈ ఉదయం రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో అనిల్ రవిపూడి స్టైల్‌లోని సరదా టచ్, అలాగే లెజెండరీ సింగర్ ఉదిత్ నారాయణ్ పాడిన ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లని పరిచయం చేశారు. వీడియోలోని క్విర్కీ ప్రెజెంటేషన్ నవ్వులు పంచి మ్యూజిక్ ఫీవర్‌కి స్టేజ్ రెడీ చేసింది. మెగా గ్రేస్ ట్రాక్ ప్రోమోగా వచ్చిన మీసాల పిల్ల ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా, ఫస్ట్ బాల్ కే సిక్స్ కొట్టినట్లుగా ఉంది. నాస్టాల్జియా, మెలొడీ, యూనివర్సల్ అపీల్‌ని కలిపిన ఈ సాంగ్ అందరికీ నచ్చే హిట్ ట్యూన్ అవ్వడం ఖాయం.

# నాని34, విక్టరీ వెంకటేష్ క్లాప్‌తో లాంచ్

మాన్ ఆఫ్ ది మొమెంట్, వరుస సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్లతో తెలుగు సినిమా ప్రేక్షకులను అలరిస్తున్న వెర్సటైల్ యాక్టర్ నాని, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తన భారీ చిత్రం చనాని34ని అనౌన్స్ చేశారు. ఇది ఒక అంబిషస్ సినిమాటిక్ జర్నీకి ఆరంభం. ఈ పవర్‌ప్యాక్ ప్రాజెక్ట్‌కి 'ఓజీ' మెగా బ్లాక్‌బస్టర్‌తో భారీ విజయాన్ని అందుకున్న



స్టైలిష్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్ వెంకట్ బోయనపల్లి (నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్), అలాగే నాని స్వంత నిర్మాణ సంస్థ యూనానిమస్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ కాంబినేషన్ గ్రాండ్ స్కేల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి గ్యారంటీ ఇస్తోంది. దసరా శుభ సందర్భంగా ఈ సినిమా లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకకు విక్టరీ వెంకటేష్ హాజరై, ఫస్ట్ క్లాప్ కొట్టి బెస్ట్ విషెష్ అందించారు. నాని తండ్రి రాంబాబు ఘంటా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, నాని, నిర్మాత వెంకట్ బోయనపల్లి కలిసి స్క్రిప్ట్‌ను దర్శకుడు సుజీత్‌కి అందించారు. ఫస్ట్ షాట్ కి దర్శకులు రాహుల్ సంకృత్యాన్, శ్రీకాంత్ ఒదెల, శౌర్యువ్ కలిసి గౌవర దర్శకత్వం వహించారు. ఈ వేడుకకు దర్శకుడు రామ్ జగదీష్, నిర్మాత సుధాకర్ చెరుకూరితో పాటు పరిశ్రమలోని ప్రముఖులు హాజరయ్యారు. చనాని34 నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం. ప్రపంచ స్థాయి ప్రొడక్షన్, టెక్నికల్ విలువలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం విజువల్ స్పెక్టకిల్‌గా నిలవనుంది. యాక్షన్, ఎమోషన్, నాని సిగ్నేచర్ హ్యూమర్ మేళవింపుతో అన్ని వయసుల ప్రేక్షకులకు నచ్చే యూనివర్సల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది. స్క్రిప్ట్‌లో యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్‌ని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తూ, నానిని ఎప్పుడూ చూడని పాత్రలో చూపించబోతున్నారు సుజీత్. ఈ ప్రాజెక్ట్ ప్రతీ ఎలిమెంట్ హయ్యెస్ట్ స్టాండర్డ్స్‌కి చేరుకునేలా తీర్చిదిద్దుతామని నిర్మాత వెంకట్ బోయనపల్లి తెలిపారు. చనాని34 కోసం అభిమానులు మాత్రమే కాదు, పరిశ్రమ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

# ఓజీ సినిమా నాకు మళ్ళీ సినిమా చేయాలనే బలాన్ని ఇచ్చింది

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా, భారీ అంచనాల నడుమ సెప్టెంబర్ 25న థియేటర్లలో అడుగుపెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 24 రాత్రి నుంచే ప్రత్యేక షోలు ప్రదర్శించబడ్డాయి. మొదటి షో నుంచే అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది.



ముఖ్యంగా పవన్ కళ్యాణ్‌ను మునుపెన్నడూ చూడని విధంగా దర్శకుడు సుజీత్ చూపించిన తీరుకి అభిమానులు ఫిదా అయ్యారు. పవన్‌కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్, సుజీత్ దర్శకత్వ ప్రతిభ, ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్‌తో పాటు, చిత్ర బృందమంతా హాజరై విజయానందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ.. ఓజీ సినిమా అనేది మా అందరికి చాలా చక్కటి అనుభూతి. చాలా అరుదుగా సినిమాలు హిట్ అవుతూ ఉంటాయి, గ్రేట్ కలెక్షన్స్ వస్తుంటాయి. కానీ, ఒక సెలబ్రేషన్ లాగా ఒక సినిమా రిలీజ్ అవ్వడం చాలా తక్కువ సార్లు జరుగుతూ ఉంటుంది. అలాంటి అవకాశం మాకు లభించినందుకు చాలా ఆనందంగా ఉంది. అలాంటి ఒక సినిమా సుజిత్ గారు ద్వారా నాకు రావడం. దానికి తమన్ జీవం పోయడం, రవి కె చంద్రన్ గారు ఫోటోగ్రఫ, ఇమ్రాన్ హష్మీ గారు, ప్రియాంక మోహన్ గారు, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, డీవీవీ దానయ్య గారు ఇలా ఈ సినిమా గొప్పగా రావడానికి కారణమైన అందరికీ కూడా నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఒక సినిమా కథని రాయడం, చెప్పడం చాలా ఈజీ.. కానీ రాసిన కథను తెర మీదకు అలాగే తీసుకురావడం చాలా కష్టం. ఎందుకు అంటే డైరెక్టర్ దగ్గర నుంచి లైట్ మ్యాన్ వరకు అందరూ కలిసి కట్టుగా పని చెయ్యాలి. అది ఓజీ విషయంలో జరిగింది. మీకు ఒక విషయం చెప్పాలి. అసలు ఇప్పటి వరకు ఓజీ స్టోరీ ఏంటో నాకు తెలీదు. త్రివిక్రమ్ నేను మాట్లాడుకుంటున్నపుడు సుజిత్ టాపిక్ వచ్చింది. అలా ఓజీ స్టోరీ వినడానికి ఆయనని కలవడం జరిగింది.

# అనురాధ సమర్పణలో అభిరామ్ చిత్రం

శ్రీమతి అనురాధ దేవి సమర్పణలో శ్రీ సాయి శోభనాచల పిక్చర్స్ తొలి చిత్రం షూటింగ్ విజయదశమి రోజు హైదరాబాద్ లో నిరాడంబరంగా ప్రారంభమయ్యింది. ఫిలింనగర్‌లోని సంస్థ కార్యాలయంలో దేవుడి పై తీసిన ముహూర్తపు షాట్ కు కళారత్న భగీరథ కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా, హీరో అభిరామ్ క్లాప్ ఇచ్చారు, సినిమా స్క్రిప్టును సమర్పకురాలు ఎన్. ఆర్. అనురాధాదేవి అందించారు. పూజ కార్యక్ర



మాన్ని ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ దీపావళి తరువాత మొదలవుతుందని నిర్మాత అభిరామ్ రెడ్డి దాసరి చెప్పారు. ఈ సినిమా లవ్, థ్రిల్లర్‌గా రూపొందుతుందని, ఈ తరానికి నచ్చే కథ తో నిర్మిస్తున్నామని, త్వరలోనే మిగతా నటీనటులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: అభిరామ్ రెడ్డి దాసరి, ఛాయాగ్రహణం: విజయ భాస్కర్ సద్దాల, సహ దర్శకుడు: సాయి, సంగీతం: మంత్ర ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నారాయణ రాజు ఎస్. బి, కూర్పు: కోటగిరి వెంకటేశ్వర రావు, నిర్మాత: అభిరామ్ రెడ్డి దాసరి. ఇంకా పేరు నిర్ణయించని ఈ ప్రేమ కథా చిత్రాన్ని సీనియర్ నిర్మాత శ్రీమతి అనురాధా దేవి సమర్పిస్తున్నారు.

# ఆర్చరీ ప్రీమియర్ లీగ్ ని గ్రాండ్ గా లాంచ్ చేసిన గ్లోబల్ స్టార్

దసరా శుభ సందర్భంగా ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (APL)ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గ్రాండ్‌గా లాంచ్ చేయడంతో న్యూఢిల్లీలోని రామ్లీలా మైదానంలో చారిత్రాత్మక క్రీడా వేడుక ప్రారంభమైంది. అద్భుతమైన ప్రారంభోత్సవాన్ని వీక్షించడానికి వేలాది మంది అభిమానులు తరలివచ్చారు. వేలాది మంది అభిమానుల మధ్య రామ్ చరణ్ చేసిన రావణ దహనం కార్యక్రమం ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపింది. "మగధీర", "రంగస్థలం", ఆస్కార్ గెలిచిన "RRR" లాంటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్, ఈ వేదికపై తన ఆప్యాయ స్వభావంతో అందరి మనసును గెలుచుకున్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ.. భారతదేశంలోనే కాక ప్రపంచంలో తొలిసారి



ఆర్చర్ల కోసం ప్రీమియర్ లీగ్ నిర్వహించడం ఆనందంగా వుంది. ప్రతి క్రీడాకారుడిని, ప్రతి ఆర్చర్‌ని మనం ప్రోత్సహించాలి. ఈ ఆటలో ఉన్న ఫోకస్, క్రమశిక్షణ, బలం నిజంగా అభినందనీయమైనవి. ఈ లీగ్ విజయానికి మనమందరం అండగా నిలవాలి. ఆరంభ వేడుకలో సాంస్కృతిక ప్రదర్శనలు, లీగ్ ఆంథమ్ ఆవిష్కరణ, జట్ల వాక్‌అవుట్లు, రామ్ చరణ్ నేతృత్వంలో జరిగిన రావణ దహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజనరీ, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ ఛైర్మన్ అనిల్ కామినేని ఈ కలను నిజం చేయడానికి ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వరల్డ్ ఆర్చరీ, వరల్డ్ ఆర్చరీ ఆసియా, భారత క్రీడా మంత్రిత్వ శాఖలను ఒకచోట చేర్చారు. అతని నాయకత్వంలో, APL కేవలం ఒక క్రీడా లీగ్‌గా కాకుండా ప్రపంచ స్థాయి పోటీలను మిళితం చేసే సాంస్కృతిక వేడుకగా నిలుస్తోంది. యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో (అక్టోబర్ 212, 2025) లైట్ల మధ్య ఆరు ఫ్రాంచైజీ జట్లు, 36 మంది భారతదేశంలోని అత్యుత్తమ ఆర్చర్లు, 12 మంది అంతరా జ్తీయ స్టార్లు తొలిసారిగా ఈ ఫార్మాట్‌లో పోటీ పడుతుండగా, APL భారత క్రీడా రంగానికి కొత్త గుర్తింపుని ఇస్తూ, ఆర్చరీకి ఒక కొత్త దిశ చూపిస్తోంది.

# "Cమంతం" టీజర్ రిలీజ్, తేజ ప్రశంసలు

నూతన చిత్రం "Cమంతం" టీజర్‌ను ప్రముఖ దర్శకుడు తేజ గారు విడుదల చేశారు. ఇది ఓ క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. గర్భిణీ మహిళలపై హత్యలు అనే మూడుతో కథ సాగనుందని టీజర్ సూచిస్తోంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం సుధాకర్ పాణి వహించారు. వజ్రయోగి, లిలిశ్రేయ భారతి ప్రధాన పాత్రలు



పోషిస్తున్నారు. నిర్మాత ప్రశాంత్ టాటా, సహ నిర్మాత లిలిగాయత్రి సౌమ్య గుడిసేవ. సంగీతాన్ని లిలిఎస్. సుహాస్ సమకూర్చారు. తేజ గారు మాట్లాడుతూ "బీజీఎం, విజువల్స్ చాలా ఇంటెన్స్‌గా ఉన్నాయి. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలా బాగా ఉన్నాయి," అన్నారు. సినిమా త్వరలో విడుదల కానుంది.

# 'అనుమాన పక్షి', టైటిల్, ఫస్ట్ లుక్



రచయిత-దర్శకుడు విమల్ కృష్ణ 2022లో DJ టిల్లుతో అద్భుతమైన అరంగేట్రం చేశాడు. ఈ చిత్రం భారీ విజయాన్ని సాధించింది. ఆ పాత్ర తెలుగు రాష్ట్రాల్లో ఇంటి పేరుగా మారింది. ఇప్పుడు విమల్ కృష్ణ మరోసారి సర్ ప్రైజ్ చేయడానికి రెడీ అయ్యారు. ఈసారి డిఫరెంట్ స్టయిల్ లో మరొక విచిత్రమైన పాత్రను పరిచయం చేశాడు. అతని అప్ కమింగ్ ప్రాజెక్ట్‌ను చిలకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది, ఇది ఆ ఒక్కటి అడక్కు వంటి చిత్రాల తర్వాత బ్యానర్ నాల్గవ వెంచర్. రాజీవ్ చిలకా, రాజేష్ జగ్తియాని, హిరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. ట్యాలెంటెడ్ రాగ్ మయూర్ హీరోగా నటిస్తుండగా, మెరిన్ ఫిలిప్ హీరోయిన్. దసరా శుభ సందర్భంగా, నిర్మాతలు తమ అప్ కమింగ్ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. 'అనుమాన పక్షి' అనే టైటిల్ రాగ్ మయూర్ పాత్ర విచిత్రమైన స్వభావాన్ని సూచిస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ఒక కామిక్ పుస్తక బ్యూటీని కలిగి ఉంది, రంగురంగుల ఆలోచన బుడగలు ఆఫ్‌బీట్, హిలేరియస్ ప్రశ్నలు సినిమా యూనిక్‌నెస్‌ని ప్రజెంట్ చేస్తోంది. మోషన్ పోస్టర్‌లోని విజువల్స్, శ్రీ చరణ్ పాకాల సంగీతం ఎంటర్‌టైమెంట్ డబుల్ చేశాయి. ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌లో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# క్రాంతి మాధవ్ దర్శకత్వంలో చైతన్య రావు హీరోగా...




శ్రేయాస్ చిత్ర, పూర్ణా నాయుడు ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద చైతన్య రావు మదాడి, ఐరా, సాఖీ హీరో హీరోయిన్లుగా క్రాంతి మాధవ్ దర్శకత్వంలో పూర్ణా నాయుడు, శ్రీకాంత్. వి ప్రొడక్షన్ నెంబర్ .5 ని ప్రారంభించారు. 'ఓనమాలు', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు', 'వరల్డ్ ఫేమస్ లవర్' అంటూ సెన్సిబుల్ స్టోరీలతో ఆకట్టుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ క్రాంతి మాధవ్ ఇప్పుడు మరో యూత్ ఫుల్ కథతో అందరినీ అలరించేందుకు రెడీగా ఉన్నారు. గ్యాప్ తరువాత వస్తున్న క్రాంతి మాధవ్ సరికొత్త ప్రేమ కథతో అందరినీ మెప్పించేందుకు వస్తున్నారు. దసరా సందర్భంగా ఈ మూవీని శుక్రవారం (అక్టోబర్ 3) నాడు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి దేవా కట్టా క్లాప్ కొట్టగా, కె ఎల్ దామోదర్ ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిర్మాతలు పూర్ణ నాయుడు, శ్రీకాంత్ స్క్రిప్ట్ అందజే యగా.. తొలి సన్నివేశానికి వర ముళ్ళపూడి గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో..దర్శకుడు క్రాంతి మాధవ్ మాట్లాడుతూ .. 'ఇది నాకు ఐదో చిత్రం. చైతన్యతో రెండో సినిమా. పూర్ణా నాయుడు, శ్రీకాంత్ గార్లు ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ఐరా తెలుగులోకి హీరోయిన్‌గా పరిచయం కాబోతోన్నారు. సాఖీ బెంగాలీలో సీరియల్స్ చేశారు. ఈ మూవీతో ఆమె కూడా తెలుగులోకి రాబోతోన్నారు. చైతన్య, పూర్ణ గార్లతో నాది ఎన్నో ఏళ్ల బంధం. 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' తరువాత పూర్ణ గారితో ఓ మూవీని చేయాలి. హిట్స్‌లో ఉన్నప్పుడు చేయను.. బాధల్లో ఉన్నప్పుడు చేస్తాను అని అన్నారు. అలా నా గత చిత్రం ఫ్లాప్ అయినప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ టైంలోనే పూర్ణ గారు వచ్చి సినిమా చేద్దామని అన్నారు. న్యూ ఏజ్ లవ్ స్టోరీగా ఈ చిత్రం రాబోతోంది. అందమైన లొకేషన్లలో భారీగా ఈ మూవీని చిత్రీకరిస్తున్నామ'ని అన్నారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**